తెలుగు దినపత్రిక

ninadam.in

నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం, మార్చి 27, 2026 | సంపుటి - 22 | సంచిక 179 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

# తెరుచుకున్న హోర్ముజ్ జలసంధి

- సరుకు రావాణాకు ఇరాన్ అనుమతి
- అమెరికాను ఎదుర్కొనేలా టెహ్రాన్ ఎత్తులు
- ఖర్గ్ ఐలాండ్‌లో భారీగా మందుపాతరలు



**టెహ్రాన్,మార్చి26(నినాదం):**

భారత్‌తో సహా మిత్ర దేశాలకు హోర్ముజ్ జలసంధిని తెరుస్తున్నట్లు ఇరాన్ ప్రకటించింది. హోర్ముజ్ ద్వారా సరుకు రవాణా నౌకల రాక పోకలకు అనుమతి ఇచ్చినట్లు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చి ప్రకటించారు. భారత్, చైనా, రష్యా, ఇరాక్, పాకిస్తాన్‌లకు సరుకు రవాణాకు అనుమతి లభించింది. అబ్బాస్ అరఘ్చి స్పందన గురించి ముంబైలోని ఇరాన్ కాన్సులేట్ జనరల్ ఒక ప్రకటనలో తెలిపింది. హోర్ముజ్ జలసంధిని తెరవాలని ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ అభ్యర్థించారు.

▸▸తరువాయి2లో..

## ఇజ్రాయిల్ దాడిలో నేవీ చీఫ్ అలీరెజా దుర్మరణం

ఇరాన్‌కు మరో ఎదురుదెబ్బ



## అబుదాబిపై ఇరాన్ మిస్సైల్ దాడి

శకలాలు తగిలి ఇద్దరు మృతి

అందులో ఒకరు భారతీయుడిగా గుర్తింపు

2



**టెహ్రాన్, నినాదం:**

ఇజ్రాయెల్ దాడిలో ఇరాన్‌కు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ నేవీ చీఫ్ అలీరెజా తంగ్సిరిని ప్రాణాలు కోల్పోయారు. ఈ మేరకు ఇజ్రాయెల్ ఓ ప్రకటన విడుదల చేసింది. ఇరాన్ తీర ప్రాంత నగరమైన బందర్ అబ్బాస్‌పై జరిపిన దాడుల్లో అలీ రెజాతో పాటు మరికొందరు సీనియర్ నౌకాదళ కమాండర్లు మృతి చెందినట్టు ఇజ్రాయెల్ ప్రకటించింది.

## వినియోగదారులకు షాక్

పెట్రో, డీజిల్ ధరలు పెంచి నయారా

ప్రైవేటురంగ చమురు సంస్థ నయారా ఎనర్జీ వినియోగదారులకు షాకిచ్చింది. పెట్రోల్, డీజిల్ ధరలను పెంచేసింది. లీటరు పెట్రోల్‌పై రూ.5, డీజిల్‌పై రూ.3 చొప్పున పెంచింది.

2

## నేడు సీఎంలతో ప్రధాని వీడియో కాన్ఫరెన్స్

2



పశ్చిమాసియా పరిస్థితులపై రాష్ట్రాలకు వివరించే ఛాన్స్

న్యూఢిల్లీ, (నినాదం): పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మరింత అప్రమత్తమయ్యింది. ఈ క్రమంలో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రధాని మోదీ శుక్రవారం వర్చువల్‌గా సమావేశం కానున్నారు.

# చిన్నారులకు నాణ్యమైన విద్య.. పోషకాహారం



- ప్రముఖ ఆర్థికవేత్త కార్తీక్ మురళీధరన్‌తో రేవంత్ రెడ్డి
- సమగ్ర మానవాభివృద్ధి అంశంపై సమీక్ష
- కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ఫండ్స్ పెరగాలి
- ఇక్కడ పరిశ్రమలు ఉన్నవారు ఇక్కడే వెచ్చించేలా చూడాలి
- ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా ఎంఎంటీఎస్ సేవలు
- స్వీయ ఆదాయ వనరులు పెంచుకోవాలి
- స్టేషన్ల వద్దకు ఆర్టీసీ సర్వీసులు పొడిగించాలి
- పలు అంశాలపై మంత్రులు, అధికారులతో సీఎం సమీక్ష

**హైదరాబాద్,మార్చి26(నినాదం):**

రాష్ట్రంలోని ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య, పోషకాహారం అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి తో ప్రముఖ ఆర్థికవేత్త కార్తీక్ మురళీధరన్ గురువారం భేటీ అయ్యారు. రాష్ట్ర శాసనమండలి హాల్‌లో గురువారం జరిగిన సమావేశంలో పలు అంశాలపై వారు చర్చించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో 0`10 ఏళ్లలోపు పిల్లల్లో పోషకాహారం లోపం.. విద్యాభ్యాసన స్థాయి సామర్థ్యలోపాలకు సంబంధించి పలు నివేదికలను కార్తీక్ మురళీధరన్ సీఎం దృష్టికి తీసుకువచ్చారు. చిన్న వయస్సులో పోషకాహారం లోపంతో భవిష్యత్‌లో తలెత్తే ఆరోగ్య సమస్యలు..

▸▸తరువాయి2లో..



# ఏపీలో ఘోర బస్సు ప్రమాదం

5 వివరాలు

- టిప్పర్‌ను ఢీకొని మంటల్లో దగ్ధం
- 13మంది ప్రయాణికుల మృతి
- పలువురికి తీవ్ర గాయాలు
- మార్కాపురం జిల్లాలోని రాయవరం సమీపంలో ఘటన
- ప్రధాని దిగ్భ్రాంతి, బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటన
- మృతుల కుటుంబాలకు 2లక్షలు, క్షతగాత్రులకు 5వేల పరిహారం
- ఏపీ కేబినేట్ సంతాపం
- మృతుల కుటుంబాలకు రూ.5లక్షల చొప్పున పరిహారం
- క్షగాత్రులకు రూ.2 లక్షల పరిహారం ఇవ్వాలని నిర్ణయం

# గత ప్రభుత్వం బకాయిలు కడుతున్నాం

**హైదరాబాద్, నినాదం:**

గత బీఆరఎస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకానికి రూ.600 కోట్లు బకాయిలు పెట్టి వెళ్తే తాము ప్రతినెలా రూ.89 కోట్లు ఖర్చు పెడుతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఇప్పటి వరకు రూ.2,408 కోట్ల బిల్లులు చెల్లించామని అసెంబ్లీ సాక్షిగా తెలిపారు. ఏడో రోజైన గురువారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సభలో సీఎం రేవంత్ ప్రసంగించారు. ఆరోగ్యశ్రీ కింద ప్రభుత్వాసుపత్రులకు రూ.927 కోట్లు, ప్రైవేట్ ఆస్పత్రులకు రూ.1,480 కోట్లు చెల్లించామని చెప్పుకొచ్చారు.

- ఆరోగ్యశ్రీ కింద 600 కోట్ల బకాయిలు పెట్టి వెళ్లారు
- ఇప్పటివరకు రూ.2,408 కోట్ల బిల్లులు చెల్లించాం
- విద్య,వైద్యానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాం
- సిఎంఆర్‌ఎఫ్ నిధులను దుర్వినియోగం చేశారు
- అన్ని బాగోతాలు బయటపెట్టబోతున్నాం
- అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి

2



## ఏప్రిల్ 2నుంచి 5 మండలాల్లో ఇంటిగ్రేటెడ్ భూభారతి

- సర్వే నుంచి రిజిస్ట్రేషన్ వరకు.. అంతా ఒకే గొడుగు కిందకు
- ఒకే క్లిక్‌తో సమస్త భూ సమాచారం
- ప్రతి సర్వేనెంబర్‌కు భూధార్ నెంబర్
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి




**హైదరాబాద్,మార్చి26(నినాదం):**

తెలంగాణ భూపరిపాలనలో సరికొత్త శకం ఆరంభం కాబోతోందని గత ప్రభుత్వ హయాంలో ధరణి తెచ్చిన చిక్కుముడులను విప్పుతూ, రైతులకు అత్యంత పారదర్శకంగా, సులభతరమైన సేవలు అందించడమే లక్ష్యంగా కొత్తగా రూపొందించిన ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ ( ఇంటిగ్రేటెడ్ డిజిటల్ ల్యాండ్ రికార్డ్స్ మేనేజిమెంట్ సిస్టమ్) ను ఏప్రిల్ 2వ తేదీ నుంచి ఐదు మండలాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. గురువారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో రెవెన్యూ, సర్వే, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ , ఎనఐసి అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా భూపరిపాలన సేవలను మరింత వేగవంతంగా అందించడానికి రెవెన్యూ. స్టాంప్స్/ రిజిస్ట్రేషన్ , సర్వే విభాగాలను ఒకే గొడుగు కిందకు తెస్తూ భూభారతి పోర్టల్‌ను అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి భూలావాదేవీ వివరాలు కనిపించేలా పారదర్శకంగా ఈ పోర్టల్‌ను రూపొందించినట్లు వెల్లడించారు.

▸▸తరువాయి2లో..



## తెలంగాణ ప్రజా జాగృతి

కవిత కొత్త పార్టీ

నేడు నిజామాబాద్ వేదికగా ప్రకటన

రాజకీయ నిర్ణయాలు ప్రకటించే అవకాశం

2

## పద్దులపై చర్చలకు బదులు గొప్పలా?

- మిషన్ భగీరథ పేరుతో డబ్బు దుబారా
- దీనిపై ఎక్కడికైనా వెళ్లి పరిశీలిద్దామా
- సభలో బిఆరఎస్ సభ్యుల తీరుపై మండిపడ్డ భట్టి

2

## ఆరోగ్యశ్రీపై అబద్దాలు చెప్పే ప్రయత్నం

- మైక్ కట్ చేయడం ద్వారా నిజాలు దాచారు
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

**హైదరాబాద్,మార్చి26(నినాదం):**

రాష్ట్రంలో ఆరోగ్య రంగానికి సంబంధించిన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలపై ఎమ్మెల్యే హరీశ్ రావు ఘాటుగా స్పందించారు. అసెంబ్లీ వేదికగా తమ గళాన్ని వినిపించేందుకు ప్రయత్నించినప్పటికీ, మైక్ ఇవ్వకపోవడంపై హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

▸▸తరువాయి2లో..



## దావోస్ పర్యటనలో రూ.2.19 లక్షల కోట్లు పెట్టుబడులు

విపక్షాల విమర్శలను తిప్పికొట్టిన శ్రీధర్ బాబు

**హైదరాబాద్, నినాదం:** దావోస్ పెట్టుబడులు, ఎంవోయూలపై శాసనసభలో విపక్ష సభ్యులు చేసిన విమర్శలను మంత్రి శ్రీధర్‌బాబు తిప్పికొట్టారు. దావోస్ పర్యటనల్లో తెలంగాణకు రూ.2.19 లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. పెట్టుబడిదారులతో ప్రభుత్వం 44 ఎంవోయూలు కుదుర్చుకుందని వెల్లడించారు.ఈ ఒప్పందాలపై శ్వేతపత్రం విడుదల చేసేందుకు సిద్ధంగా

▸▸తరువాయి2లో..



## తెరుచుకున్న హార్ముజ్ జలసంధి

దీని నేపథ్యంలోనే ఇరాన్ ఈ చర్య తీసుకున్నట్లు సమాచారం. మధ్యప్రాచ్యంలో యుద్ధాన్ని ముగించాలని గుటెర్రెస్ అమెరికా, ఇజ్రాయిల్‌లను కోరారు. 'హోర్ముజ్ జలసంధిని మూసివేయడం చమురు, గ్యాస్ రవాణాను స్తంభింపజేస్తోంది. ఈ ప్రాంతంలో, వెలుపల పౌరులు తీవ్ర నష్టాన్ని చవిచూస్తున్నారు, అభద్రతతో జీవిస్తున్నారు. సంఘర్షణ పరిణామాలను తగ్గించడానికి పోరాటాన్ని ముగించడమే సరైన నిర్ణయం' అని గుటెర్రెస్ ఒక ప్రకటనలో రాశారు.

**అమెరికాను ఎదుర్కొనేలా టెహ్రాన్ ఎత్తులు**

ఇరాన్‌కు అత్యంత కీలకమైన ఖర్గ్ ఐలాండ్ ను స్వాధీనం చేసుకునే ఉద్దేశంతో పర్షియన్ గల్ఫ్‌లో అమెరికా తన బలగాలను మోహరిస్తోందని వార్తలు వస్తున్న ఈనేపథ్యంలో ఖర్గ్‌ను రక్షించుకునేందుకు ఇరాన్ సిద్ధమైంది. ఇందుకోసం అమెరికా దళాలను అక్కడ అడుగుపెట్టనీయకుండా ఇరాన్ భారీగా మందుపాతరలు అమర్చినట్లు సమాచారం. వాటితో విధ్వంసకర ఉచ్చులు పన్నుతోందని తెలుస్తోంది. అంతేకాకుండా అక్కడికి భారీగా బలగాలను కూడా తరలిస్తున్నట్లు అంతర్జాతీయ వార్తా కథనం వెల్లడించింది. హర్ముజ్ జలసంధిని తెరిపించేలా ఒత్తిడి తెచ్చేందుకు ఖర్గ్‌ను ఓ సాధనంగా వాడాలని ట్రంప్ యంత్రాంగం యోచిస్తోంది. పశ్చిమాసియా ప్రాంతంలోని ఓ దేశం సహకారంతో ద్వీపాలను ఆక్రమించు కోవాలని మా శత్రువులు సన్నాహాలు చేస్తున్నారన్న నిఘా సమాచారం ఉంది. శత్రువుల కదలికలను మేం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం. శత్రువు ఒక్క అడుగు ముందుకువేసినా.. పశ్చిమాసియాలోని ఆ దేశంలోని కీలక మౌలిక సదుపాయాలే లక్ష్యంగా ఎడతెగని దాడులు చేస్తాం అని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ ఎంబీ ఘలిబాఫ్ ఇప్పటికే హెచ్చరికలు చేశారు. అమెరికా సైనికులు, కమాండర్ల ఆచూకీ చెప్పండంటూ పశ్చిమాసియా దేశాలకు ఇరాన్ (ఎసజీని) విజ్ఞప్తి చేసింది. అమెరికా స్థావరాలపై తాము దాడులు చేస్తుండటంతో అక్కడున్న యూఎస్ సైనికులు ఇతర ప్రాంతాల్లో ఆశ్రయం పొందుతున్నారని ఇరాన్ వెల్లడించింది. పశ్చిమాసియా దేశాల ప్రజలు వారి ఆచూకీని వెల్లడించాలని కోరుతున్నాం. అలాగే మీ భద్రత కోసం వారిని బహిష్కరించండని అడిగింది. తమ దాడుల్లో దెబ్బతిన్న అమెరికా స్థావరాలు నిర్జన ప్రాంతాలుగా మారాయని పేర్కొంది. 13 సైనిక స్థావరాలు దెబ్బతిన్నాయని వెల్లడించింది. భూతల దాడుల వార్తల నేపథ్యంలో అమెరికా, ఇజ్రాయెల్ సైన్యాన్ని ఇరాన్ హెచ్చరించింది. నెతన్యాహు, ట్రంప్ చేస్తోన్న మోసానికి మీ పిల్లలను బలిచేయకండంటూ హెచ్చరించింది.

## ఇజ్రాయిల్ దాడిలో నేవీ చీఫ్ అలీరెజా దుర్మరణం

అయితే ఈ విషయంపై ఇరాన్ ఇప్పటివరకు ఎలాంటి ప్రకటనా చేయలేదు. 2018 నుంచి అలీరెజా ఐఆర్‌జీసీ నేవీ చీఫ్ పదవిలో కొనసాగుతున్నారు. హోర్ముజ్ జలసంధి మూసివేతను ఆయనే పర్యవేక్షిస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఇరాన్`అమెరికా మధ్య ఒకవైపు చర్చలు జరుగుతుండగానే మరోవైపు దాడులు కూడా కొనసాగుతున్నాయి. పశ్చిమాసియా దేశాలపై ఇరాన్ దాడులు కొనసాగిస్తోంది. ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులు చేస్తోంది. తాజాగా ఇజ్రాయెల్‌లోని కెఫర్ ఖాసీం ప్రాంతంలో ఐదుగురు, టెల్ అవీవ్‌లో ఇద్దరు గాయపడ్డారు. ఇజ్రాయెల్ సైనిక నియంత్రణ కేంద్రం, అణు మౌలిక సదుపాయలకు సంబంధించిన పరిశ్రమలపై దాడులు చేశామని ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ ప్రకటన చేసింది.

## అబుదాబిపై ఇరాన్ మిస్సైల్ దాడి

**శకలాలు తగిలి ఇద్దరు మృతి**

**అందులో ఒకరు భారతీయుడిగా గుర్తింపు**

టెహ్రాన్: ఇరాన్ ఇజ్రాయెల్ దేశాల మధ్య యుద్ధం 27వ రోజుకు చేరుకుంది. ఇరాన్‌తో యుద్ధం విషయంలో అమెరికా వెనకడుగు వేసినా.. ఇజ్రాయెల్ మాత్రం ముందుకు సాగుతోంది. ఈ నేపథ్యంలోనే ఇజ్రాయెల్‌తో పాటు అరబ్ దేశాలపై కూడా ఇరాన్ మిస్సెల్స్, డ్రోన్ల దాడులు చేస్తోంది. గురువారం అబుదాబిపై ఇరాన్ బాలిస్టిక్ మిస్సెల్‌ను ప్రయోగించింది. అబుదాబి ఆ మిస్సెల్‌ను గాల్లోనే పేల్చేసింది. అయితే, మిస్సెల్ తాలూకా శకలాలు వి ద పడి ఇద్దరు ప్రాణాలు కోల్పోగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. చనిపోయిన వారిలో ఒకరు భారతీయుడు కాగా.. మరొకరిని పాకిస్థాన్‌కు చెందిన వ్యక్తిగా గుర్తించారు. ది అబుదాబి వి డియా ఆఫీస్ ఈ సంఘటపై స్పందించింది. ఈ మేరకు గురువారం ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టింది. ఆ పోస్టులో.. 'ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ సమర్థవంతంగా బాలిస్టిక్ మిస్సెల్‌ను అడ్డుకుంది. ఈ నేపథ్యంలోనే శకలాలు వి ద పడి ఇండియా, పాకిస్థాన్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు చనిపోయారు'అని పేర్కొంది. కాగా, మిడిల్ ఈస్ట్‌లో ఉద్రిక్తతల కారణంగా మ□తి చెందిన భారతీయుల సంఖ్య ఏడుకు చేరింది. ఇరాన్ ప్రయోగిస్తున్న మిస్సెల్స్, డ్రోన్లను యూఏఈ ఏయిర్ డిఫెన్స్ సిస్టమ్ సమర్థవంతంగా అడ్డుకుంటోంది. ఇప్పటి వరకు 372 బాలిస్టిక్ మిస్సెల్స్, 15 క్రూయిస్ మిస్సెల్స్, 1,826 యూఈవీలను యూఏఈ ఏయిర్ డిఫెన్స్ సిస్టమ్ ధ్వంసం చేసింది.యుద్ధం విషయంలో వెనక్కు తగ్గిన ట్రంప్ ఇరాన్‌కు తాజాగా హెచ్చరికలు జారీ చేశారు. అమెరికాతో ఒప్పందం విషయంలో మరీ ఆలస్యం చేస్తే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఓ వైపు ఒప్పందం కోసం ప్రయత్నిస్తూనే.. బయటకు మరోలా మాట్లాడుతోందని ఇరాన్‌పై ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలస్యం కాకముందే సీరియస్‌గా వ్యవహరించడం మంచిదని హితవు పలికారు.

## వినియోగదారులకు షాక్

**న్యూఢిల్లీ, నినాదం:**

ప్రైవేటురంగ చమురు సంస్థ నయారా ఎనర్జీ వినియోగదారులకు షాకిచ్చింది. పెట్రోల్, డీజిల్ ధరలను పెంచేసింది. లీటరు పెట్రోల్‌పై రూ.5, డీజిల్‌పై రూ.3 చొప్పున పెంచింది. పెరిగిన ధరలు ఇప్పటికే అమల్లోకి వచ్చాయి. ఆయా రాష్ట్రాలు విధించే వ్యాట్ ఆధారంగా ఈ పెంపు వర్తిస్తుంది. కొన్ని రాష్ట్రాల్లో□ ఈ పెంపు గరిష్ఠంగా రూ.5.30 వరకు ఉంటుంది. దేశవ్యాప్తంగా లక్షకు పైగా పెట్రోల్ పంపులు ఉండగా.. రష్యా చమురు సంస్థ అయిన రాస్‌నెఫ్ట్‌కు చెందిన నయారా ఎనర్జీ 6,967 పెట్రోల్ పంపులను ఆపరేట్ చేస్తోంది. అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు పెరిగిన నేపథ్యంలో పెట్రోల్, డీజిల్ ధరలను సవరించినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. మరో ప్రముఖ □ప్రైవేటురంగ చమురు సంస్థ రిలయన్స్`బీపీ మాత్రం పెట్రోల్, డీజిల్ ధరల్లో ఎలాంటి మార్పు చేయలేదు. దేశవ్యాప్తంగా 2,185 ఔట్‌లెట్లను జియో`బీపీ నిర్వహిస్తోంది. సుమారు 90 శాతం మార్కెట్ వాటా కలిగిన ప్రభుత్వరంగ చమురు కంపెనీలైన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ , బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ మాత్రం సాధారణ పెట్రోల్, డీజల్ ధరల్లో ఎలాంటి మార్పు చేయలేదు. ప్రీమియం పెట్రోల్ ధరను మాత్రం రూ.2.30 మేరకు ఇటీవల సవరించాయి. ఇండస్ట్రియల్ డీజిల్‌ను లీటరుకు రూ.22 చొప్పున పెంచాయి.

## దావోస్ పర్యటనలో రూ.2.19 లక్షల కోట్లు పెట్టుబడులు

ఉన్నామని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. దావోస్ పర్యటనల్లో 44 ఎంవోయూలు ప్రభుత్వం కుదుర్చుకుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. రాష్ట్రా□నికి రూ. 2.19 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని అన్నారు. అసెంబ్లీలో దావోస్ పెట్టుబడులపై శ్రీధర్ బాబు మాట్లాడారు. పెట్టుబడులతో 68,150 మందికి ప్రత్యక్ష ఉద్యోగాలు వస్తాయని, 2024 దావోస్ లో 18 ఎంవొయూలు.. రూ.40,232 కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలియజేశారు. రూ.81,800 కోట్ల పెట్టుబడులతో 6 కంపెనీలకు భూముల కేటాయింపు జరిగిందని, భూముల కేటాయింపుతో ప్రభుత్వానికి రూ.1,540 కోట్ల ఆదాయం కేటాయించామని శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మరో 3 కంపెనీలకు రూ.30 వేల కోట్ల పెట్టుబడుల కోసం భూముల గుర్తింపు చర్యలు చేశామని, నిజామాబాద్ ఐటీ టవర్ లో 11 కంపెనీలు కార్యకలాపాలు జరిగాయని అన్నారు. నిజామాబాద్ లో 681 సీట్ల సామర్థ్యంతో ఐటి టవర్ నిర్మించామని, నిజామాబాద్ ఐటీ టవర్ లో ప్రస్తుతం 276 మంది ఉద్యోగాలు పని చేస్తున్నారని అన్నారు. పెట్టుబడుల ఒప్పందాలపై శ్వేతపత్రం విడుదల చేస్తామని, పరిశ్రమల ఏర్పాటు వల్ల రాష్ట్రానికి బహుళ ప్రయోజనాలు, ఉపాధి లభిస్తుందని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.

## ఆరోగ్యశ్రీపై అబద్ధాలు చెప్పే ప్రయత్నం

మైకులు కట్‌చేసి తాము చెప్పాలనుకున్న వాస్తవాలను సభ ద్రుష్టికి తీసుకురాకుండా ప్రభుత్వం అడ్డుపడు తోందన్నారు. హరీశ్ రావు మాట్లాడుతూ.. 'ఆరోగ్యశ్రీ ఖర్చుల పెంపుపై ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోంది. 2014 జూన్ 2 నాటికి ఆరోగ్యశ్రీ కోసం నెలకు రూ.32 కోట్లు ఖర్చయ్యేవి. 2023 నాటికి ఇది రూ.68 కోట్లకు చేరుకుంది. కానీ.. ప్రభుత్వం రూ.89 కోట్లు ఖర్చు చేస్తున్నామని చెబుతోంది. జనాభా పెరుగుదల, వైద్య ఖర్చుల పెరుగుదల ద్రుష్ట్యా ఈ పెంపు సహజం, ఇందులో కాంగ్రెస్ కొత్తగా సాధించిన ఘనతేమీ లేదు. కాంగ్రెస్ వచ్చిన తర్వాతే ఆరోగ్యశ్రీ ఖర్చులు బాగా పెరిగిపోయాయి. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు మరింత అండగా నిలవాలనే ఉద్దేశంతో గత బీఆరఎస్ ప్రభుత్వం ఎక్సైజ్ అదాయంలో వాటాను పెంచి నిధులను సమకూర్చింది' అని అన్నారు.

# నేడు సిఎంలతో ప్రధాని వీడియో కాన్ఫరెన్స్



**న్యూఢిల్లీ, (నినాదం):** పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మరింత అప్రమత్తమయ్యింది. ఈ క్రమంలో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రధాని మోదీ శుక్రవారం వర్చువల్‌గా సమావేశం కానున్నారు. శుక్రవారం సాయంత్రం 6.30గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారితో మాట్లాడనున్న ఆయన.. పశ్చిమాసియాలో పరిస్థితులు, భారత్ అనుసరిస్తున్న విధానాలను వివరించనున్నట్లు సమాచారం. అదేవిధంగా ఆయా రాష్ట్రాల సన్నద్ధత, సహకారంపై చర్చించనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. వచ్చే నెలలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల ముఖ్యమంత్రులు మాత్రం ఈ సమావేశానికి దూరంగా ఉండనున్నట్లు తెలిసింది. అయితే, ఆయా రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులతో కేబినెట్ సెక్రటరీ ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. ప్రధాని`సీఎంల వీడియో కాన్ఫరెన్స్‌లో తీసుకున్న వివరాలను సీఎస్‌లకు వెల్లడించి.. ఆయా రాష్ట్రాల్లో అమలు చేసేలా కేబినెట్ సెక్రటరీ సూచించనున్నట్లు సమాచారం. ఇటీవల పార్లమెంటు ఉభయసభల్లో మాట్లాడిన ప్రధాని మోదీ.. యుద్ధం వల్ల ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న సంక్లిష్ట పరిస్థితులు దీర్ఘకాలం కొనసాగే అవకాశాలు ఉన్నాయన్నారు. ఇది పరీక్షా సమయమేనని తెలిపారు. సంక్షోభం నుంచి బయటపడటంలో రాష్ట్రాలన్నీ కేంద్రంతో కలిసి టీమ్ ఇండియాలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు ప్రజలు సిద్ధమై ఉండాలని కోరారు. ఈ క్రమంలోనే అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశానికి సిద్ధమవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సమావేశంలో పశ్చిమాసియా యుద్ధం కారణంగా తలెత్తిన సంక్షోభంపై కీలక సూచనలు చేయనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం దేశంలో చమురు, గ్యాస్‌పై విపరీతంగా వదంతులు వ్యాపిస్తున్నాయి. మధ్యప్రాచ్యం యుద్ధం కొనసాగితే.. ఎదురయ్యే ఇబ్బందులను ఎలా ఎదుర్కోవాలన్న దానిపై మోదీ దిశానిర్దేశర చేయనున్నారు. గత నెల 28 నుంచి పశ్చిమాసియాలో యుద్ధం జరుగుతోంది. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా దాడి చేశాయి. ఈ ఘటనలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా లీ ఖమేనీ హతమయ్యాడు. దీంతో ఇరాన్ ప్రతీకార దాడులకు దిగింది. గల్ఫ్ దేశాల్లోని ఇంధన, గ్యాస్ క్షేత్రాలపై క్షిపణులతో విరుచుకుపడింది. అంతేకాకుండా హార్ముజ్ జలసంధిని కూడా మూసేసింది. దీంతో ప్రపంచ దేశాల్లో చమురు, గ్యాస్ కష్టాలు తీవ్ర స్థాయికి చేరాయి. ఇప్పటికే ఆయా దేశాల్లో అత్యవసర పరిస్థితులు అమలు అవుతున్నాయి. అలాగే భారత్‌లో కూడా కరోనా కాలం నాటి లాక్‌డౌన్ పరిస్థితులు వస్తాయంటూ పుకార్లు వ్యాప్తి చెందుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ.. అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశం నిర్వహించడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

# చిన్నారులకు నాణ్యమైన విద్య.. పోషకాహారం

ప్రాథమిక స్థాయిలో సరైన బోధన లభించకపోతే విద్యార్థి భావి జీవితంలో పడే మానసిక వేదనను ఆయన తెలియజేశారు. వాటిని అధిగమించడానికి తీసుకోవాల్సిన అంశాలను ఆయన సీఎంకు సూచించారు. ఆయా అంశాలపై తాము ఇప్పటికే ప్రత్యేక శ్రద్ధ పెట్టామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంతో పాటు అల్పాహారం పెట్టేందుకు బ్జడెట్ లో కేటాయింపులు చేసినట్లు వివరించారు. అంగన్‌వాడీల్లో కార్యకర్తలు, ఆయాలతో పాటు పోషకాహారం అందజేసేందుకు అదనంగా మరొకరిని నియమించాలని కార్తీక్ మురళీధరన్ సూచించారు. అంగన్‌వాడీల్లో పిల్లలకు పోషకాహారం అందజేసేందుకు పోషణ సఖి పేరుతో మరొకరిని నియమించేందుకు అవకాశం ఉందని అధికారులు తెలియజేశారు. కార్తీక్ మురళీధరన్ సూచించే అంశాలను కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్) పరిధిలోని 29 స్కూల్ కాంప్లెక్స్‌ల పరిధిలో ప్రయోగాత్మకంగా అమలు చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని సీఎం అధికారులకు సూచించారు. కార్తీక్ మురళీధరన్‌తో సమన్వయం చేసుకొని ఈ అంశంపై ప్రత్యేక నివేదిక రూపొందించి సమర్పించాలని సీఎం అధికారులను ఆదేశించారు. సమీక్షలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామక□ష్ణారావు, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ వి.శేషాద్రి, సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, ప్రణాళిక శాఖ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్, సెర్ప్ సీఈవో దివ్య, డిప్యూటీ సీఎం కార్యదర్శి క□ష్ణభాస్కర్, మహిళా, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ శ్రుతి ఓజా, పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు పాల్గొన్నారు.

**కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ఫండ్స్ పెరగాలి**

తెలంగాణలో కంపెనీ లు,పరిశ్రమలు ఏర్పాటు చేసి సీఎసఆర్ ఫండ్స్ వేరే చోట ఖర్చు పెడతానంటే ఎలా అని సిఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ఇప్పటి వరకు వచ్చిన సీఎస్ ఆర్ ఫండ్స్ మెరుగు గా లేవని అన్నారు. రాష్ట్రానికి మరిన్ని సీఎసఆర్ ఫండ్స్ రావాల్సిన అవసరం ఉందన్నారు. సీఎసఆర్ ఫండ్స్ మరిన్ని తెలంగాణ లో ఖర్చు పెట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో సీఎస ఆర్ ఫండ్స్ ఎక్కువ ఖర్చు చేసిన వారిని గుర్తించి ప్రభుత్వం తరపున సత్కరించాలన్నారు. సీఎస ఆర్ ఫండ్స్ కోసం వెబ్సైట్ ఏర్పాటు చేయాలి..సీఎసఆర్ ఫండ్స్ ను పర్యవేక్షించడానికి ఒక ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలి..ఇతర రాష్ట్రా□ల్లో సీఎసఆర్ ఫండ్స్ కోసం అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలన్నారు. రాష్ట్రంలో ఉన్న సంస్థలు కనీసం 50 శాతం సీఎసఆర్ ఫండ్స్ కచ్చితం గా ఇక్కడే ఖర్చు పెట్టాలని, సీఎసఆర్ ఫండ్స్ కోసం ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామక□ష్ణారావు,స్పెషల్ సీఎస్ సబ్యసాచి ఘోష్, సిఎంఓ ముఖ్యకార్యదర్శి శేషాద్రి,సిఎంఓ ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి,సిఎంఓ కార్యదర్శి మాణిక్ రాజ్ ,ఉన్నతాధికారులు హాజరయ్యారు.

**ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా ఎంఎంటీఎస్ సేవలు...**

హైదరాబాద్ కోర్ అర్బన్ ఏరియాలో ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా ఎంఎంటీఎస్ సర్వీసులు ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. ఎంఎంటీఎస్‌లో ఏటికేడు ప్రయాణికుల తగ్గుముఖంపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఎంఎంటీఎస్ సర్వీసులపై శానసమండలి హాల్‌లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గురువారం సవి□క్ష నిర్వహించారు. కార్యాలయాల సమయాల్లో ఎంఎంటీఎస్‌ల సంఖ్య పెంచడంతో పాటు క్రమంతప్పకుండా సమయ పాలన పాటిస్తూ సర్వీసులు నడపాలని సీఎం ఆదేశించారు. ఎంఎంటీఎస్ స్టేషన్ల వద్దకు ఆర్టీసీ బస్సులు వెళ్లేందుకు అవకాశం లేకపోవడం, స్టేషన్లు లోపలికి ఉన్నందున అక్కడకు రాకపోకలు సాగించేందుకు వీలుగా మినీ బస్సులు నడిపే అంశాన్ని పరిశీలించాలని సీఎం ఆదేశించారు. ఎంఎంటీఎస్ స్టేషన్లలో ప్రయాణికులకు అవసరమైన అన్ని వసతులు ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. మెరుగైన వసతులు ఉన్నప్పుడే ప్రయాణికులు ఎంఎంటీఎస్ వైపు మొగ్గు చూపుతారని సీఎం తెలిపారు. స్వీయ ఆదాయ వనరులు పెంచుకునేందుకు ప్రయత్నించాలని అధికారులకు సీఎం సూచించారు. లాస్ట్ మైల్ కనెక్టివిటీ పెంపుతో పాటు ప్రయాణికుల సంఖ్య పెంపు.. వసతులు మెరుగుకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని అధికారులను సీఎం ఆదేశించారు. సవి□క్షలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామక□ష్ణారావు, ఎంఏయూడీ స్పెషల్ సెక్రటరీ జయేష్ రంజన్, ఆర్ అండ్ బీ వికాస్ రాజ్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, సీఎం కార్యదర్శి మాణిక్‌రాజ్, జీహెచఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్, హెచ్‌యూఎంటీఏ ఎండీ జీవన్ బాబు, దక్షిణ మధ్య రైల్వే డీసీఎం చరణ్ నాయక్ పాల్గొన్నారు.



# గత ప్రభుత్వం బకాయిలు కడుతున్నాం

**హైదరాబాద్, నినాదం:**

గత బీఆరఎస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకానికి రూ.600 కోట్లు బకాయిలు పెట్టి వెళ్తే తాము ప్రతినెలా రూ.89 కోట్లు ఖర్చు పెడుతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఇప్పటివరకు రూ.2,408 కోట్ల బిల్లులు చెల్లించామని అసెంబ్లీ సాక్షిగా తెలిపారు. ఏడో రోజైన గురువారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సభలో సీఎం రేవంత్ ప్రసంగించారు. ఆరోగ్య శ్రీ కింద ప్రభుత్వాసు పత్రులకు రూ.927 కోట్లు, □ప్రైవేట్ ఆస్పత్రులకు రూ.1,480 కోట్లు చెల్లించామని చెప్పుకొచ్చారు. 27 నెలల్లో పేదల వైద్యం కోసం రూ.4,500 కోట్లు చెల్లించామని ఆయన వివరించారు. పేదలకు అన్యాయం జరుగుతోందని విపక్షాలు అపోహలు స□ష్టిస్తున్నాయని.. బీఆరఎస్ గత ప్రభుత్వంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఎలా దుర్వినియోగం చేశారో అందరికీ తెలుసంటూ విమర్శించారు. ఎవరి పీఏలు సీఎం రిలీఫ్ ఫండ్ కాజేశారో కూడా తెలుసంటూ చురకలు అంటించారు. గత ప్రభుత్వంలో సీఎంఆరఎఫ్ నిధులను కొందరు తమ సొంత ఖాతాల్లో వేసుకున్నారని, దీనిపై విచారణ జరుగుతోందన్నారు. త్వరలోనే అన్నీ బయటకు వస్తాయని హెచ్చరించారు. తాము అధికారంలోకి వచ్చాక 27 నెలల్లో రూ.2,046 కోట్ల సీఎంఆరఎఫ్ కింద ఇచ్చామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం అప్పుల భారాన్ని తమకు వారసత్వంగా ఇచ్చిందని, ఆ బకాయిలను తామే చెల్లిస్తున్నామని రేవంత్ రెడ్డి చెప్పారు. బీఆరఎస్ గత ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కోసం నెలకు రూ.52 కోట్లు ఖర్చు చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నెలకి రూ.89 కోట్లు ఖర్చు చేస్తోందని తెలిపారు. ఆరోగ్య శ్రీ ఇవ్వకపోవడం వల్ల చికిత్స చేయట్లేదు అనేది అపోహ మాత్రమే అన్నారు. ఇన్ని ఇబ్బందుల్లో కూడా ఆరోగ్య శ్రీ పథకాన్ని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. విద్యా, వైద్యం విషయంలో కోతలు ఉండవని సీఎం రేవంత్ మరోసారి తేల్చి చెప్పారు. కోతలు పెట్టాల్సి వస్తే వేరే కోతలు పెడతామని అన్నారు. టీచింగ్ కాలేజీల నిర్వహణ గ్రూప్`1 అధికారులకు అప్పగిస్తామని, ప్రతి కుటుంబానికి జీవిత బీమా అందించేందుకు కొత్త పథకం తీసుకు వస్తున్నట్లు సీఎం రేవంత్ తెలిపారు.విద్య, పేదల వైద్యం తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యాంశాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వైద్యానికి నిధులు కేటాయించి రాష్ట్రా□న్ని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని చెప్పారు. తమ ప్రభుత్వ హయాంలో రూ.2,046 కోట్ల విలువైన సీఎంఆరఎఫ్ చెక్కులను పంపిణీ చేశామని చెప్పారు. గతంలో ఈ చెక్కుల విషయంలో అవినీతి జరిగిందన్నారు. 27 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పేదల వైద్యం కోసం రూ.4,500 కోట్లు చెల్లించామన్నారు. టీచింగ్ కాలేజీలకు రోగులు వెళ్లడం లేదని సీఎం అన్నారు. ఈ కాలేజీల నిర్వహణను గ్రూప్`1 అధికారులకు అప్పగిస్తామని చెప్పారు. ప్రతి కుటుంబానికి జీవిత బీమా అందించేందుకు కొత్త పథకం తీసుకొచ్చామని వివరించారు. విదేశాల్లో నిపుణులైన వైద్యుల సేవలను వినియోగించుకోవాలని ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. గోషామహల్‌లో 30 ఎకరాల్లో రూ.3వేల కోట్లతో ఉస్మానియా ఆస్పత్రి నిర్మిస్తున్నామన్నారు. ఆ పనులు వేగంగా జరిగేందుకు చర్యలు తీసుకున్నామని వివరించారు. ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇస్తే స్వీకరిస్తామన్నారు.

## పద్దులపై చర్చలకు బదులు గొప్పలా?

హైదరాబాద్ : బీఆరఎస్ శాసనసభ్యులు పద్దులపై చర్చను పక్కనపెట్టి, గత పదేళ్ల కేసీఆర్ ప్రభుత్వ పాలన గురించి గొప్పలు చెప్పుకోవడమే లక్ష్యంగా మాట్లాడుతున్నారని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క చురకలంటించారు.. ప్రజా సమస్యలపై చర్చించాల్సింది పోయి గత ప్రభుత్వం గొప్పలు చేసిందని చెప్పడానికి ప్రాధాన్యం ఇవ్వడం సిగ్గుచేటన్నారు. అసెంబ్లీలో మహిళా శిశు సంక్షేమం పంచాయతీరాజ్ పద్దులపై జరుగుతున్న చర్చ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడారు. పెళ్లయి బిడ్డ సంకలోకి వచ్చినా కల్యాణ లక్ష్మి చెక్కు అందలేదు' అని ఎమ్మెల్యే సునీత చేసిన వ్యాఖ్యలు వాస్తవమైతే, ఆ ఆలస్యానికి గల కారణాలను ప్రభుత్వం ఖచ్చితంగా పరిశీలిస్తుందన్నారు. సాధారణంగా కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీలో ప్రభుత్వం వైపు నుంచి ఎలాంటి జాప్యం జరగడం లేదు. ఒకవేళ ఎక్కడైనా ఆలస్యం జరిగితే అది ఎమ్మెల్యే సంతకం లేకపోవడం వల్లో, దరఖాస్తు చేయడంలో జాప్యం వల్లో లేదా సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వల్లో జరిగి ఉండవచ్చు. దీనిపై పూర్తి వివరాలను సభ ముందు ఉంచుతాం అన్నారు. గత బీఆరఎస్ ప్రభుత్వం మిషన్ భగీరథ పథకాన్ని ప్రజలకు నీళ్లు ఇవ్వడం కోసం తెచ్చిందా? లేక పైపుల కంపెనీల ప్రయోజనం కోసం తెచ్చిందా అని అన్నారు. ఈ పథకం కోసం దాదాపు రూ. 40 వేల కోట్లకు పైగా నిధులు ఖర్చు చేసి, లక్షా 23 వేల కిలోవి□టర్ల మేర పైపులు వేశామని లెక్కలు చెప్పారు. కానీ ఎక్కడో దూరం నుంచి నీళ్లు తెచ్చి, ఫిల్టర్ చేసి పంపిణీ చేసే విధానం క్షేత్రస్థాయిలో ఎక్కడా సక్రమంగా అమలు కాలేదన్నారు. తెలంగాణలోని ఏ జిల్లాలో కూడా మిషన్ భగీరథ సక్రమంగా పనిచేయడం లేదు. ఎక్కడ చూసినా పైపుల లీకేజీలు, పగిలిన పైపులతో నీరు వ□థా అవుతోంది కానీ ప్రజలకు మాత్రం అందడం లేదన్నారు. ఖమ్మం జిల్లా కొణిజర్ల నుంచి ఎర్రుపాలెం వరకు వేసిన పైప్‌లైన్ ద్వారా సరిగ్గా నీరు అందిన పరిస్థితి లేదు. కేవలం లీకేజీలు, మరమ్మతులతోనే కాలం గడుస్తోంది. కొత్త పథకం పేరుతో స్థానిక నీటి వనరులను నిర్లక్ష్యం చేయడమే కాకుండా, అప్పటికే పనిచేస్తున్న పాత నీటి పథకాలకు తాళాలు వేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేశారని మండిపడ్డారు. మిషన్ భగీరథ పనితీరుపై బీఆరఎస్ ఎమ్మెల్యేలు సిద్ధమైతే ఒక కమిటీ వేద్దాం. ఊరూరా తిరిగి నీటి పంపిణీ ఎలా జరుగుతుందో, క్షేత్రస్థాయి వాస్తవాలు ఏంటో ప్రత్యక్షంగా పరిశీలిద్దాం అన్నారు. ప్రతిపక్ష నేతలు సభను, ముఖ్యమంత్రిని మరియు మంత్రులను గౌరవించి మాట్లాడాలి. సభా మర్యాదలను పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించడం అవసరం అని గుర్తు చేశారు.

# ఏప్రిల్ 2నుంచి 5 మండలాల్లో ఇంటిగ్రేటెడ్ భూభారతి

ఈ ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ ను నారాయణపేట జిల్లా కొస్గి, రంగారెడ్డి జిల్లా అమన్‌గల్, సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి, ఖమ్మం జిల్లా కుసుమంచి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలాల్లో వచ్చేనెల 2వ తేదీ నుంచి ప్రయోగాత్మకంగా అమలు చేస్తామని తెలిపారు. ఈ పైలట్ మండలాల్లో మెరిట్` డీమెరిట్ లను క్షుణ్ణంగా పరిశీలించి వాటికి అవసరమైన మార్పులు చేర్పులు చేసి రెండవ దశలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అమలు చేస్తామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని అలాగే ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో కలిపి భూభారతి పోర్టల్‌ను కూడా తీసుకురావడం జరిగిందన్నారు. భూభారతి చట్టంలో పేర్కొన్నవిధంగా వ్?వసాయ భూములకు సంబంధించి క్రయ విక్రయదారులకు ఇబ్బంది లేకుండా రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాపును జతపరచే నిబంధనను ఈ ఐదు మండలాల్లో అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.తద్వారా రాష్ట్రంలో భూవివాదాలకు పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ ఐదు మండలాల్లో ప్రతి సర్వే నెంబరుకు ఆధార్ నెంబర్ మాదిరిగానే భూధార్ నెంబర్‌ను కూడా ఇస్తామని తెలిపారు. ఇప్పటికే ప్రయోగాత్మకంగా నక్షాలేని ఐదు గ్రామాల్లో రీసర్వే నిర్వహించి భూధార్ నెంబర్‌ను కేటాయించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నాకూడా ప్రజా కోణంలోనే ఉంటుందన్నారు. ఒక క్లిక్ తో రైతులకు సంబంధించిన భూముల పూర్తి సమాచారం లభించేలా చాలా సులువుగా, సులభతరంగా ఉండేలా ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్‌ను రూపొందించామని ఆధార్ నెంబర్‌తో అనుసంధానమైన మొబైల్ నెంబర్ ద్వారా లాగిన్ అయిన వెంటనే కావలసిన సమాచారం లభిస్తుందన్నారు. అదేవిధంగా ఈ పోర్టల్‌లో ప్రధానంగా సమాచారం సేవలు, సర్వే సేవలు, కరెక్షన్ సేవలు, అప్పీల్ సేవలు, రిజిస్ట్రేషన్ సేవలతోపాటు సిటిజన్ డాష్ బోర్డు సేవలకు సంబంధించి మైల్యాండ్ పోర్ట్‌ఫోలియో, నాలా ఆర్డర్స్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ వివరాలు, ఫీడ్‌బ్యాక్, సంబంధిత అధికారుల వివరాలు, ఆర్వోఆర్, భూధార్ నెంబర్, దరఖాస్తు వివరాలు, మ్యుటేషన్, ఈసీ, మార్కెట్ విలువ, విలేజ్ మ్యాప్, ప్రతి సర్వేనెంబర్‌కు మ్యాప్, ఆర్వోఆర్, గ్రామాల నక్షా, పాస్ బుక్ కరెక్షన్, వంటి పూర్తి సమాచారం, సేవలు లభించేలా మూడు విభాగాలను అనుసంధానం చేస్తూ భూభారతి పోర్టల్ ను పూర్తి స్థాయిలో ప్రజలకు చేరువ చేయబోతున్నామని తెలిపారు. రిజిస్ట్రేషన్, ఇతర భూసేవలకు సంబంధించి దరఖాస్తు చేసుకున్నప్పటి నుంచి ఆ పక్రియ పూర్తయ్యేవరకు ప్రతి స్టేజ్ లో దాని వివరాలను తెలియజేస్తూ ఎస్.ఎమ్.ఎస్ ద్వారా ఖాతాదారునికి సమాచారం కూడా అందుతుందన్నారు. ధరణి పోర్టల్‌లో 36 మాడ్యూల్స్ ఉండగా భూభారతి పోర్టల్‌లో ఒకే ఛాప్టర్ కింద తీసుకువచ్చామన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు, ఎనఐసి అధికారులు పాల్గొన్నారు.

## ఇరాన్‌కు మరోమారు ట్రంప్ వార్నింగ్

**ఆలస్యం చేస్తే పరిస్థితులు మారిపోతాయి**

**త్వరగా ఒప్పందానికి రావాలని హెచ్చరిక**

వాషింగ్టన్ : ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి హెచ్చరికలు జారీ చేశారు. ఒప్పందం విషయంలో మరీ ఆలస్యం చేస్తే పరిస్థితులు తీవ్రంగా మారిపోతాయని హెచ్చరించారు. అమెరికాతో ఒప్పందం కోసం ఒకవైపు ప్రయత్నిస్తూనే, బయటకు మరోలా మాట్లాడుతోందని ఇరాన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరీ ఆలస్యం కాకముందే సీరియస్‌గా వ్యవహరించడం మంచిదని హితవు పలికారు.'ఇరాన్ మిలిటరీ పూర్తిగా నాశనమైంది. తిరిగి పుంజుకునే అవకాశం లేదు. దీంతో వారు ఒక ఒప్పందం కోసం మమ్మల్ని వేడుకుంటున్నారు. మరోవైపు మా ప్రతిపాదనలను పరిశీలిస్తున్నామని చెబుతున్నారు. వారు చాలా తప్పు చేస్తున్నారు. మరీ ఆలస్యం కాకముందే వారు ఒక నిర్ణయం తీసుకుంటే మంచిది. ఆలస్యమైతే వెనక్కి తిరిగి చూసే ప్రసక్తే లేదు. పరిస్థితులు తీవ్రంగా ఉంటాయి' అని తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ ద్వారా హెచ్చరించారు. అమెరికాతో చర్చల పట్ల ఇరాన్ భిన్నంగా ప్రకటనలు చేస్తోంది . ఘర్షణలు ముగించేందుకు చర్చలు జరిపే ఉద్దేశం ఉద్దేశం తమకు లేదని, అమెరికా ప్రతిపాదనలను పరిశీలిస్తున్నామని ఇరాన్ విదేశాంగ మంత్రి వ్యాఖ్యానించారు. అమెరికాతో చర్చలు జరుగుతున్న సమయంలో పశ్చిమాసియా దేశాలపై ఇరాన్ దాడులకు పాల్పడుతోంది.



## తెలంగాణ ప్రజా జాగృతి

**నిజామాబాద్,మార్చి26(నినాదం):**

తెలంగాణ రాజకీయాల్లో పెను సంచలనం సృష్టిస్తూ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తన సొంత రాజకీయ పార్టీని ప్రకటించేందుకు సిద్ధమయ్యారు. తన రాజకీయ ప్రస్థానానికి పునాది వేసిన నిజామాబాద్ వేదికగానే ఈ కీలక నిర్ణయాన్ని వెల్లడించబోతున్నారు. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని నిజామాబాద్‌లోని జాగృతి కార్యాలయంలో నిర్వహించే అధికారిక సమావేశంలో 'తెలంగాణ ప్రజా జాగృతి' పేరుతో కొత్త పార్టీని ఆమె ప్రకటించనున్నారు. పార్టీ ఆవిర్భావ వేడుకల తేదీని కూడా అదే వేదిక నుంచి వెల్లడించేందుకు సర్వం సిద్ధమైంది. రాబోయే నెలలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో పార్టీ జెండా, అజెండా , పార్టీ గుర్తును ప్రజల ముందుకు తీసుకురావాలని కవిత భావిస్తున్నారు. ఈ పార్టీ ఆవిర్భావ వేడుకల్లో పెద్ద ఎత్తున చేరికలు ఉండేలా ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేశారు. కేవలం పార్టీ ప్రకటనకే పరిమితం కాకుండా, కవిత రాబోయే ఎన్నికల్లో ఏ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారనే అంశంపై కూడా ఈ సమావేశంలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. గతంలో నిజామాబాద్ ఎంపీగా ఐదేళ్ల పాటు పనిచేసిన అనుభవం ఉండటంతో, అదే పార్లమెంట్ పరిధిలోని బోధన్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆమె బరిలోకి దిగుతారని రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది.కవిత ఈ కొత్త ప్రస్థానాన్ని ప్రారంభించాలని నిర్ణయించుకోవడంతో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని బిఆరఎస్ మాజీ ఎమ్మెల్యేలలో ఒక్కసారిగా గుబులు మొదలైంది. ముఖ్యంగా బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ వంటి నేతలు కవిత నిర్ణయంతో ఆందోళన చెందుతున్నట్లు తెలుస్తోంది. కవిత వెంట ఎంతమంది కీలక నేతలు నడుస్తారు, ఎంతమంది మాజీ ఎమ్మెల్యేలు ఆమె పార్టీలో చేరతారనేది ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. తెలంగాణలో మూడో ప్రత్యామ్నాయంగా ఎదిగే లక్ష్యంతో వస్తున్న ఈ కొత్త పార్టీ, భవిష్యత్తులో రాష్ట్ర రాజకీయ సమీకరణాలను ఏ విధంగా మారుస్తుందో వేచి చూడాలి.

# భక్తుల సౌకర్యార్థం సలేశ్వరం జాతర ఏర్పాట్లు

## సలేశ్వరం జాతర కోసం అధికారులు విస్తృత ఏర్పాట్లు... అధికారులందరూ సమన్వయంతో పని చేయాలి

### భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు.. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్ మార్చి 26 (నినాదం)**

నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండల పరిధిలోని నల్లమల అడవి లో వెలసిన లింగమయ్య స్వామి ఆలయంలో జరగనున్న సలేశ్వరం జాతర కు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేపట్టింది. ఏప్రిల్ 1వ తేదీ నుంచి 3వ తేదీ వరకు జరిగే ఈ జాతరకు రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్నందున అన్ని శాఖలు సమన్వయంతో అందుకు అనుగుణంగా ఏర్పాట్లు పూర్తి చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. గురువారం సంబంధిత అధికారులతో కలిసి నల్లమల అటవీ ప్రాంతాన్ని సందర్శించి, జాతర ఏర్పాట్లు మరియు ట్రెక్కింగ్ మార్గాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అడవిలోని క్లిష్ట పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రతి సంవత్సరం సలేశ్వరం జాతరకు వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ఈసారి మరింత రద్దీ ఉండే అవకాశముందని పేర్కొన్నారు. భక్తుల సౌకర్యం కోసం తాగునీటి సరఫరా, వైద్య సేవలు, తాత్కాలిక శిబిరాలు, భద్రతా ఏర్పాట్లు వంటి అంశాలను సమర్థంగా అమలు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా అడవి మార్గాల్లో దర్శనానికి వచ్చే భక్తుల కోసం స్పష్టమైన మార్గదర్శక బోర్డులు ఏర్పాటు చేయడం, ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక సూచనలు ఉంచడం, అవసరమైన చోట్ల సిబ్బందిని నియమించడం వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా శుభ్రత నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, చెత్తను నియంత్రించే చర్యలు చేపట్టాలని అధికారులకు తెలిపారు. జాతర సమయంలో ఎలాంటి







అత్యవసర పరిస్థితులు తలెత్తినా వెంటనే స్పందించేందుకు వైద్య బృందాలు, అత్యవసర సేవల సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అగ్నిప్రమాదాల నివారణ కోసం ఆలయ పరిసరాల్లో అగ్నిమాపక సిబ్బంది, ఫైర్ ఇంజిన్లను అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. భక్తుల రద్దీని నియంత్రించేందుకు ముఖ్య ప్రాంతాల్లో మైక్ సిస్టమ్ ఏర్పాటు చేసి సమాచారం అందించేలా చూడాలని, పోలీస్ శాఖ ద్వారా ప్రత్యేక ఔట్‌పోస్ట్ ఏర్పాటు చేసి భద్రతను కట్టుదిట్టం చేయాలని సూచించారు. ఎవరైనా తప్పిపోయిన సందర్భంలో వెంటనే గుర్తించి కుటుంబ సభ్యులకు చేరవేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని శాఖలు అప్రమత్తంగా పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. భక్తులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన వాతావరణంలో స్వామి దర్శనం కల్పించడమే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. రాబోయే వేసవి పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. తీవ్రమైన ఎండల నేపథ్యంలో తాగునీటి సరఫరాను విస్తరించడంతో పాటు చల్లని నీడ కల్పించే శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. భక్తులు విశ్రాంతి తీసుకునేందుకు తాత్కాలిక షెడ్లు, టెంట్లు ఏర్పాటు చేయడం, సమస్యలు తలెత్తకుండా వైద్య శిబిరాలను సిద్ధంగా ఉంచాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే చికిత్స అందేలా వైద్య సిబ్బందిని అప్రమత్తంగా ఉంచాలని సూచించారు. మహిళలు ఇబ్బందులు ఎదుర్కోకుండా వారికి ప్రత్యేకంగా నీటి సరఫరాతో పాటు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించినారు. సలేశ్వరం జాతర నేపథ్యంలో భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని గర్భిణీ మహిళలు, వృద్ధులు, శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న భక్తులు జాతరకు రాకుండా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నల్లమల అడవిలోని కఠినమైన ట్రెక్కింగ్ మార్గాలు, ఎత్తైన ప్రదేశాలు, వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతలు వంటి పరిస్థితులు ఆరోగ్యానికి ప్రమాదకరంగా మారే అవకాశం ఉన్నందున ఈ సూచనలు చేసినట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో వైద్య సహాయం అందుబాటులో ఉన్నప్పటికీ, ఇలాంటి వర్గాల భక్తులు జాగ్రత్తగా ఉండడం మంచిదని అన్నారు. ఇతర భక్తులు కూడా ఆరోగ్య పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని జాతరకు హాజరుకావాలని సూచించారు. భక్తులందరూ సురక్షితంగా ఉండటం ప్రధాన లక్ష్యమని, అవసరమైన జాగ్రత్తలు పాటిస్తూ స్వామి దర్శనం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర, అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు .

# మీ లోని ఛాంపియన్‌ను వెలికితీయండి

### 29న యువతకు సవాల్‌గా రెండు జిల్లాల చెస్ పోటీలు

### వేదిక కానున్న కొత్తగూడెంలోని గీతాంజలి విద్యా సంస్థ

### ప్రతి విద్యార్థి ధైర్యంగా ముందుకు వచ్చి పాల్గొనాలి

### గీతాంజలి విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వేములపల్లి సుబ్బారావు

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి26(నినాదం)**



మేధస్సును పదునుపెట్టే చెస్ క్రీడకు మరింత ప్రోత్సాహం అందించేందుకు గీతాంజలి విద్యా సంస్థలు ముందుకొచ్చాయి. ఈనెల 29వ తేదీన గౌతమ్ నగర్‌లోని గీతాంజలి పబ్లిక్ స్కూల్‌లో భద్రాద్రి కొత్తగూడెం మరియు వరంగల్ జిల్లాల స్థాయి చెస్ పోటీలు జరగనున్నట్లు సంస్థల చైర్మన్ డాక్టర్ వేములపల్లి సుబ్బారావు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ వేములపల్లి సుబ్బారావు మాట్లాడుతూ.. "చెస్ అనేది కేవలం గెలుపు-ఓటముల ఆట కాదు... అది జీవితాన్ని ఎలా ఆలోచించాలో నేర్పించే గురువు. ప్రతి అడుగు ముందుకు వేయడానికి ముందుగా ఆలోచించే అలవాటు చెస్ ద్వారా వస్తుంది. ఈ పోటీలు మీ ప్రతిభను మాత్రమే కాదు, మీ ఆత్మవిశ్వాసాన్ని కూడా వెలిగిస్తాయి. ప్రతి విద్యార్థి ధైర్యంగా ముందుకు వచ్చి పాల్గొని, తనలోని ఛాంపియన్‌ను బయటకు తీసుకురావాలి" అని పిలుపునిచ్చారు. అండర్-9, అండర్-12, అండర్-15 విభాగాల్లో బాలురు, బాలికలకు వేర్వేరుగా పోటీలు నిర్వహించబడతాయి. మొత్తం 30 ట్రోఫీలతో పాటు ప్రతి క్రీడాకారుడికి మెడల్స్ మరియు సర్టిఫికేట్లు అందజేయనున్నారు. స్విస్ లీగ్ విధానంలో పోటీలు నిర్వహించబడతాయని అంతర్జాతీయ చెస్ క్రీడాకారుడు సిహెచ్ గోపీకృష్ణ తెలిపారు. గెలుపు-ఓటములతో సంబంధం లేకుండా ప్రతి క్రీడాకారుడు 5 రౌండ్లు ఆడాల్సి ఉంటుందని చెస్ కోచ్ సిహెచ్ బిశ్వజిత్ కృష్ణ పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొనదలచిన వారు ముందుగా నమోదు చేసుకోవాలని, ఇందుకు 9440162749, 9182225496 నంబర్లను సంప్రదించాలని డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ సూచించారు. పాల్గొనే క్రీడాకారులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయబడుతుందని, తమ స్వంత చెస్ బోర్డులను వెంట తీసుకురావాలని నిర్వాహకులు తెలిపారు. పోటీలు ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతాయి.

## సత్యం, ధర్మం, న్యాయం, కార్యనిష్ఠతకు ప్రతీక శ్రీరాముడు

### కొత్తగూడెం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్ యాదవ్

**కొత్తగూడెం, మార్చి26(నినాదం)**



శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని కొత్తగూడెం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్ యాదవ్ పట్టణ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీరాముడు సత్యం, ధర్మం, న్యాయం, కార్యనిష్ఠతకు ప్రతీకగా నిలిచిన మహానుభావుడని పేర్కొన్నారు. ఆయన జీవితం ప్రతి మనిషికి ఆదర్శప్రాయమని, రాముడు చూపిన మార్గాన్ని అనుసరించడం ద్వారా సమాజంలో శాంతి, సమగ్రత నెలకొంటాయని అన్నారు.
రామాయణం భారతీయ సంస్కృతికి మూలస్తంభమని, అందులోని నైతిక విలువలు ప్రతి ఒక్కరి జీవితానికి మార్గదర్శకమని ఆయన వివరించారు. కుటుంబ బంధాలను గౌరవించడం, పెద్దలను ఆదరించడం, సమాజ పట్ల బాధ్యతగా ఉండడం వంటి గుణాలను శ్రీరాముడు తన జీవితంలో ఆచరణలో చూపించారని చెప్పారు. ప్రతి ఇంటిలో సుఖశాంతులు నెలకొని, ప్రజలందరూ ఐక్యంగా, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, ఐశ్వర్యం, ఆరోగ్యం నింపాలని కోరుకున్నారు. శ్రీరామనవమి సందర్భంగా దేవాలయాల్లో జరిగే పూజలు, కార్యక్రమాల్లో పాల్గొని ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలని ప్రజలకు సూచించారు. శ్రీ సీతారాముల దయతో ప్రతి ఒక్కరి జీవితంలో విజయాలు చేకూరాలని, సమాజం శాంతి, అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు.

# కేజీబీవీ బాలికల ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

### నాగర్ కర్నూల్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జీవి శ్యాంప్రసాద్ లాల్

**నాగర్ కర్నూల్ మార్చి 26 (నినాదం)**

అదనపు కలెక్టర్ జీవి శ్యామ్ ప్రసాద్ లాల్ పెద్దకొత్త పల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాన్ని డిఇఓ రమేష్ కుమార్,జిసిడిఓ శోభారాణి లతో కలిసి అదనపు కలెక్టర్ జి వి శ్యామ్ ప్రసాద్ లాల్‌ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలోని వంటగది మరియు ఆహార పదార్థాల నిల్వ గదిని పరిశీలించి, స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. మెస్ కమిటీ విద్యార్థులతో మాట్లాడిన అదనపు కలెక్టర్ పాఠశాలకు సరుకులు వచ్చిన ప్రతిసారీ రిజిస్టర్లలో మెస్ కమిటీ విద్యార్థులు సంతకం చేయాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని సిబ్బందికి ఆదేశించారు. అలాగే ఆహార పదార్థాల గడువు తేదీలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి





భోజనం చేశారు. అనంతరం ఎస్ఎస్‌సీ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులతో అదనపు కలెక్టర్ మాట్లాడి, బాగా సిద్ధమై పరీక్షలను మంచిగా రాయాలని ప్రోత్సహించారు. మంచి మార్కులు సాధించి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకు రావాలని, పరీక్షలు అంటే భయపడ కాకూడదని సూచించారు. పీఎం శ్రీ పథకం కింద పాఠశాలలో చేపట్టిన పనులపై సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్, పాఠశాలకు అవసరమైన అంశాలపై వెంటనే ప్రతిపాదనలు పంపించాలని అధికారులను ఆదేశించారు. బాలికల సంరక్షణ ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రక్త హీనత తో బాధపడే విద్యార్థులకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ఏఎన్ఎంలు ప్రతి విద్యార్థిని పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించకుంటే రక్తహీనతకు గురవుతారని, అందుకు ప్రతి విద్యార్థికి పౌష్టికాహారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన ఆదేశించారు. ఆయన వెంట డిఇఓ రమేష్ కుమార్, జి సి డి ఓ శోభారాణి, ఎంపీడీవో ఇతర మండల స్థాయి అధికారులు ఉన్నారు

# శ్రీరాముని ఆశీస్సులు అందరిపై ఉండాలి

### జిల్లా ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు

### కొత్తగూడెం మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, టిబిజికెఎస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపు కృష్ణ

**కొత్తగూడెం, మార్చి26(నినాదం)**

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి , టిబిజికెఎస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపు కృష్ణ జిల్లా ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శ్రీరాముడు సత్యం, ధర్మం, న్యాయం, కర్తవ్యనిష్ఠకు ప్రతీకగా నిలిచిన మహానుభావుడని, ఆయన జీవితం మనందరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. శ్రీరాముడు చూపిన మార్గాన్ని అనుసరించడం ద్వారా వ్యక్తిగత జీవితం మాత్రమే కాకుండా సమాజం కూడా సక్రమ దిశలో ముందుకు సాగుతుందని అన్నారు. రామాయణం మన సంస్కృతి, సంప్రదాయాల ప్రతి



బింబమని, అందులోని ప్రతి సంఘటన మన జీవితాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని తెలిపారు. చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు అందరూ రామాయణంలోని విలువలను ఆచరణలో పెట్టాలని, కుటుంబ బంధాలను బలపరుచుకోవాలని సూచించారు. ప్రతి ఇంటిలో సుఖశాంతులు నెలకొని, ప్రజలందరూ ఐక్యంగా, సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. సమాజంలో ప్రేమ, పరస్పర గౌరవం, సహకారం పెంపొందాలని కోరుకున్నారు. శ్రీరాముని ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందం, ఐశ్వర్యం, ఆరోగ్యం నిండాలని అభిలషించారు. ఈ పవిత్ర పర్వదినం సందర్భంగా దేవాలయాలలో జరిగే ప్రత్యేక పూజల్లో పాల్గొని, ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలని, మంచి ఆలోచనలు, మంచి పనులు చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. శ్రీరామనవమి అందరికీ శుభప్రదంగా ఉండాలని, శ్రీ సీతారాముల కృప ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలని వారు ఆకాంక్షించారు.

# ప్రమాదం అంచున పెద్దవాగు బ్రిడ్జి

### పట్టించుకోని ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, అధికార కాంగ్రెస్ నాయకులు

### టి యు జె ఎ సి జిల్లా అధ్యక్షులు చిట్టెం కిష్టన్న

**గద్వాల బ్యూరో మార్చి 26 (నినాదం)**

జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలం ప్రాంతంలో వర్షాకాలంలో రాయచూర్ కర్నూల్ ప్రధాన రోడ్డు పెద్దవాగు బ్రిడ్జి ప్రమాదంలో ఉంది ఎప్పుడు ఏమి జరుగుతుందో ప్రజల ఆందోళన గురవుతున్నారు ఆర్ అండ్ బి, అధికారులు ప్రభుత్వం పాలకవర్గాలు ప్రజా రవాణా రోడ్డు మార్గం సమస్యలు శాశ్వతమైన పరిష్కారానికి చూపడం లేదు. కర్ణాటక ,తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాలకు ప్రతిరోజు వందలాది వాహనాలు రోడ్డు రవాణా మార్గంలో ప్రయాణిస్తున్న ప్రజల ప్రాణాలు ప్రమాదకరంగా ఉన్నది బి ఆర్ ఎస్ 10,సంవత్సరాల పరిపాలన కొనసాగించిన ప్రజల నిత్యం రవాణా మార్గాన్ని బాగు చేయలేని పరిస్థితి కొనసాగుతుంది. బి ఆర్ ఎస్ పాలన అసహించుకున్న ప్రజలు ఓట్ల ద్వారా ఓడించి కాంగ్రెస్ కు అధికారం ఇచ్చారు కానీ గెలిచిన కాంగ్రెస్ అధికార పార్టీ నాయకులు ఆర్ అండ్ బి అధికారులు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు ప్రమాదం అంచున ఉన్న బ్రిడ్జిని ఆర్ అండ్ బి అధికారులు గుంతలకు మట్టిని కూడా వేయడం లేదు ఎన్నోమార్లు పోలీసు డిపార్టుమెంటు వాళ్లు రోడ్డుపై పెద్ద ఎత్తున గుంతలు పడితే వాటిని జెసిబి సహాయంతో మట్టిని వేసి ప్రమాదం నుంచి ప్రజలను కాపాడారు. ఐజ కర్నూల్ వెళ్లే రోడ్డు మార్గం బ్రిడ్జి నిర్మాణం చాలా ప్రమాదం లో ఉంది. అధికార ప్రతిపక్ష నాయకులు ప్రజా సమస్యలు పరిష్కరించడంలో చిత్తశుద్ధి చూపడం లేదు...? అని మండిపడ్డారు.



## తెలంగాణలో కీలక అభివృద్ధికి మరో ముందడుగు!

### పోతుగంటి రాములు కీలక భూమిక

### మాజీ జెడ్పీటిసి పోతుగంటి భరత్ ప్రసాద్

**నాగర్ కర్నూల్ మార్చి 26 (నినాదం)**

తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధిలో మరో ముందడుగు పడింది గద్వాల్ డోర్నకల్ మధ్య 296 కి.మీ కొత్త రైల్వే లైన్‌కు కేంద్ర రైల్వే శాఖ నుండి ఫైనల్ లొకేషన్ సర్వే (FLS) పూర్తవడం ఒక చరిత్రాత్మకమని మాజీ జెడ్పీటిసి పోతుగంటి భరత్ ప్రసాద్ అన్నారు ఈ లైన్ సూర్యాపేట, నల్గొండ, నాగర్ కర్నూల్, వనపర్తి మీదుగా వెళ్లి లక్షలాది ప్రజలకు బెటర్ కనెక్టివిటీ, ఉపాధి, పరిశ్రమల వృద్ధి తీసుకురానుంది. నాగర్ కర్నూల్ ఎంపీ గా ఉన్నపుడు పార్లమెంట్‌లో ఈ అంశాన్ని ప్రస్తావించడం, కేంద్ర రైల్వే మంత్రికి లేఖ అందించి ఈ నిర్ణయానికి కీలక భూమిక పోషించిన మాజీ ఎంపీ పోతుగంటి రాములుకు ధన్యవాదాలు తెలిపారు. భారతీయ జనతా పార్టీ నేతృత్వంలో ముందుకు సాగుతున్న అభివృద్ధికి ఇది మరొక స్పష్టమై ముందడుగు అని ఆయన పేర్కొన్నారు బీజేపీ ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రాజెక్ట్ తెలంగాణ రైల్వే నెట్‌వర్క్‌ను బలపరుస్తుంది, రాష్ట్ర ప్రగతికి మరింత వేగం చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## తాగునీటి పైపు లైన్‌కు మోటార్లు అమర్చితే కఠిన చర్యలు: మున్సిపల్ కమిషనర్

**గద్వాల ప్రతినిధి మార్చి 26 (నినాదం)**



యిజ మున్సిపాలిటీ కేంద్రంలో తాగునీటి పైప్లైన్ కు ఎవరైనా మోటార్లు అమర్చితే కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ సైదులు పేర్కొన్నారు. గురువారం ఉదయం ఆయన పలు కాలనీలలో మిషన్ భగీరథ నీటిని ప్రజలు ఎలా ఉపయోగిస్తున్నారని పరిశీలన చేశారు. మిషన్ భగీరథ నీరు కొన్నిచోట్ల సరిగా రాకపోవడంతో ప్రజలు మున్సిపల్ కమిషనర్ తో చాలామంది మిషన్ భగీరథ పైప్లైన్ కు మోటార్లు బిగించి పెద్ద ఎత్తున వాడకం చేస్తున్నారంటూ ఫిర్యాదులు చేశారు. దీంతో ఆయన మున్సిపల్ కార్యాలయంలో ఒక ప్రకటన విడుదల చేశారు. మిషన్ భగీరథ పైప్ లైన్ కు నేరుగా మోటార్లు బిగించడం చట్టరీత్యా నేరమని అన్నారు. వేసకాలంలో ఎవరైనా మోటార్లు బిగించి త్రాగు నీటి ఎద్దడి సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## విద్యుత్ షాక్ గురై కింద పడడంతో విరిగిన వెన్నెముక

**గద్వాల బ్యూరో మార్చి 26 (నినాదం )**



మండలంలోని ఈడిగోనిపల్లి గ్రామానికి చెందిన గొల్ల బడే సాబ్ తాను సాగుచేసిన పామాయిల్ పంటలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మార్ ను ఏర్పాటు చేసుకున్నాడు.. ట్రాన్స్ ఫార్మర్ వద్ద ఫీజు పోవడంతో బుధవారం ఏబీస్విచ్చు ఆఫ్ చేసి ఫీజు వేయడానికి రైతు బడేసాబ్ విద్యుత్ ట్రాన్స్ ఫార్మార్ ఎక్కి ఫీజు వేస్తున్న క్రమంలో ఏబీ స్విచ్చు సరిగా పనిచేయని కారణంగా విద్యుత్ పాసై షాక్ కు గురై కిందకు పడ్డాడు.. దీంతో పరిసర రైతులు విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలిపారు. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కర్నూల్ ప్రైయివేట్ ఆసుపత్రికి తరలించారు. పరిశీలించిన వైద్యులు వెన్నెముక విరిగిపోయిందని అలాగే పక్కటెముకలు విరిగిపోయాయని తెలిపారు. కుటుంబ యజమానికి ప్రమాదం జరగడంతో కుటుంబ సభ్యులు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. కనుక ప్రభుత్వ పరంగా బడేసాబ్ కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు, కుటుంబ సభ్యులు కోరుతున్నారు...

## ఒకే రోజు ఏడు సాధారణ కాన్పులు

**గద్వాల ప్రతినిధి మార్చి 26 (నినాదం)**



జోగులాంబ గద్వాల జిల్లా అయిజ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అరుదైన సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి స్టాఫ్ నర్సింగ్ ఆఫీసర్ చంద్రకళ ఆధ్వర్యంలో ఒకేరోజు ఏడు నార్మల్ డెలివరీ లను చేశారు.
ఇదే మార్చి నెలలో ఈనెల 17వ తేదీన ఆమె డ్యూటీలో ఉన్న సమయంలో ఆరు సాధారణ కానుకలు చేసి వైద్య అధికారుల చేత మెప్పు పొందారు మళ్లీ బుధవారం రాత్రి ఏడు సాధారణ కాన్పులు చేసి వైద్య అధికారులు,ప్రజల చేత ఔరా అనిపించుకున్నారు. ఈ విషయమై డి.ఎం. హెచ్ ఓ, మెడికల్ ఆఫీసర్లు, వైద్య సిబ్బంది, ప్రజలు, ఎంతోమంది ఆమెపై ప్రశంసల జల్లులు కురిపిస్తున్నారు. ఎందుకంటే వడ్డేపల్లి,గట్టు అయిజ, మండలాల ప్రజలే కాకుండా, కర్ణాటక నుండి కర్నూల్ నుండి పుట్టింటి ఆడబిడ్డలు గర్భిణీ స్త్రీలు, అయిజ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్తే కచ్చితంగా సాధనకారపు జరుగుతుందని నమ్మకంతో వస్తూ ఉంటారు ఇక్కడ స్టాఫ్ నర్సు వైద్యాధికారులు సాధారణ కాన్పులు చేయడం చాలా సులభమైంది 100 లో ఏదో 1% మాత్రమే జిల్లా హాస్పిటల్ కు రిఫర్ చేస్తారు. ఈ విషయమై 24 అవర్స్ రాత్రనక, పగలనక, విశ్రాంతి లేకుండా, నిద్రాహారాలు మాని ఇన్ని సాధారణ డెలివరీలు చేయడం ఎలా సాధ్యమైందని ఆమెను అడగగా జిల్లా వైద్యాధికారి, మెడికల్ ఆఫీసర్లు ఎప్పటికప్పుడు మా వెన్నంటే ఉంటూ సూచనలు సలహాలు ఇస్తుంటారు కాబట్టి కచ్చితంగా సాధ్యపడుతుందని అన్నారు.

## శ్రీరాముని కృపతో సుఖశాంతులు కలగాలి

### 5వ డివిజన్ కార్పొరేటర్ నూకల సరిత రంగారావు

### జిల్లా ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు..

**కొత్తగూడెం, మార్చి26(నినాదం)**



శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు, 5వ డివిజన్ కార్పొరేటర్ నూకల సరిత ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "శ్రీరాముడు ధర్మానికి ప్రతీక. ఆయన చూపిన సత్యం, న్యాయం, కర్తవ్యపాలన మార్గం మనందరికీ ఆదర్శం. ప్రతి ఒక్కరూ ఆ విలువలను తమ జీవితంలో ఆచరించాలి" అని పేర్కొన్నారు. శ్రీరామనవమి పర్వదినం ప్రతి ఇంటిలో ఆనందం, ఆధ్యాత్మికతను నింపాలని ఆకాంక్షిస్తూ, "శ్రీరాముని ఆశీస్సులతో ప్రజలందరికీ ఆరోగ్యం, ఐశ్వర్యం, సుఖశాంతులు కలగాలి" అని కోరుకున్నారు. ఈ పవిత్ర దినాన్ని పురస్కరించుకుని దేవాలయాల్లో జరిగే ప్రత్యేక పూజల్లో పాల్గొని ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలని, సమాజంలో ప్రేమ, ఐక్యత, పరస్పర గౌరవం పెంపొందాలని పిలుపునిచ్చారు.

# బాధితులు అందరికీ భూదాన్ స్థలాలు కేటాయించాలి

**ఖమ్మం, మార్చి 26(నినాదం ):**

ఇల్లు కోల్పోయిన ప్రతి బాదితుడుకు అదే స్థలంలో స్థలాలు కేటాయించాలని భూదాన్ భూమి స్థలాల సాధన కమిటీ సభ్యులు అన్నారు. గురువారం ఖమ్మం నగర పరిధిలోని టిఎన్జీవోఎస్ హాలు నందు భూదాన భూమిలో ఇండ్లు కోల్పోయి పట్టాలు రాని బాధితులందరూ సమావేశమై ఇండ్లు వచ్చేంతవరకు పోరాటాన్ని కొనసాగించాలని 300 మంది బాధితులతో సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో భూదాన భూమి ఇండ్ల స్థలాల సాధన కమిటీ ముఖ్య సలహాదారు జి సత్యనారాయణ రెడ్డి గారు,



వరగాని కోటేశ్వరరావు గారు, బొల్లు వెంకట్ గారు, జంగం రామచంద్రయ్య గారు బాధితులను ఉద్దేశించి ప్రభుత్వం పట్టాలిచ్చి ఇండ్లు కట్టించేంతవరకు మన పోరాటాన్ని తీవ్రతరం చేసి అందరిని ఐక్యపరిచి ఈ పోరాటాన్ని ఇండ్లు సాధించేంత వరకు కొనసాగించాలనే ఉద్దేశంతో కార్యక్రమాన్ని రూపొందించుకోవడం జరిగింది . ఈ కార్యక్రమానికి ప్రజలు సంపూర్ణ సహకారాలతో పాటు పట్టుదలతో ఉన్నారు. ఈ సమస్యను సాధించుకోవడం కోసం ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఎన్ని సమస్యలు ఎదురైనా చివరి వరకు ఇదే ఐక్యతని శక్తివంతం చేసి సంఘటితపరిచి శక్తి వంచన లేకుండా కృషి చేద్దాం అని అందరూ ఏకాభిప్రాయంతో నిర్ణయించుకొని కార్యక్రమాన్ని రూపొందించుకోవడం జరిగింది.

# మార్కాపురం వద్ద ఘోర బస్సు ప్రమాదం

## టిప్పర్‌ను ఢీకొని మంటల్లో దగ్ధం... 13 మంది ప్రయాణికుల మృతి... పలువురికి తీవ్ర గాయాలు

**మార్కాపురం, మార్చి 26 (నినాదం):** మార్కాపురం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రాయవరం సమీపంలో పలకల క్వారీల వద్ద టిప్పర్‌ను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టింది. దీంతో బస్సుతో పాటు టిప్పర్‌లోనూ మంటలు చెలరేగాయి. ప్రమాదంలో బస్సులోని 13 మంది ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. వారి మృతదేహాలను వెలికితీశారు. మరో 28 మందికి గాయాలయ్యాయి. ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదంతో బస్సు, టిప్పర్ పూర్తిగా దగ్ధమయ్యాయి. బస్సును హరికృష్ణ ట్రావెల్స్‌కు చెందినదిగా గుర్తించారు. గురువారం తెల్లవారు జామున ఆరుగంటల సమయంలో ఈ ఘోరం జరిగింది. ఘటనాస్థలికి పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను మార్కాపురంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది. బస్సు తెలంగాణలోని జగిత్యాల నుంచి నెల్లూరు జిల్లా కనిగిరికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఘటన జరిగిన సమయంలో బస్సులో 41 మంది ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. వీరిలో బస్సు వెనుక భాగంలో ఉన్నవారు బయటకు రాలేక మృతి చెందినట్లు తెలుస్తోంది. ముందు భాగంలో ఉన్నవారు ప్రాణాలతో బయటపడ్డారు. మృతుల్లో కనిగిరి, వింజమూరు, ఉదయగిరి ప్రాంతాలకు చెందిన వారు ఉన్నట్లు సమాచారం. ఘటనాస్థలాన్ని మార్కాపురం జేసీ శ్రీనివాసులు, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పరిశీలించారు. మృతుల వివరాలు.. సీహెచ్ మనోజ్‌కుమార్ (18), వింజమూరు, సీహెచ్ సుజాత (45), వింజమూరు, సీహెచ్ మేఘన (19), వింజమూరు, టి. నరేంద్ర (25), నల్లగొండ్ల, టి. చందన (21), నల్లగొండ్ల, టి. చందు (6), నల్లగొండ్ల , కె. ప్రకాశ్ (17), అయ్యవారిపల్లె, కె.అయ్యన్న (18), (ఎర్రబొట్లపల్లె) వి. గురవయ్య (60), చింతగుంట్ల, కె.అబ్రహం (42), చోడవరం, పి.మహేంద్రరెడ్డి (17), చోడవరం రామచంద్ర ప్రవీణ్ (21), చోడవరం, ఎ.సౌజన్య (22), పెదారికట్ల ఉన్నారు. ఈ ప్రమాదంపై సీఎం చంద్రబాబు, ప్రధాని మోడీ, మంత్రులు తీవ్ర దిగ్భ్రాంతి



వ్యక్తం చేశారు. బస్సులోని పలువురు ప్రయాణికులు సజీవ దహనం కావడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. జిల్లా అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. తెలంగాణలోని నిర్మల్ నుంచి నెల్లూరుకు ఈ బస్సు వెళుతున్నట్లు అధికారులు తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలన్నారు. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని సీఎం ఆదేశించారు. బస్సు ప్రమాదంపై మంత్రులు నారా లోకేశ్, గొట్టిపాటి రవికుమార్, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, బీసీ జనార్దన్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని చెప్పారు.


**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్** BAJAJ FINANCE

నమోదిత కార్యాలయం: కేరాఫ్ బజాజ్ ఆటో లిమిటెడ్ కాంప్లెక్స్, ముంబయి, పూణె రోడ్, అకుర్డి, పూణె-411035
బ్రాంచ్ ఆఫీస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, నెం. 12 3 347 3వ అంతస్తు, వుడా లే-అవుట్ రింగ్ రోడ్ అనంతపూర్-515004

**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8 (1)తో చదువబడుతూ అనుబంధం-4 ప్రకారం)

ఇందుమూలంగా తెలియజేయడమేమనగా, **బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ (బిఎఫ్ఎల్)** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 3తో చదవబడే సెక్షన్ 13(12) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల లోపుగా సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద నోటీసులో తెలియజేయబడిన మొత్తమును తిరిగి చెల్లించవలసిందిగా క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలను కోరుతూ **రిజిస్టర్డ్ పోస్ట్ ("నోటీస్")** ద్వారా చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీస్ జారీ చేయడమైనది. సదరు రుణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులు రుణబకాయి తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8తో చదవబడే సదరు యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) కింద నాకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని క్రింద తెలిపిన ఆస్తిని దిగువ సంతకందారు **స్వాధీనము** చేసుకున్నారని రుణగ్రహీతలు/ తనఖాదారులు/ హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకమునకు హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినచో **బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారి ఛార్జీకి లోబడి క్రింద తెలిపిన మొత్తము మరియు అంగీకరించిన రేటు వంతున దానిపై తదుపరి వడ్డీ క్రింద పర్తించును.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవల్సిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణ ఖాతా నెం./ రుణగ్రహీత(లు), తనఖాదారు(లు) & హామీదారు(ల) పేరు | సెక్యూర్డ్ స్థిరాస్తి వివరణ | 13(2) నోటీసు తేది మరియు 13(2) క్రింద నోటీసులోని మొత్తము మరియు స్వాధీనతా తేది |
|---|---|---|
| **P567PBL12541968**<br>**1. భవానీ శారీస్, ప్రొప్రైటర్ ఎల్. సుబ్బరాయుడు,** నివాసం: డోర్ నెం డి నెం 5-1-6 ఫిఫిత్ రోడ్ అనంతపురం గ్రామం అనంతపురం మండలం అనంతపురం జిల్లా, ఏపీ-515004. సంప్రదించండి: 9494435508, ఇ-మెయిల్ ఐడి: lvivek650@gmail.com, **మరియు** నివాసం: ఎస్.నెం. 2156, ప్లాట్ నెం.308 పైకి, డి.నెం.లు 5-1-6, ప్రస్తుత వార్డ్ నెం. 5, Asst No. 1001017372, H.S.C.No. 3036868, అనంతపురం మున్సిపల్ ఏరియా లిమిట్స్, అనంతపురం జిల్లా. (ప్రాంతం పేరు: అనంతపురం మున్సిపాలిటీ, 515001.<br>**2. లక్కే నాగమ్మ భర్త లక్కే ఓబులేసు,** నివాసం: 5-1-42 5వ రోడ్డు అనంతపురం ఆంధ్రప్రదేశ్ 515001, సంప్రదించండి: 9494435508 ఇ-మెయిల్ ఐడి: lvivek650@gmail.com<br>**3. లక్కే సుబ్బరాయుడు తండ్రి లక్క ఓబులేసు,** నివాసం: 5 1 6 5వ రోడ్డు అనంతపురం ఆంధ్రప్రదేశ్ 515001, సంప్రదించండి: 9494435508 ఇ-మెయిల్ ఐడి: lvivek650@gmail.com | అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో డోర్ నెం. 5-1-6, ఇల్లు, పాత వార్డు నెం. 2, కొత్త వార్డు 2, ప్రస్తుత వార్డు నెం. 5, ప్లాట్ నెం. 308, అసెస్‌మెంట్ నెం. 1001017372, అనంతపూర్, రిజిస్ట్రేషన్ జిల్లా అనంతపూరం, సబ్ జిల్లా అనంతపురం, టౌన్, అనంతపూర్ మున్సిపల్ కార్పొరేషన్ వద్ద సర్వే నెం. 2156లోని 72.6 చ.గ.ల విస్తీర్ణపు ఆస్తి యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** అదే ప్లాటులో సరళ యొక్క ఇంటి డోర్ నెం. 5-1-7, **పడమర:** తండ నాయక్ ఇంటి డోర్ నెం. 5-1-5, **ఉత్తరం:** ఎస్. ఉలిగన్న ప్లాటు, **దక్షిణం:** 72.6 చ.గ.ల సైట్ విస్తీర్ణపు పై సదరు సరిహద్దులలోని రోడ్డు మరియు అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో ఇల్లు. | 12.01.2026<br>రూ. 20,90,551/- (రూపాయలు ఇరవై లక్షల తొంభై వేల ఐదు వందల యాభై ఒకటి మాత్రమే)<br>స్వాధీనతా తేది 21.03.2026 |

తేది: 26.03.2026
ప్రదేశం: ఆంధ్రప్రదేశ్

సం/- అధీకృత అధికారి,
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్


## మార్కాపురం ప్రమాదంపై ప్రధాని దిగ్భ్రాంతి

### బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటన
### మృతుల కుటుంబాలకు 2లక్షలు, క్షతగాత్రులకు 5వేల పరిహారం

**న్యూఢిల్లీ, మార్చి 26 (నినాదం):** ఆంధ్రప్రదేశ్‌లోని మార్కాపురం సమీపంలో జరిగిన ప్రమాదం అత్యంత విషాదకరమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఈ క్లిష్ట సమయంలో బాధిత ప్రజలు, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని చెప్పారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని, ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50,000 ఎక్స్ గ్రేషియా పీఎం ఎనఆరఎఫ్ నుంచి అందిస్తామని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. ఈ మేరకు పీఎంఓ కార్యాలయం ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. ప్రాథమిక సమాచారం ప్రకారం, ప్రకాశం జిల్లాలోని మార్కాపురం మండలం రాయవరం సమీపంలో ప్రయాణికులతో వెళ్తున్న ఒక ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును టిప్పర్ ఢీకొన్న ఘటనలో బస్సులోని పలువురు ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. ఈ దుర్ఘటనలో పలువురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న వెంటనే స్థానిక పోలీసులు, సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. గాయపడిన వారిని వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం జిల్లా కేంద్రానికి తరలించే ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ ప్రమాదంపై స్పందిస్తూ, బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించింది. జిల్లా కలెక్టర్, ఎస్పీ స్వయంగా పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

## పంటపొలాల్లోనే ఏనుగుల తిష్ట

### ఆందోళనలో రైతులు

**చిత్తూరు, మార్చి26 (నినాదం)**

చంద్రగిరి మండలం, ఎగువ కూచివారిపల్లె పంట పొలాల్లో పగలు కూడా ఏనుగులు తిష్ట వేస్తున్నాయి. దీంతో రైతులు విలవిలలాడి పోతున్నారు. కొన్ని రోజులుగా ఏనుగుల మంద గ్రామంలోని పంట పొలాలపై పడి బీభత్సం సృష్టిస్తోంది. సాధారణంగా రాత్రి వేళల్లో వచ్చే ఏనుగులు, ఇప్పుడు ఏకంగా పట్టపగలే పొలాల్లో తిష్టవేస్తుండటంతో రైతులు ప్రాణభయంతో వణికిపోతున్నారు. బుధవారం ఎగువ కూచువారి పల్లె రైతుల పొలాల్లో ఏనుగులు మామిడి తోటలు, ఇతర పంటలను తొక్కి వేయడమే కాకుండా, చెట్ల కొమ్మలను విరిచివేసి భారీ నష్టాన్ని కలిగించాయి. సాగునీటి పైపులను, మోటార్లను సైతం ధ్వంసం చేస్తున్నాయి. అటవీ శాఖ అధికారులు తక్షణమే స్పందించి ఏనుగులను అడవిలోకి మళ్లించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. పంట నష్టపోయిన తమకు ప్రభుత్వం నుంచి పరిహారం అందేలా న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

## మార్కాపురం మృతులకు కేబినేట్ సంతాపం

### మృతుల కుటుంబాలకు 5 లక్షల చొప్పున పరిహారం.. క్షతగాత్రులకు 2 లక్షల పరిహారం ఇవ్వాలని నిర్ణయం

**అమరావతి, మార్చి26 (నినాదం):** ప్రకాశం జిల్లా మార్కాపురంలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై ఏపీ కేబినెట్ భేటీలో చర్చించారు. మృతుల కుటుంబాలకు మంత్రివర్గం ప్రగాఢ సంతాపం తెలిపింది. ఈ సందర్భంగా బస్సు ప్రమాద బాధితులకు ఏపీ ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు, గాయపడిన వారికి రూ.2 లక్షల చొప్పున పరిహారం ప్రకటించింది. క్షతగాత్రులకు అందుతున్న వైద్య సేవలను పర్యవేక్షించాలని మంత్రులు, అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. బస్సు ప్రమాద



ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మార్కాపురం మండలం రాయవరం సమీపంలో గురువారం తెల్లవారుజామున జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో 14 మంది సజీవ దహనం అయ్యారు. ప్రైవేటు బస్సు, టిప్పర్ ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ప్రమాద సమయంలో బస్సులో 35 మంది ప్రయాణికులు ఉన్నారు. వీరిలో 14 మంది చనిపోగా.. 21 మంది తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రులకు తరలించారు. అయితే మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది.





## మద్యం సేవించి వాహనాలు నడపకండి


### మోర్తాడ్ మండల ఎస్సై. బి రాము వెల్లడి

**ఆర్మూర్, మార్చి 26 ( నినాదం):**

వాహనదారులు, వాహన యజమానులు, ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులు, డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, భారీ జరిమానాలకు గురికా వద్దని నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండల ఎస్సై. బి రాము. గురువారం రోజున విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాన్ని పోలీసులు నిర్వహించినప్పుడు మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిని ఆర్మూర్ కోర్టులో హాజరు పరచగా మేజిస్ట్రేట్ ఒక్కొక్కరికి పదివేల చొప్పున మొత్తం 50 వేల జరిమానాలు విధించడం జరిగిందని ఎస్సై తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు పాటించి వాహనాలు మద్యం సేవించి నడపవద్దని, లైసెన్స్, ఇన్సూరెన్స్, హెల్మెట్ కలిగి ఉండి, అతి స్పీడ్ గా వెళ్లకుండా, నెమ్మదిగా వాహనాలు నడుపుతూ జరిమానాల బారిన గురికాకుండా, తమ కుటుంబాలకు నష్టం వాటిల్లకుండా, వాహనదారులు ప్రభుత్వ ట్రాఫిక్ నిబంధనలను పాటించి క్షేమంగా ఇంటికి చేరుకోవాలని ఎస్సై సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, తదితరులు, పాల్గొన్నారు.

## సినిమా దర్శకుడు శ్రీను వైట్లకు కుచ్చుటోపీ

**వికారాబాద్, మార్చి 26(నినాదం)**



రియల్ భూమ్ లో మోసాలు చోటు చేసుకోవడం రివాజు. ఈ నేపథ్యంలో లోనే ఒకటికి పదిసార్లు భూమి కొనుగోలు దారులు అన్ని విధాల రూఢి చేసుకుని ముందుకు సాగుతారు. అయితే కొన్ని సార్లు అన్ని తెలిసిన వారుకూడా మోసపోతుంటారు. సినిమా దర్శకుడు శ్రీను వైట్ల కూడా మోసపోయి పోలీసులను ఆశ్రహించిన ఘటన వికారాబాద్ జిల్లాలో చోటుచేసుకుంది. ప్రాథమిక సమాచారం మేరకు జిల్లా పరిధిలోని దాదాపు ఏడు కోట్ల రూపాయల విలువ చేసే భూమిని స్థానిక మధ్యవర్తుల ద్వారా దర్శకుడు కొనుగోలు చేశారని అందుకు ముందుగా కోటి రూపాయల వరకు చెల్లించారు. అయితే దర్శకుడు కొనుగోలు చేసిన భూమి మధ్యవర్తులు సూచించిన వ్యక్తి భూమి కాదని ఇతరుల భూమిగా న్యాయస్థానం తీర్పు ఇవ్వడంతో కంగు తిన్న దర్శకుడు సీ సీ ఎస్ పోలీసులను ఆశ్రయించినట్లు తెలిసింది.

## పన్నులు చెల్లించడంలో ఆత్మకూరు మున్సిపాలిటీ ప్రజలు సహకరించాలి

### మునిసిపల్ కమిషనర్ చికినే శశిధర్

**అమరచింత, మార్చి 26, (నినాదం):**

పన్నులు సకాలంలో చెల్లించడంలో ఆత్మకూరు మున్సిపాలిటీ ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని మునిసిపల్ కమిషనర్ చికినే శశిధర్ కోరారు మున్సిపల్ కమిషనర్ చికెనే శశిధర్ కోరారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఆత్మకూరు మున్సిపాలిటీలో మొత్తం బకాయి రెండు కోట్ల 26 లక్షల ఉందన్నారు ఇప్పటికీ ఒక కోటి రెండు లక్షల మాత్రమే వసూలు అయినట్లు ఆయన పేర్కొన్నారు. మొత్తం బకాయి ఒక్కొక్కటి 23 లక్షలు ఉందని ఆయన తెలిపారు. 45 శాతం పన్నులు వసూలు అయినట్లు చెప్పారు. ఇప్పటికే కొంతమందికి మంచినీటి కొళాయిలు మునిసిపల్ సేవలు నిలిపివేసినట్లు ఆయన తెలిపారు. అప్పటికి కట్టకపోతే మునిసిపల్ చట్టం ప్రకారం ఆస్తులు జప్తు చేసుకొని పనులు రికవరీ చేసుకుంటామని కమిషనర్ అన్నారు. కానాపురం ఒకటో వార్డు సాయిబాబా టెంపుల్ నుండి ఆక్రమిత డబ్బాలను తొలగించి అక్కడ రోడ్డు విస్తరణ పనులు చేపడతామన్నారు. మునిసిపాలిటీకి మంజూరైన 15 కోట్ల రూపాయల లో ఈ పనులు చేపడతామన్నారు. ప్రజలు సకాలంలో స్పందించి పనులు చెల్లించాలని ఆయన కోరారు.

# ఎపి కేబినేట్ కీలక నిర్ణయాలు

## రాష్ట్ర రాజధానిగా అమరావతిని కొనసాగిస్తూ తీర్మానం

### కొత్త రాజధాని స్థానంలో అమరావతి పేరును చేర్చాలని నిర్ణయం.. 96 జూనియర్, సీనియర్ సివిల్ జడ్జిల కోర్టుల ఏర్పాటు

### వడ్డెర సంఘాలకు ప్రాధాన్యక్రమంలో ఖనిజ లీజులు.. ఆస్తి పన్ను బకాయిలపై వడ్డీ మాఫీ

**అమరావతి, మార్చి 26 (నినాదం):** రాజధాని అమరావతి అంశంపై ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసింది. రాష్ట్ర రాజధానిగా అమరావతిని కొనసాగిస్తూ, దానికి పూర్తిస్థాయిలో చట్టబద్ధత కల్పించేలా మంత్రివర్గం కీలక తీర్మానం చేసింది. గత కొంతకాలంగా సాగుతున్న న్యాయ, పరిపాలన పరమైన చిక్కులను తొలగించి, అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేసే దిశగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముగిసింది. ఈ భేటీలో రాష్ట్ర అభివృద్ధి, పాలనపరమైన అంశాలపై చర్చించి పలు కీలక నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఏపీ పునర్విభజన చట్టం 2014లోని సెక్షన్`5ను సవరించాల్సిందిగా మంత్రివర్గం తీర్మానం చేసింది. కొత్త రాజధాని స్థానంలో అమరావతి పేరును చేర్చాలని ప్రభుత్వం భావిస్తోంది. అంతేకాకుండా నీరుకొండలో ఎసఆరఎం వర్సిటీ, 60 మీటర్ల ఎత్తు వరకు అకడమిక్ భవనాల నిర్మాణానికి క్యాబినెట్ అనుమతి ఇచ్చింది. అలాగే రాష్ట్రంలో 96 జూనియర్, సీనియర్ సివిల్ జడ్జిల కోర్టుల ఏర్పాటుకు ఆమోదం ఇచ్చింది. వడ్డెర సంఘాలకు ప్రాధాన్యక్రమంలో ఖనిజ లీజుల కేటాయింపులపై చర్చించారు. ఖనిజ లీజుల కేటాయింపులో ప్రీమియం, సీనరేజ్ ఫీజుల్లో 50శాతం రాయితీ ఇవ్వనున్నారు. కుప్పం బాలికల పాఠశాలలో పీఈటీ, నర్సు, రికార్డు అసిస్టెంట్ పోస్టుల మంజూరుకు ఆమోదం



ఇచ్చింది. 2025- 2026 ఆర్థిక సంవత్సరానికి ఆస్తి పన్ను బకాయిలపై వడ్డీ మాఫీ చేసింది. జలవనరుల శాఖలో వివిధ ప్రాజెక్టుల ఆధునికీకరణ, మరమ్మతులకు పరిపాలన అనుమతులు ఇచ్చారు. వివిధ సంస్థలకు భూ కేటాయింపులపై రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకున్నది. ఎలక్ట్రిక్ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని మంత్రి వర్గం నిర్ణయించింది. కొత్త రాజధానిగా సీఆర్డీఏ చట్టం పరిధిలోని అమరావతి పేరు చేర్చాలని క్యాబినెట్ తీర్మానించింది. 28న అసెంబ్లీలో 4 గంటలపాటు చర్చించి తీర్మానించాలని నిర్ణయించింది. రాజధాని చరిత్రను ప్రజలకు తెలియ జేయాలని సీఎం చంద్రబాబు క్యాబినెట్‌కు సూచించారు. క్యాబినెట్ సమావేశంలో భాగంగా విద్యుత్ వ్యవస్థపై ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఏప్రిల్ 5 నుంచి 14 లోపు ప్రతి నియోజకవర్గంలో 2 వేల చొప్పున సూర్యఘర్ కనెక్షన్లు ఇవ్వాలని నిర్ణయించారు. పీఎం కుసుమ్ ద్వారా పవర్ లాస్‌లు తగ్గించేలా చూడాలని దిశానిర్దేశర చేశారు. బ్యాటరీ స్టోరేజ్ వ్యవస్థల్ని 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ల వద్ద ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సాంకేతికత అందిపుచ్చుకుంటూ సంస్కరణలు తీసుకొస్తూ విద్యుత్‌శాఖ ముందుకెళ్లాలని సూచించారు. ఆదాయంలో 99శాతం జీతాలకే సరిపోతోంది. కేంద్ర సాయం అప్పులు, వడ్డీలు కట్టేందుకే సరిపోతోంది. క్లిష్టపరిస్థితు ల్లోనూ సంక్షేమం అందిస్తూ అభివృద్ధి దిశగా నడిపిస్తున్నాం. కేంద్ర పథకాలను ఎక్కువగా మనం ఉపయోగించుకుంటున్నాం. ఈ పార్లమెంట్ భేటీలోనే రాజధానిగా అమరావతి చట్టబద్ధత సవరణ బిల్లు పెడతారు' అని సీఎం చంద్రబాబు అన్నారు.

## ఎర్రచందనం అక్రమ రవాణా కేసు

### వైసిపి నేతకు జైలు శిక్ష విధించిన కోర్టు

**చిత్తూరు, మార్చి 26 (నినాదం):** శేషాచలం అడవుల నుంచి ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన వైసీపీ నాయకుడికి తిరుపతి ఆరఎసఎస ఏడీజే కోర్టు జైలుశిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది. ఎర్రావారిపాలెం మండలం యనమలవారిపల్లెకు చెందిన ఉటుకూరి చెంగల్‌రెడ్డి, తిమ్మసముద్రానికి చెందిన వెంకట్‌రెడ్డి 2015వ సంవత్సరంలో శేషాచలం అడవుల నుంచి ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడ్డారు. వీరిపై భాకరాపేట స్టేషన్‌లో కేసు నమోదయ్యింది. చెంగల్‌రెడ్డిపై నేరం రుజువు కావడంతో తిరుపతి ఆరఎసఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి నరసింహమూర్తి రెండేళ్ళ జైలు శిక్ష, రూ.20 వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ఇబిస2.తూణజరిమానా చెల్లించకపోతే మరో మూడు నెలలు జైలు శిక్ష అనుభవించాల్సివుంటుందన్నారు. ఈ కీలకమైన కేసు విచారణ, పర్యవేక్షణ, కోర్టు లైజనింగ్‌లో కృషి చేసిన డీఎస్పీ ప్రసాద్, స్పెషల్ ప్రాసిక్యూటర్ అమరనారాయణ, అప్పటి ఎసఐ నెట్టి కంఠయ్య, ప్రస్తుత సీఐ సత్యనారాయణ, ఎసఐ కృష్ణయ్య, కోర్టు లైజనింగ్ హెడ్ కానిస్టేబుల్ హరినాథ్, కోర్టు హెడ్ కానిస్టేబుల్ నరసింహులును ఎస్పీ సుబ్బరాయుడు అభినందించారు. శిక్ష పడిన చెంగల్‌రెడ్డి భార్య రెడ్డమ్మ ప్రస్తుతం ఎర్రావారిపాలెం ఇన్‌చార్జ్ ఎంపీపీగా వుండగా చెంగల్‌రెడ్డి గతంలో మండల వైసీపీ అధ్యక్షుడిగా పనిచేశారు. ఈయనపై పలు ఎర్రచందనం అక్రమ కేసులు నమోదయ్యాయి.



## ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో అవగాహన కల్పించిన చైర్‌పర్సన్ అనన్య

**వికారాబాద్, మార్చి 26(నినాదం ):**

ప్రజాపాలన 99రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా కేంద్రంలో మున్సిపల్ చైపర్సన్ అనన్య తదితరులు వికారాబాద్ 30 వ వార్డులో నిర్వహించిన తడి చెత్త పొడి చెత్త అవగాహన కార్యక్రమంలో పాల్గొని వార్డు ప్రజలకు తడి పొడి చెత్త పై అవగాహన కల్పిచారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ వార్డు ప్రజలు చెత్తను వీధుల్లో వేయకూడదని చెత్త సేకరణ వాహనాలకు అందించాలని, పరిసర ప్రాంతాలను ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. తడి చెత్త పొడి చెత్తను వేరువేరు డబ్బాలలో వేసి వర్మి కంపోస్ట్ గా మార్చుకుంటే మొక్కలకుఎరువుగా ఉపయోగ పడుతుందని అన్నారు. అనంతరం వార్డులో పర్యటించి వార్డు సమస్యలను తెలుసుకున్నారు. నిరుపయోగంగా ఉండి శిథిలావస్థకు చేరుకున్న ఇళ్లను తొలగించుకోవాలని యజమానులకు సూచించారు. వార్డులో వున్న సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అర్థ సుధాకర్ రెడ్డి గారు, వార్డు కౌన్సిలర్ విజయలక్ష్మి నాగరాజు గారు, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహరెడ్డి గారు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల సమగ్ర అభివృద్ధి మా లక్ష్యం

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి







### మెదక్ ఎంపీ రఘునందన్ రావుతో కలిసి గుమ్మడిదల మండలంలో ఎన్ఆర్ఇజిఎస్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**పటాన్చెరు /గుమ్మడిదల/ మార్చి 26/(నినాదం)**

గ్రామాల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రణాళికలు రూపొందిస్తూ.. నిధులు కేటాయిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బుధవారం గుమ్మడిదల మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి, రామిరెడ్డిబావి, కానుకుంట గ్రామాలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన వివిధ అభివృద్ధి పనులకు మెదక్ ఎంపీ రఘునందన్ రావుతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత అందిస్తున్నామని తెలిపారు. గ్రామాలలో అంతర్గత రహదారులతో పాటు గ్రామాల మధ్య అనుసంధాన రోడ్లను నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అందించే నిధులతో పాటు పరిశ్రమల భాగస్వామ్యంతో సిఎస్ఆర్ నిధులు సైతం అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగిస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమాదేవి, పంచాయతీరాజ్ డిఈ సురేష్, గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు, సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, విజయ్ భాస్కర్ రెడ్డి, బాల్ రెడ్డి, షేక్ హుస్సేన్ పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై సీసీఎస్ పోలీసుల మెరుపు దాడి

**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 26 (నినాదం)**

నిజామాబాద్ నగరంలోని పాత ఎక్సైజ్ కార్యాలయంలో గుట్టుచప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న వారిపై గురువారం సాయంత్రం సీసీఎస్ టీం, 3వ టౌన్ ఎస్సై హరిబాబు ఆధ్వర్యంలో దాడి నిర్వహించారు. నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య ఆదేశాల మేరకు, ఏసీపీ మస్తాన్ వలీ ఆధ్వర్యంలో సీసీఎస్ సిబ్బంది నగరంలోని 3వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రైతు బజార్ ఎదుట ఓల్డ్ ఎక్సైజ్ ఆఫీసులో పేకాట స్థావరం పై దాడి చేసింది. ఈ దాడిలో జూదం అడుతున్న ఏడుగురిని, 7 సెల్ ఫోన్ లను, రూ.11,140 నగదును స్వాధీనం చేసుకున్నారు. తదుపరి చర్య నిమిత్తం త్రీ టౌన్ పోలీసులకు అప్పగించారు.



# ట్రంప్ మూర్ఖానికి ప్రపంచదేశాలు మూల్యం !

సంపాదకీయం

అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు ఈ సంవత్సరపు అతిపెద్ద విలన్లుగా ప్రపంచంలో అవతరించారు. తమ యుద్ద దాహానికి ప్రపంచాన్ని బలి తీసుకున్నారు. ఆయుధ సంపత్తి ఉందికదా అని ఇరాన్‌పై విచ్చలవిగిగా జరిపిన బాంబు దాడిలో ఇప్పటికే ఇరాన్ బాగా దెబ్బతింది. ఇరాన్ దాడుల్లో గల్ఫ్ దేశాలు కూడా దెబ్బిన్నాయి. ఈ క్రమంలో ఏం సాధించారో ట్రంప్ ప్రపంచానికి చెప్పాలి. గతంలో ఇరాక్‌లో ఇలాంటి దడి చేసి సద్దాం హెస్సేన్‌ను ఉరేశారు. ఇక్కడ ఖమేనీని చంపేశారు. వీరి యుద్దాలు ప్రపంచానికి సంకటంగా మారాయి. ట్రంప్ తీరుతో ప్రపంచం కొరివితో తలగోక్కున్న ట్లుగా తయారయ్యింది. ఇరాన్‌ను లొంగదీసుకుంటానని ప్రగల్భాలు పలికిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. క్రమంగా వెనక్కి జారుకున్నారు. చర్చలు జరుగుతు న్నాయని, ఐదు రోజులపాటు యుద్దానికి విరామం ఇస్తున్నామని ప్రకటించారు. అయితే, ఇరాన్ మాత్రం.. యుద్ధం మొదలైనప్పటి నుంచీ ఇప్పటి వరకూ.. తమకూ అమెరికాకు మధ్య ఎటువంటి చర్చలు జరగలేదని, తాము చర్చలకు సిద్ధంగా లేమని స్పష్టం చేసింది.మీరు దాడులు మొదలు పెట్టి మీరే షరతులు పెడతారా అని నిలదీ సింది. మేమూ షరతలు పెడతామని చెప్పింది. మొత్తం మీ ద, ట్రంప్ మాటలకు విశ్వసనీయత లేద ని, రోజుకో మాట మాట్లాడటమే ఆయన తీరని మరోసారి రుజువైంది. ఏదేమైనా.. ట్రంప్ వెనక్కి తగ్గటం మాత్రం కాదనలేని వాస్తవం. ట్రంప్ తీరుపై స్వదేశంలోనూ తీవ్ర వ్యతిరేకత వస్తోంది. ఇజ్రాయిల్ కోల్పోయిందేమీ లేదు క ఆనీ, అమెరికా భారీగా నష్టాన్ని మూటగట్టుకుంది. ఓ రకంగా చెప్పాలంటే యుద్ధంలో ఇరాన్ గెలిచిందనే చెప్పాలి. ఇరాన్మీద కయ్యానికి కాలు దువ్వినప్పుడు అమెరికా`ఇజ్రాయెల్ లకు ఓ స్పష్టమైన లక్ష్యం లేదు. ఖమేనీ సారథ్యంలోని ప్రభుత్వాన్ని పడగొడతా మని ఒకసారి, ఇరాన్ అణ్వాయుధాలను తయారు చేయకుండా చూడటం అని మరోసారి, ఇరాన్ నుంచి అమెరికాకు ముప్పు పొంచి ఉందని, ఆ దేశాన్ని లొంగదీసుకుంటామని ఇంకోసారి.. ఇలా పూటకో మాట చెప్పారు ట్రంప్. మరోవైపు, తమ మీద రుద్దిన ఈ యుద్ధాన్ని ఎదుర్కొని తమ దేశ సమగ్రతను కాపాడుకునే ఏకైక, స్పష్టమైన లక్ష్యంతో ఇరాన్ యుద్ధంలోకి దిగింది. అంతులేని యుద్ధాలకు ముగింపు పలుకుతానని, అమెరికాను మళ్లీ గొప్ప దేశంగా మారుస్తానంటూ రెండోసారి అధికారంలోకి వచ్చిన ట్రంప్.. అమెరికాకు ఏ విధంగానూ అవసరం లేని యుద్ధం చేస్తున్నారన్న భావన అమెరికన్లలో వ్యాపించింది. తాము కట్టిన పన్నుల్ని నెతన్యాహూ కోసం ఎందుకు ఖర్చు చేస్తు న్నారని వారు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు, అమెరికాలో పెట్రోల్, డీజిల్ ధరలు ఇటీవలి కాలంలో ఎన్నడూ లేనంత పెరిగాయి. స్థిరచిత్తం లేని ట్రంప్ మాటలతో, చేతలతో అమెరికా అధ్యక్ష పదవి ఓ జోకులాగా తయారైంది. స్వయంగా ట్రంప్ మద్దతుదారులు కూడా ఈ యుద్దాన్ని సమర్థించటం లేదు. సర్వేల్లో ట్రంప్ ప్రజాదరణ రోజురోజుకీ దిగజారు తోంది. మరోవైపు, ఈ ఏడాది చివర్లో అమెరికా ప్రతినిధుల సభకు ఎన్నికలు జరగను న్నాయి. అధికారపక్షమైన రిపబ్లికన్ పార్టీకి పరిస్థితులు ఏమాత్రం సానుకూలంగా లేవన్న సంకేతాలు వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలోనే, తాజాగా వెనక్కి తగ్గారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వెనెజువెలాలో అధ్యక్షుడు మదురో అధికారిక నివాసంపై దాడి చేసి రాత్రికి రాత్రి కిడ్నాప్ చేసి అమెరికాకు తీసుకొచ్చిన ట్రంప్.. ఇరాన్మీద కూడా అదే ఎ□`లాన్ అమలు చేయాలని భావించారు. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ రాజధాని టెహ్రాన్‌లో సైనిక, పౌర ఉన్నతాధికారులతో సమావేశమైన తరుణంలో వారి మీద అమెరికా, ఇజ్రాయెల్ అకస్మాత్తుగా బాంబులు కురిపించాయి. వారిని హత్య చేసి యుద్ధం ప్రారంభించాయి. ఖమేనీ హత్య తర్వాత.. అప్పటి వరకూ ఉన్న అంతర్గత విభేదాలు, ప్రభుత్వం మీద ఉన్న అసమ్మతిని కూడా పక్కనపెట్టి.. దేశ పరిరక్షణకు యావత్ ఇరాన్ ఒక్కటైంది. ఆ దేశంలోని ప్రతీ పట్టణంలో.. ఓవైపు క్షిపణులు, బాంబులు పడుతున్నా కూడా బెదరకుండా.. రోడ్ల మీదికి పెద్ద సంఖ్యలో వచ్చి ప్రభుత్వానికి మద్దతు ప్రకటిస్తూ ర్యాలీలు జరిపారు. ఇప్పటికీ ఇవి కొనసాగుతున్నాయి. ఇరాన్ బలాబలాలేమిటి అన్నది సమగ్రంగా సమీక్షించకుండానే ట్రంప్ ఈ యుద్ధంలోకి దిగారు. అమెరికా సైన్యాధికారులతో సంప్రదించలేదు. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు నేత□త్వంలోని శక్తిమంతమైన యూదు లాబీ మాటలువిని ట్రంప్ యుద్ధం నిర్ణయం తీసుకున్నారని స్వయంగా అమెరికా ఉగ్రవాద నిరోధక విభాగం డైరెక్టర్ జో కెంట్ వెల్లడించి నిరసనగా పదవికి రాజీనామా చేశారు. గల్ఫ్ మొత్తానికి యుద్ధాన్ని విస్తరిస్తుందని ట్రంప్, నెతన్యాహు ఊహించి ఉండరు. ఇక హార్ముజ్ జలసంధిని అడ్డుకో వటం ద్వారా ఇరాన్ తన వద్ద ఉన్న బ్రహ్మా□స్త్రాన్ని ప్రయోగించింది. దీంతో యుద్ధం ప్రభావం యావత్ ప్రపంచం వి ద పడింది. దీనికి ట్రంప్ దూకుడే కారణం. ప్రపంచం యావత్తూ గ్యాస్, ఇంధనాల కొరతతో అల్లుడుతోంది. ఆయా దేవాల ఆర్థిక స్థితి దారుణంగా పడిపోయింది. ఇప్పట్లో ఈ నష్టాల నుంచి కోలుకోవడం ఎవరికైనా కష్టమే.

# డిజిటల్ ఇండియాగా.. ఈ గవర్నెన్స్

**ఈ గవర్నెన్స్ అంటే ఆంగ్లంలో ఎల క్ట్రానిక్ గవర్నెన్స్. దీన్ని ఎలక్ట్రానిక్ పాలన అని కూడా వ్యవహరిస్తారు. దీన్ని కాగిత రహిత పాలన పేపర్ లెస్ గవర్నెన్స్ అని కూడా పిలుస్తారు. దీన్ని అనుసరించి సమాచార సాంకేతిక పరిజ్ఞానం వినియోగం ఆధారంగా ప్రభుత్వం విధులు నిర్వహిస్తుంది. దీని వల్ల సేవలలో సమర్థత కార్య సాధకత పెరుగుతుంది. దీనిలో భాగంగా ఇంటర్నెట్ ఇతర ఆధారిత సమాచార సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా ఉపయోగిస్తారు.**

భారత్ లో ఈ గవర్నెన్స్: ఎలక్ట్రానిక్ పాలన పారద ర్శకతను కార్యకలాపాల జవాబుదారితనాన్ని పెంపొందిస్తుంది. భారతదేశంలోని చత్తీస్గఢ్ రాష్ట్రంలో దీనిని అమలు చేస్తున్నారు. ఈ కాగితపు రహిత పాలన సాధన లక్ష్యంతో దీనిని అమలు చేస్తున్నారు. భారత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం పేర్కొన్నట్లు భారతదేశ పాలన సందర్భంలో ఎలక్ట్రానిక్ పాలన ఈ గవర్నెన్స్ అంటే ఒక పారద ర్శకత సత్వర ఎలక్ట్రానిక్ పాలన అవధులు లేని భద్ర మైన విశ్వసనీయ సమాచార ప్రవాహాన్ని శాఖంతర అడ్డంకులను అధిగమించి అందుబాటు లోకి తెస్తూ పౌరులకు న్యాయబద్ధమైన పక్షపాతం లేని సేవలను అందించడమేనని తెలిపారు. ప్రస్తుతం భారతదేశంలో జాతీయ ఎలక్ట్రానిక్ పాలన ప్రణాళిక (నేషనల్ ఈ గవర్నెన్స్ ప్లాన్ ఎనీ జిపి) అమలులో ఉంది.

భారత్ లో ఈ గవర్నెన్స్ నమూనాలు: 1.ప్రభుత్వం నుండి పౌరులకు ఈ నమూనా ఆధారంగా ప్రభు త్వానికి పౌరులకు మధ్య కార్యాచరణ సంబంధాన్ని కల్పించి విస్తృత స్థాయిలో సేవలు అందించడం జరుగుతుంది. ఇది సాధారణ ప్రజానీకానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. 2. ప్రభుత్వం నుండి వ్యాపార రంగానికి పౌర రంగాన్ని పెంపొం దించుకోవడానికి ప్రభుత్వం సంపాదన లాగా పని చేస్తుంది. లైసెన్స్ జారీ చేసి రెవెన్యూ వసూలు చేస్తుంది. అంతే కాకుండా వర్తక వాణిజ్యాలకు పర్యాటక రంగానికి పెట్టుబడులకు సదుపాయాలు కల్పిస్తుంది.3. ప్రభుత్వం నుండి ప్రభుత్వానికి ప్రభుత్వ సేవలను అందించడంలో సమాచార సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగించుకోవడం జరుగుతుంది. స్వేచ్ఛ సమాచార ప్రవాహం సమాం తరంగా నిలువుగా అందుబాటులోకి ఉండడం గమనిస్తాం దీనితో జాతీయ రాష్ట్ర స్థానిక ప్రభుత్వాల నిర్వహణ సులువు అవుతుంది.4. ప్రభుత్వం నుండి ఉద్యోగులకు ఈ నమూనా కింద ప్రభుత్వం ఉద్యోగుల సమాచార సాంకేతిక పరిజ్ఞాన సాధనలతో నిరంతరం స్థిరంగా ఒకరు ఒకరు సంప్ర దించుకొని కార్యాచరణ జరుపుకోవడానికి అవకాశం ఉంది.

ఈ గవర్నెన్స్ సుగుణాలు: ఎలక్ట్రానిక్ పాలన పద్ధతిలో పౌరునికి సమాచారం అందించే సంప్రదించే అవకాశం ఉంటుంది. పాలన ప్రక్రియ సంస్కరించవచ్చు సమాచారం అందుబాటులో ఉంటుంది పౌరులకు గుణాత్మక సేవలు పెంపొం దించవచ్చు సరదాగా నియమాలుగా కార్యసాలకు జవాబు దారి తనం పారదర్శకత ఎక్కువ మంది పౌరులకు గుణాత్మ సేవలకు అవకాశం ఉంటుంది.

లోపాలు: ఈ పాలనలో కొన్ని లోపాలు ఉన్నాయి. అవి నిర్వహణ నిర్వర్తన ధ్యేయాలు అధికమవు తాయి. సమీకృత సేవలు లేకపోవడం ప్రధానలో పంగా గుర్తించవచ్చు. మౌలిక సదుపాయాల లేమి బలహీనమైన అన్యాయ ప్రక్రియ నిస్సారమైన శాస నాలతో న్యాయపర చట్టపర పరిపాలనాపరమైన పోలీస్ సంస్థల అవసరం నిరంతరం కలుగుతూ ఉంటుంది. పౌరుల అవసరాలను అవగాహన చేసు కోవడం కష్టతరం భాషా పరమైన అవరోధాలు ఉన్నాయి. ప్రజాభిప్త నిర్వహణ వ్యవస్థ కష్ట సాధ్యం. ప్రజా నిర్ణయా కారణం లో పౌర సమాజ భాగస్వా మ్యాన్ని నిర్వహించవచ్చు.

భారత్ లో ఈ గవర్నెన్స్ ఒక సమీక్ష: భారత ప్రభుత్వం దేశంలోని వివిధ వర్గాల ప్రజలకు పార



దర్శకమైన పాలనను అందించడానికి నిబద్ధతతో పనిచేస్తుంది. ఎలక్ట్రానిక్ పాలన సుపరిపాలన సమకూర్చి పరిపాలనలో సంస్కరణలు రావడానికి సహాయం చేస్తుంది. ఈ పాలనలో పారదర్శకతను ప్రజల భాగస్వామ్యానికి దారితీసి ప్రజాస్వామ్య సమాజాన్ని పెంపొందిస్తుంది. అందువల్లనే ఇవి పౌరుని కేంద్ర పాలన గా ప్రఖ్యాతిగాంచింది. ఈ క్రమంలోనే మరో ప్రయత్నం డిజిటల్ ఇండియా పేరుతో పేరుగాంచింది. ఇవి రాత పనిని తగ్గించి కాగితపు రహిత పరీక్షంగా పనిచేస్తుంది. సమీప భవిష్యత్తులో గ్రామీణ ప్రాంతాలన్నీ అనుసంధానిం చడానికి ఇది వీలు కల్పిస్తుంది. ఈ గవర్నెన్స్ పాలన దిశగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కొన్ని ప్రత్యా మ్నాయాలు కూడా ఇందులో ముఖ్యమైనవి. తెలంగాణలో ఈ గవర్నెన్స్: ఈ గవర్నెన్స్ పాలన దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కొన్ని ప్రయత్నాలను తెలుసుకుందాం. పౌర అనుకూల రవాణా సేవలు (సిటిజన్ ఫ్రెండ్లీ సర్వీస్ ఆఫ్ ట్రాన్స్పోర్ట్) తెలంగాణ రవాణా ఆన్లైన్( తెలంగాణ ట్రాన్స్పోర్ట్ ఆన్లైన్) ఇది తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ పోర్టల్ 3 మీసేవ సమీకృత పౌర సేవ ద్వారా వివిధ రకాల బిల్లులు పన్నులుచెల్లించే అవకాశం. నాలుగు కార్డు(సి ఎ ఆర్ డి) రిజిస్ట్రేషన్ శాఖలో కంప్యూటర్రికరణ పరిపాలన సేవలు దీని ద్వారా ఆస్తి అమ్మకాలు కొనుగోలు ఇతర లావాదే వీలు కంప్యూటరీ కరణ ద్వారా జరిగి సేవలో గుణా త్మకమైన పారదర్శకత పెంపొందుతుంది. ఈ విధంగా భారతదేశం ఈ గవర్నెన్స్ లో శరవేగంగా ముందుకు దూసుకు వెళ్తుంది అనడంలో సందేహం లేదు.

**పందిరి శ్రీనివాసులు ఎంఏ(జాగ్రఫీ) బిఈడి, ఎంసీజె (జర్నలిజం) పిజిడిసిజే (జర్నలిజం) ఉస్మానియా యూనివర్సిటీ.**

## అమరావతికి పూర్తిస్థాయి చట్టబద్ధత

### ప్రత్యేక సమావేశం ఏర్పాటుపై స్పీకర్ వెల్లడి

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి పూర్తిస్థాయి చట్టబద్ధత కల్పించే దిశగా కీలక అడుగు పడిందని అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్య న్నపాత్రుడు వెల్లడించారు. రాజధాని అమరావతి చట్టబద్ధత కోసమే అసెంబ్లీ ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. గురువారం వెలగపూడి లోని సచివాలయంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. మార్చి 28వ తేదీ ఉదయం 11 గంటలకు అసెంబ్లీ ప్రత్యేక సమావేశం జరగనుందని చెప్పారు. అమరావతిని రాజధానిగా గుర్తించాలనే అంశంపై ఇప్పటి వరకు చట్టపరమైన స్పష్టత లేదని పేర్కొన్నారు. ఈ లోటును భర్తీ చేసేందుకే ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఆయన వివరించారు. విజయవాడ ` అమరావతి ప్రాంతమే రాష్ట్ర రాజధానిగా ఉండాలని అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి.. ఆ వెంటనే కేంద్ర ప్రభుత్వానికి పంపుతామని స్పీకర్ స్పష్టం చేశారు. ?కేంద్ర ప్రభుత్వం కూడా అమరావతిని రాజధానిగా ఆమోదించిం దని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే ఈ బిల్లు పార్లమెంట్‌లో పాస్ కావాల్సి ఉందన్నారు. ఎప్రిల్ 4 వరకు పార్లమెంట్ సమావేశాలు జరగ నున్నాయని.. ఈ నేపథ్యంలో ఏపీ అసెంబ్లీ చేసే ఈ తీర్మానాన్ని వెంటనే పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి చట్టం చేయించేలా నిర్ణయం తీసుకుంటారని స్పీకర్ తెలిపారు. ఈ చట్టం పూర్తి అయితే రాజధాని విషయంలో కొందరు చేస్తున్న విమర్శలకు శాశ్వతంగా తెరపడుతుందన్నారు. గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ఉత్తర్వుల మేరకు వెలగపూడిలోని అసెంబ్లీ హాల్‌లో ఈ ఆరో సెషన్ జరుగుతుందని ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు వివరించారు.



## నేడు శ్రీరామనవమి మేడుక

**నగరంలో శోభాయత్రకు భారీగా ఏర్పాట్లు**
**యాత్ర మార్గంలో ట్రాఫిక్ ఆంక్షలు**

**హైదరాబాద్ :**
శ్రీరామనవమి శోభాయాత్ర సందర్భంగా హైద రాబాద్ నగరంలో శుక్రవారం ఉదయం 9 నుంచి రాత్రి 9 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉండనున్నాయి. సీతారాంబాగ్ దేవాలయం నుంచి కోఠిలోని హనుమాన్ వ్యాయామశాల వరకు శోభాయాత్ర జరగ నుంది. ఈ మార్గంలో వాహనాలకు అనుమతి ఉండదు. శోభాయాత్ర సమయంలో ట్రాఫిక్‌ను ఇతర మార్గాల్లోకి మళ్లించనున్నారు. సీతారాం బాగ్, బోయిగూడ కమాన్ నుంచి మల్లేపల్లి ఎక్స్ రోడ్స్ వైపు ట్రాఫిక్ మళ్లించనున్నారు. మంగళ్‌హాట్, గాంధీ విగ్రహం, పురానాపుల్, జుమేరాత్ బజార్ నుంచి వచ్చే వాహనాలను టక్కర్‌వాడీ జంక్షన్ వైపు డైవర్ట్ చేయనున్నారు. ఎంజే బ్రిడ్జ్, బేగంబజార్, అఫ్జల్‌గంజ్, సిటీ కాలేజీ వైపు వెళ్లే వాహనాలను జుమేరాత్ బజార్ విదుగా మళ్లించనున్నారు. అబిడ్స్ జీపీఓ, సుల్తాన్ బజార్, కోఠి, అబిడ్స్ ప్రధాన రోడ్ల వద్ద ట్రాఫిక్‌ను నిలిపివేయనున్నారు. బేగం బజార్, అఫ్జల్‌గంజ్, ఎంజే మార్కెట్, కోఠి, కాచిగూడ ప్రాంతాల్లోనూ ట్రాఫిక్ రద్దీగా ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో అందుకు అనుగు ణంగా చర్యలు తీసుకునేందుకు హైదరాబాద్ పోలీసులు సిద్ధమవుతున్నారు. సీతారాంబాగ్ టెంపుల్ నుంచి సుల్తాన్‌బజార్ వరకు జరిగే ఈ శోభాయాత్ర మార్గంలో వాహనాలకు మళ్లింపులు అమలు చేస్తారు. ప్రత్యేకంగా బేగం బజార్, అఫ్జల్‌గంజ్, ఎంజే మార్కెట్, కోఠి, కాచిగూడ ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ ఉండే అవకాశం ఉంది. ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించాలని, ట్రాఫిక్ పోలీసు లకు సహకరించాలని అధికారులు సూచించారు. శ్రీరామనవమి శోభాయాత్రను అత్యంత వైభవంగా, ప్రశాంతంగా నిర్వహిం చేందుకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సర్వం సిద్ధమయ్యారు. 2010లో ప్రారంభమైన ఈ యాత్ర అతి తక్కువ కాలంలోనే దేశవ్యాప్త గుర్తింపు పొందిందని, సీతారాం బాగ్ నుంచి హనుమాన్ వ్యాయామశాల వరకు సాగే ఈ వేడుకను భక్తులు క్రమశిక్షణతో జరుపుకోవా లని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ కోరారు.

# నాటకానికి పునర్వైభవం తేవాలి

## మార్చి 27.. రంగస్థల దినోత్సవం సందర్భంగా

నాటకం అనేది ఒక శ్రవణ సహిత దృశ్య రూపకం. జానపద కళలు విలసిల్లు తున్న రోజులలో, రాజుల పరిపాలనా కాలంలో ప్రజల వినోదం కోసం అత్యధికంగా ఆదరింపబడిన కళ నాటకం. రంగస్థలం వినోదాన్ని కలిగిం చేదే కాకుండా, వివిధ సంస్కృ తుల్నీ, జాతుల్నీ, మనుషుల్నీ ఒకటిగా కలిపే ప్రక్రియ. అక్కడే మనం ఆనందిస్తాం; దుఃఖం లోకి నెట్టబడతాం; ఆలోచనలకి అంకురార్పణ చేస్తాం; స్ఫూర్తి చెందుతాం. ఇదీ రంగస్థల గొప్పతనం. నాటకం సంగీతం, పాటలు, నృత్యాలతో కూడుకొన్న ప్రక్రియ. పదహారవ శతాబ్దంలో ప్రారంభమైన నాటక ప్రక్రియను చిందు భాగవతం, యక్షగాన నాటకం, వీధి భాగవతం, బయలాట అనీ పిలుస్తారు. వీధి నాటకాలను ఎక్కువ ప్రచారంలోకి తెచ్చి నవారు కూచిపూడి భాగవతులు. తెలుగు నాటకరంగ చరిత్ర, తెలుగులో ఆదికవిగా పేరుగాంచిన నన్నయ్య తన భారత అవ తారికలో రసాన్విత కావ్య నాటకముల్ పెక్కుజూచితి అనడాన్ని బట్టి, నన్నయ కాలానికి నాటక ప్రదర్శనలుండేవని తెలుస్తున్నది. తెలుగు దేశంలో ఆధునిక నాటక రచనలకు తెర తీసింది నాటి ఉపాధ్యాయులు, ప్రధానంగా పండితులైన కోరాడ రామచంద్ర శాస్త్రి, కొక్కొండ వెంకటరత్నం పంతులు, పరవస్తు వెంకట రంగాచార్యులు, వావిలాల వాసుదేవశాస్త్రి తదితరులు. కందుకూరి వీరేశలింగం, కొండుభొట్ల సుబ్రహ్మ ణ్యశాస్త్రి, నాదెళ్ళ పురుషోత్తమ కవి, వద్దాది సుబ్బారాయుడు ఆధు నిక తెలుగు నాటక ప్రదర్శనారంభ విషయంలో ప్రథములు. ఆధునిక నాటక రచన 1860 ప్రాంతాల్లో ఆరంభం కాగా నాటక ప్రదర్శన మాత్రం 1880లో ప్రారంభ మయ్యింది. ఆధునిక కాలంలో వెలువడిన తొలి తెలుగు నాటకం 1860 ప్రాంతాల్లో కోరాడ రామచంద్ర శాస్త్రిచే సంస్కృతంలో నుంచి నాటక లక్షణాలను అనుసరించి తెలుగులో వెలువడిన స్వతంత్ర రచన 'మంజరీ మధుక రీయం'. "ఆంధ్రా జాన్సన్ 'గా సుప్రసిద్ధు లైన కొక్కొండ వెంక టరత్నం పంతులు 1871 లో వారణాశి ధర్మసూరి సంస్కృతంలో రచించిన 'నరకాసుర విజయం' అనే వ్యాయో గమును ఆంధ్రీకరించాడు. పరవస్తు వెంకట రంగాచార్యులు 1872 ప్రాంతాల్లో కాళిదాసు రచించిన 'అభిజ్ఞాన శాకుంత లము' ను ఆంధ్రీకరించడం జరిగింది. వావిలాల వాసుదేవ శాస్త్రి ఆంగ్ల నాటక ఆంధ్రీకరణ ద్వారా జూలియస్ సీజర్ నాటకాన్ని 'సీజరు చరిత్రము' అను పేరుతో 1874 లో ఆసాంతం తేటగీతిలో రాశాడు. ఆధునిక నాటక రచనకు ఆద్యులు వారైతే, ఆధునిక నాటక ప్రదర్శన ఆరంభ దశకు కందుకూరి వీరేశలింగం పంతులు, కొండుభొట్ల సుబ్రహ్మణ్య శాస్త్రి, నాదెళ్ళ పురుషోత్తమ కవి, వడ్డాది సుబ్బారాయుడులు రూపకర్తలు. వీరేశ లింగం సంభాషణ రూపాన 'బ్రాహ్మ వివాహం' అను ప్రహసనమును తన 'హాస్య సంజీవని' అను పత్రికలో రచించగా, అనంతరం 'వ్యవహార ధర్మబోధిని' వ్యావ హారిక భాషలో రచించి, ప్రదర్శన భాగ్యం కలిగించిన తొలి తెలుగు నాటకమిది. 1880 లో వీరేశలింగం నాటక సమాజాన్ని స్థాపించి 'రత్నావళి', 'చమత్కార రత్నావళి' అను రెండు నాటకాలను ప్రదర్శించాడు. తెలుగు నాట తొలి నాటక సమాజాన్ని స్థాపించిన ఘనత వీరేశలింగందే. ఆయన స్వతంత్ర రచన అయిన 'వ్యవహార ధర్మబోధిని' సంస్కృత నాటక అనువాద మైన 'రత్నావళి', ఆంగ్ల నాటక అనుసరణ అయిన 'చమత్కార రత్నావళి' ప్రదర్శన భాగ్యం పొందిన తొలి తెలుగు నాటకాలు. ఇది 1880లో జరిగింది. అందుచేత 1980వ సంవత్సరం తెలుగు నాటకరంగ శతజయంతి సంవత్సరం అయింది. తెలుగు నాటకాలలో పద్య పఠనమును (ఈనాడు వలె గానం కాదు) ప్రవేశ పెట్టినది వడ్డాది సుబ్బా రాయుడు. ఆయన నాటకాలలో ప్రసిద్ధమై, 'వేణీ సంహారము'. తెలుగులో గద్య, పద్యాత్మకం కాగా, పద్యాలని రంగస్థలం మీద పఠించేవారు. 1884–86 మధ్య నాదెళ్ళ పురుషోత్తమ కవి 32 హిందూస్తానీ నాటకాలు రచించాడు. వీటిని 15 ఏళ్ళపాటు అనేక పట్టణాలలో విజయవంతంగా ప్రదర్శిం చారు. పాటలు పాడుట అయన ప్రవేశ పెట్టిన కొత్త అంశం. ధర్మవరం రామకృష్ణమాచార్యులు తన తొలి తెలుగు నాటక మైన 'చిత్రనళీయం' ను బళ్ళారిలో 1887 జనవరి 29న విజయ వంతంగా ప్రదర్శిం చారు. 'సారంగధర' తెలుగు లోని తొలి స్వతంత్ర విషాద రూపకం. ప్రాచ్య పాశ్చాత్య సిద్ధాంతాలను సమన్వయించడంలో ప్రథములైనందునే 'ఆంధ్ర నాటక పితామహ' అని బిరుదునిచ్చి సత్కరించారు. చిలకమర్తి లక్ష్మీనర సింహం 1989లో నాటక రచన ఆరంభం చేయగా, అయన నాటకాలలో 'గయోపాఖ్యానం' సుప్రసిద్ధమైనది. 1891లో వెంకటరాయశాస్త్రి రచించిన 'ప్రతాప రుద్రీయం' బహుళ ఖ్యాతి నొందింది.

1887లో గురజాడ అప్పారావు 'కన్యాశుల్కం' వ్యావహారిక భాషలో రచించబడ్డ అత్యుత్తమైన నాటకం. 1892 ఆగస్టులో విజయనగరం లోని జగన్నాధ విలాసినీ నాటక సమాజం వారు దీనిని ప్రథమంగా విజయవంతంగా ప్రదర్శించారు. వ్యావహారిక భాషలో ఓ కొత్త మలుపు తెచ్చిన నాటకమిది. '1894 ప్రాంతాల నుంచి వివిధ నాటక రచనలు చేసినవారు కోలాచలం శ్రీని వాసరావు. అధికంగా చారిత్రక నాటకాలు




రచించడం చేత 'చారిత్రక నాటక పితామహుడు'గా పేరొందారు. ఆయన నాటకాలకు తెలుగుదేశ మంతటా విశేష ప్రాచుర్యం తెచ్చినవారు కోలాచలం మేనల్లుడైన బళ్ళారి రాఘవ. పానుగంటి లక్ష్మీ నరసింహారావు రచించిన తొలి నాటకం 'నర్మదా పురుకుత్సీ యం' 1900లో ప్రకటితమైంది. ఆయన నాటకాలలో 'రాధాకృష్ణ', 'పాదుకా పట్టాభిషేకం', 'కంఠాభరణం' ప్రసిద్ధమైనవి. 1900 నాటికి తెలుగు నాటక రచన, ప్రదర్శన వ్యాసంగాలు తెలుగు దేశంలోని అన్ని ప్రాంతాలకూ వ్యాపిం చాయి. 1906–20 మధ్య కాలంలో బయల్దేరిన 'హరిశ్చంద్ర' నాటకాలు 13. 'సారంగ ధర 8. ఇంకా అనేక ఇతర నాటకాలు, నాటకాలలో పద్యాలకు, పాటలకు విలువ హెచ్చిన కాలమిది. ఈ కాలంలోని ముఖ్య విశేషం తెలుగు దేశంలో వ్యాపార నాటక రంగం విజృంభిం చడం గమనార్హం.

1913 ప్రాంతాల్లో కృష్ణా మండలంలో నాటక పోటీలు ప్రారంభమై దేశ మంతటా వ్యాపించాయి. 'గయోపాఖ్యానం', 'పాండవ ఉద్యోగ విజయములు', 'బొబ్బిలి యుద్ధం', 'రంగూన్ రౌడీ' మొదలగు నాటకాలకు విడివి డిగా పోటీలు జరిగాయి. 1929లో ఆంధ్ర నాటక కళా పరిషత్తు తెనాలిలో స్థాపించబ డింది. 1930 నుంచి సాంఘిక నాటకోద్యమం విజృభించింది. 'విశ్వశాంతి', 'ఎన్.జి.ఒ.', 'మా భూమి', 'కీర్తిశేషులు', 'నిర్మల' 'కుక్క' వంటి నాటక రచనల ద్వారా రచయితలు సమాజంలో చైతన్యం తీసుకొచ్చే ప్రయత్నం చేశారు. 1935–44 మధ్య కాలంలో రేడియో రూపకం ఆవిర్భవించి అభివృద్ధి చెందింది. కాళ్ళకూరి నారాయణరావు రచించిన 'చింతా మణి', 'వరవిక్రయం', 'మధుసేవ' సమస్యల ఆలంబనగా వెలసిన నాటకాలు. ఇలా వుండగా సంప్రదాయాల ఆధిక్యాన్ని రూపు మాపడం కోసం రచనలు చేసిన వారు త్రిపురనేని రామస్వామి, ముద్దుకృష్ణ, గుడిపాటి వెంకట చలం, ఆమంచర్ల గోపాలరావు మొదలగు వారు. ఆ కాలంలో దువ్వూరి రామిరెడ్డి 'కుంభ రాణా', విశ్వనాథ సత్యనారాయణ 'నర్తనశాల' ఉత్తమ విషాద రూపకాలు. 1930 తర్వాత ఆంధ్ర రాష్ట్ర ఉద్యమానికి సంబం ధించిన నాటకాలు కూడా వెలిశాయి. 1944-45 తరువాతి కాలాన్ని నాటక/నాటిక పోటీల యుగం అనవచ్చు. 1964లో ఎన్.ఆర్.నంది రచించిన 'మరో మొహెంజొదారో' నాటకం ద్వారా తెలుగు నాటక ప్రయోగం కొత్త పుంతలు తొక్కింది.

నాటక ప్రదర్శన అత్యంత ఖర్చుతో కూడినదిగా మారింది. ఇక ప్రస్తుతం రంగస్థలానికి కావల్సిన సౌకర్యాలు సరైన థియేటర్లు లేవు. ప్రత్యేక హాల్ లేక, ఎక్కడో ఏదో హాలులో నాటకం వేయ్యాల్సిన పరిస్థితులు. అతి ముఖ్యమైన మైకులూ, స్పీకర్ సిస్టంలూ ఉండవు. ఉన్నా సరిగా పనిచేయవు. మైకులు మొరాయించని నాటకం ఉండదూ అంటే అతిశయోక్తి కాదు. సినిమాల్లో నటన ముక్కలు ముక్కలుగా చిత్రీకరించ బడుతుంది. నాటకంలో ఏకబిగిన మొత్తం సన్నివేశంలో నిమగ్నమై నటించాలి. అది చాలా కష్టం. నాటకాలు వేసిన వాళ్ళు సినిమాల్లో రాణిస్తారేమో కానీ, సినిమా నటులు నాటకాల్లో రాణించడం అంత సులభం కాదు. ఇది వరకు తెలుగు సినిమా నటుల్లో అధికులు నాటక రంగం నుండి వచ్చిన వారే అన్న విషయం గుర్తుంచు కోవాలి. ఏటా నంది నాటకాలు పేరుతో కొన్ని నాటకాలు వేయించి ప్రభుత్వమూ చేతులు దులిపేసు కుంటున్నది. ప్రభుత్వాలు చొరవ తీసుకుని, నాటక సంస్థ లకు చేయూత అందించి, ప్రోత్సహిస్తే తప్ప మినుకు మినుకుమంటూ ఆరిపోవడానికి సిద్ధంగా ఉన్న నాటకరంగం బతికి బట్టకట్టడం కష్టం. ఈ విషయాన్ని ప్రభుత్వాలు ఇకనైనా గ్రహించకపోతే చరమాంకంలో ఉన్న నాటక రంగం తెర మరుగుకాక తప్పని స్థితి నెలకొంది.

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్.. 9440595494**

# డైట్‌లో చియా సీడ్స్..

ఎండ వేడిని తట్టుకోవడానికి ఇవి ఎంత అవసరమో తెలిస్తే..



**శరీరానికి హైడ్రేషన్:**
చియా సీడ్స్ తన బరువు కంటే 10 రెట్లు ఎక్కువ నీటిని పీల్చుకునే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. వీటిని నీటిలో నానబెట్టి తీసుకోవడం వల్ల శరీరంలో నీటి శాతం తగ్గకుండా చూస్తాయి. ఇది వేసవిలో వచ్చే డీహైడ్రేషన్ సమస్యను అరికడుతుంది.

**జీర్ణక్రియ మెరుగుపడుతుంది:**
వేసవిలో సాధారణంగా వచ్చే మలబద్ధకం, గ్యాస్ వంటి సమస్యలను తగ్గించడంలో చియా సీడ్స్‌లోని ఫైబర్ (పీచు పదార్థం) కీలక పాత్ర పోషిస్తుంది. ఇది జీర్ణవ్యవస్థను శుభ్రపరిచి, మెరుగైన జీర్ణక్రియకు సహకరిస్తుంది.

**బరువు తగ్గడానికి సహకారం:**
చియా సీడ్స్ తిన్న తర్వాత కడుపు నిండుగా





ఉన్న అనుభూతిని కలిగిస్తాయి. దీనివల్ల అనవసరమైన స్నాక్స్ తినాలనే కోరిక తగ్గుతుంది. బరువు తగ్గాలనుకునే వారు తమ మార్నింగ్ డ్రింక్‌లో వీటిని చేర్చుకోవడం ఉత్తమం.

**ఎలా తీసుకోవాలి?:**
ఒక గ్లాసు నీటిలో ఒక స్పూన్ చియా సీడ్స్ వేసి 30 నిమిషాలు నానబెట్టి, అందులో కొంచెం నిమ్మరసం కలిపి తాగాలి. లేదంటే, స్మూతీలు, షేక్స్‌లలో కూడా యాడ్ చేసుకోవచ్చు. మీరు తాగే పండ్ల రసాలు లేదా స్మూతీలపై వీటిని చల్లుకోవచ్చు. పెరుగులో కలిపి లేదా పాలు, పండ్లతో చియా పుడింగ్ తయారు చేసుకుని అల్పాహారంగా తీసుకోవచ్చు.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు:**
చియా సీడ్స్‌ను ఎప్పుడూ పొడిగా (ఐతీఎ) తినకూడదు. అవి గొంతులో అడ్డుపడే ప్రమాదం ఉంది, కాబట్టి కచ్చితంగా నానబెట్టే వాడాలి. అతిగా తీసుకుంటే కడుపు ఉబ్బరం లేదా డయేరియా వచ్చే అవకాశం ఉంది. రోజుకు 1-2 టీస్పూన్లు సరిపోతాయి. గర్భిణీలు లేదా ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉన్నవారు డాక్టర్ సలహా తీసుకోవడం మంచిది. ఈ వేసవిలో చియా సీడ్స్‌ను మీ డైట్‌లో భాగం చేసుకుని ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉండండి!

# అదిగో భద్రాద్రి.. ఇదిగో వీరభద్రుడు



**మణుగూరు,మార్చి 26(నినాదం): తెలంగాణ రాష్ట్రానికి దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన రెండు పుణ్యక్షేత్రాలు అదిగో భద్రాద్రి, ఇదిగో వీరభద్రుడు ఆలయాలు తలమానికంగా ఉన్నాయి. భద్రాచలం క్షేత్రం రాముడి సీత, లక్ష్మణులతో ముడిపడిన అత్యంత పవిత్రమైన దక్షిణ అయోధ్యగా పేరుపొందింది. భద్రుడు అనే భక్తుని తపస్సుకు ప్రసన్నమైన రాముడు వెలసిన స్థలంగా, రామదాసు భక్తికి రాముడు ప్రత్యక్షమై భద్రాచలం క్షేత్రంగా ప్రసిద్ధి చెందింది. గోదావరి నది ఒడ్డున ఉన్న ఈ ఆలయ చరిత్ర మరియు భక్త రామదాసు కథలు తెలుగువారిని ఎంతో ఆత్మీయ పరుస్తుంది.**

**పావన గోదావరి తీరాన లివెలసిన పుణ్యక్షేత్రాలు**
**బద్రుని తపస్సుతో లిఆవిర్భవించిన భద్రాచలం**
**రాములోరి కళ్యాణానికి కమనీయంగా మారిన ఆలయాలు**



పవిత్ర పావని గోదావరి తీరా మధ్యలో కొండ ద్వీపంపై మోతె గడ్డ వీరభద్రుడు స్వామి ఆలయము ప్రసిష్టత కలిగి ఉంది. ఈ రెండు పుణ్యక్షేత్రాల విశిష్టమైన ప్రదేశాలుగా పేరుపొందాయి. భద్రాచలానికి గోదావరి తీరంలో ఐదు కిలోమీటర్ల దూరంలో వెలసిన వీరభద్రుడు స్వామి ఆలయయాలు భక్తులకు విశిష్టత కలిగి ఉన్నాయి. మేరు పర్వతపుత్రుడైన భద్రుడు శ్రీరాముని పై భక్తితో దండకారణ్యంలో గోదావరి తీరాన తపస్సు చేశాడు. బద్రుని కోరిక మేరకు రాముడు తన వనవాస కాలంలో అతనికి దర్శన మిచ్చిన, సీతా లక్ష్మణ సమేతుడై బద్రుని శిర స్సుపై వెలిశాడు. అందుకే ఈ ప్రాంతానికి భద్రాచలం బద్రుని పర్వతం అని పేరు వచ్చింది. భక్త రామదాసు కంచర్ల గోపన్న కథ 17వ శతాబ్దంలో తాసిలారుగా పనిచేసిన కంచర్ల గోపన్న, రాముని పై అపారమైన భక్తితో పన్ను వసూలు చేసిన సొమ్ముతో భద్రాచలం రామాల యాన్ని నిర్మించాడు. దీనికి రాజు తానిష్య అతని కారాగారంలో బంధించగా రాముడే స్వయంగా వచ్చి గోపన్న పడిన పన్నును చెల్లించి, అతని నిర్దోషని రాముడు నిరూపించారు. ఆపై







రామదాసు ప్రతిజ్ఞ చెందాడని కథనం. వనవాస కాలంలో సీతారాములు రామాయణ కాలంలో సీతారామ లక్ష్మణులు తన 14 ఏళ్ళు ఇక్కడే ఉన్నట్లు విశ్వసినీయ సమాచారం. సీతమ్మ బంగారు లేడిని చూసినా ప్రదేశం కూడా ఇక్కడేనని రావణుడు సీతను అపహరించింది భద్రాచలం ప్రాంతం నుంచేనని అది పర్ణశాలగా గుర్తించడం జరిగింది. భద్రాద్రి రాముడు చతుర్భుజాలతో (నాలుగు చేతులతో) ఉంటాడు. మిగిలిన రెండు చేతుల్లో శంకు చక్రాలు ఉంటాయి. రాముడికి చతుర్భుజిడని పేరు కూడా ఉంది. భద్రాచలానికి గోదావరి మధ్యలో ఐదు కిలోమీటర్ల దూరంలోనే

ఉంది మోతెగడ్డ వీరభద్ర స్వామి ఆలయం ఇది 13వ శతాబ్దానికి చెందిన ఒక పురాతన పుణ్యక్షేత్రం. కాకతీయ రాజుల యుగంతో సంబంధం ఉన్న ఈ ఆలయం, దాని విశిష్టమైన ప్రదేశానికి వీరభద్రుడు అనే రాజు గిరిజన స్త్రీని ప్రేమించి వివాహం ఆడినట్లు పురాణాల ద్వారా తెలుస్తుంది. ఆ తర్వాత వీరభద్రుడు అనే రాజు ఇక్కడ

సమాజాన్ని ప్రజలను ఎంతో ప్రేమించాడు. ఆ గిరిజన సమాజ వారి బాగోగులు చూసేందుకు ఆలయాన్ని మోతిగడ్డ ప్రాంతంలో నిర్మించినట్టు పురాణ గాథల ద్వారా తెలుస్తుంది. ఆలయం మహాశివరాత్రి సందర్భంగా ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ఇటు రాముడు అటు వీరభద్రుని దర్శించుకుని భక్తులు తరించిపోతారు. ఇక్కడ పక్కనే ఉన్న చత్తీస్గడ్, ఒరిస్సా, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రల నుంచి భక్తులు తండోపతండాలుగా వచ్చి పావని గోదావరిలో వెలసిన వీరభద్రుని దర్శించుకుని ఆ తర్వాత రాముని దర్శించుకుని వెళ్లడం ఇక్కడ ఆచారం.

నదీ గర్భంలో ఉన్న వీరభద్రుడు స్వామి ఆలయం గోదావరికి ఎన్నో వరదలు కోతలు నష్టాన్ని ఎదుర్కొన్న ఇప్పటివరకు వీరభద్రుడు ఆలయం సురక్షితంగా ఉందంటే వీరభద్రుడు మహాత్యమని ఇక్కడ భక్తులు విశ్వసిస్తారు. మోతె గడ్డ వీరభద్ర స్వామి ఆలయ స్థల పురాణ కథలు పురాణాల్లో రాసి ఉంది. దక్షిణ యజ్ఞ వినాశనం బ్రహ్మాండ పురాణ ప్రకారం, శివునిని అవమానించిన దక్ష యజ్ఞుడుని వీరభద్రుడు విధ్వంసం చేసిన ప్రదేశాల లో ఇది ఒకటిగా భావిస్తారుస్థానికులు. పురాతన కాలంలో వీరభద్రుడు అనే రాజు ఈ ప్రాంతంలో సంచరించాడని అందువలనఈ ప్రదేశానికి మోతె గడ్డం పేరు వచ్చినట్లు పూర్వీకులు ద్వారా తెలుస్తుంది. దక్షిణజ్ఞాన్ని విధ్వంసం చేసిన వీరభద్రుడుపై కన్నెర్ర చేసిన శ్రీరాముడు వీరభద్రుడుపై గోదావరి నది ద్వారానే యుద్ధం ప్రకటించినట్లు చరిత్రల ద్వారా తెలుస్తుంది. శివుడిని అవమానించి దక్షిణ యజ్ఞాన్ని వీరభద్రుడు విధ్వంసం చేసిన సంఘటన రామాయణం విష వృక్ష చరిత్ర ద్వారా తెలుస్తుంది. రామబాణంతో రాముడు వీరభద్రుడుపై యుద్ధం ప్రకటించడంతో దక్ష యజ్ఞాన్ని పూర్తిస్థాయిలో అడ్డుకోలేకపోయాడనేది పురాణాల ద్వారా తెలుస్తుంది. ఇంత గొప్ప చరిత్ర ఉన్న అదిగో భద్రాద్రి, ఇదిగో వీరభద్రుడు,ఈ రెండు ఆలయాలు కీర్తి ప్రతిష్టలు తెలంగాణ రాష్ట్రంలో తలమానికంగా ఉన్నట్లు స్థానిక భక్తులు ద్వారా విశ్వసనీయ సమాచారం సుస్పష్టంగా తెలుస్తుంది. ఇక్కడకు వచ్చే సీతారామ భక్తులు మోతె గడ్డ వీరభద్ర స్వామి క్షేత్రానికి ఆధ్యాత్మిక సంబంధం ఉందని భక్తులు విశ్వసిస్తారు. అందుకే ఇక్కడకు వచ్చే భక్తులు రెండు క్షేత్రాలను దర్శించకుంటారు. కారాగార విముక్తి తర్వాత రామదాసు భద్రాచలం రాముడి సేవలోనే గడిపారని చరిత్రల ద్వారా తెలుస్తుంది. అప్పుడు ఆయన రామదాసు కీర్తనలు తెలుగులో రామ సంకీర్తనలకు రాజుడిగా ఆయనకు పేరు ఉంది.

"ఏతీరుగానన్నుదయసూచదవో"
"పాహిమాం శ్రీరామ యందే"
"అడుగడుగునా ఎడమ కాలి ఎందెలు గళ్ళు మన"వంటి ఎన్నో సుప్రసిద్ధ కీర్తనలు ఆయన రచించారు. ఆయన భావ ప్రకటన రామాయణ చరిత్రని మార్చేసింది రామాయణంలో ఉన్న నిజాయితీ నీతి నియమాలను లోకానికి తెలియ జేసింది కూడా ఆయనే. ఆనాటి కాలంలోనే రాముడిని వర్ణిస్తూ ఆయన గుణగణాలు ఆయన గొప్పతనాలను రచనల రూపంలో రచించడం జరిగింది. "హక్కులకంటే బాధ్యత గొప్పదన్నదని రామతోత్వం తెలుపుతుంది. "కష్టంలో కలిసి నడవాలన్నది సీతమ్మ వారి తత్వమని ఉద్భవించారు. "కుటుంబ బాధ్యతలు పంచుకోమంటుంది లక్ష్మణుడి తత్వం. "నమ్మిన వారి కోసం తెగించమంటుంది ఆంజనేయ తత్వం.

# అంతరిక్షంలో అడుగుపెట్టిన తొలి మానవుడు...యూరీ గగారిన్

## నేడు...యూరీ గగారిన్ వర్ధంతి

యూరీ అలెక్సియేవిచ్ గగారిన్ ఒక సోవియట్ పైలట్, వ్యోమగామి, ప్రపంచఅవ్యాప్తంగా గుర్తింపు పొందిన అంతరిక్ష యాత్రికుడు. 1961 ఏప్రిల్ 12న, వోస్టోక్ 1 అనే అంతరిక్ష నౌకలో ప్రయాణించి, భూమిని ఒకసారి పరిభ్రమించిన మొదటి మానవుడిగా చరిత్ర సృష్టించాడు. ఈ ఘనత అతన్ని అంతర్జాతీయంగా ఒక మహావ్యక్తిగా నిలిపింది. అంతరిక్ష పరిశోధనలో ఒక కొత్త శకానికి నాంది పలికిన గగారిన్, మానవ జాతికి సరికొత్త దిశను చూపించాడు.

యూరీ గగారిన్ 1934, మార్చి 9న, సోవియట్ యూనియన్‌లోని రష్యాలోని స్మోలెన్స్క్ ప్రాంతంలోని క్లుషినో అనే చిన్న గ్రామంలో జన్మించాడు. ఆయన తండ్రి అలెక్సీ గగారిన్ ఒక పెదకారు (కార్పెంటర్), తల్లి అన్నా గగారినా ఒక పాల ఉత్పత్తి కార్మికురాలు. గగారిన్ బాల్యం సామాన్యమైనదే అయినా, రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో నాజీ ఆక్రమణ వల్ల ఆయన కుటుంబం తీవ్రంగా ప్రభావితమైంది.





యుద్ధం తర్వాత, ఆయన విద్యను కొనసాగించి, ఓడ నిర్మాణ విద్యనభ్యసించేందుకు మాస్కోకు వెళ్లాడు. అక్కడే ఆయన విమానయానంపై ఆసక్తి కలిగి, ఒక వైమానిక క్లబ్‌లో చేరి తన మొదటి పాఠాలను అభ్యసించాడు. ఇది ఆయనను పైలట్‌గా మారే దిశగా నడిపించింది.

1955లో, గగారిన్ సోవియట్ వైమానిక దళంలో చేరి, "ఒరేన్‌బర్గ్ పైలట్ స్కూల్"లో శిక్షణ పొందాడు. 1957లో, మిగ్-15 యుద్ధ విమానాన్ని నడిపే అర్హత పొందాడు. అదే సంవత్సరం, వలేంటినా గోర్యచేవా అనే యువతిని వివాహం చేసుకున్నాడు.

1960లో, అంతరిక్ష కార్యక్రమానికి సంబంధించి వ్యోమగాములను శిక్షించేందుకు, సోవియట్ యూనియన్ కొంతమంది పైలట్లను ఎంపిక చేసింది. 3,000 మందికి పైగా దరఖాస్తు చేసుకోగా, 20 మందిని ఎంపిక చేశారు. గగారిన్ తన ప్రతిభ, శారీరక స్థైర్యం, మానసిక మాన్యతలతో ప్రత్యేకంగా నిలిచాడు. ఆయన చివరి పోటీలో జర్మన్ టైటోవ్‌తో కలిసి ఉన్నా, తన చిన్న కదలికలతో కూడిన శరీర ఆకృతి (5 అడుగుల 2 అంగుళాల ఎత్తు) వల్ల వోస్టోక్ క్యాబిన్‌లో సులభంగా కూర్చో గలుగుతాడని ఎంపికయ్యాడు.

1961, ఏప్రిల్ 12న, గగారిన్ "వోస్టోక్ 1" అనే అంతరిక్ష నౌకలో ప్రయాణించి, 108 నిమిషాల్లో భూమిని పూర్తిగా ఒకసారి చుట్టి వచ్చాడు. ఇది మానవాళి అంతరిక్ష యాత్రలో మొదటి ఘన విజయం.

వోస్టోక్ 1 వ్యోమనౌక బైకొనూర్ కాస్మోడ్రోమ్ నుంచి ప్రయాణమైంది. భూమి చుట్టూ సుమారు 27,400 కి.మీ వేగంతో తిరిగింది. గగారిన్ అంతరిక్షంలో 108 నిమిషాలు గడిపాడు. ఆయన భూమిని చూసి చెప్పిన ప్రముఖ మాట -- "పృథ్వీ ఎంత అందంగా ఉంది!"

తిరిగి భూమిపై దిగేటప్పుడు, ఆయన 7 కిలోమీటర్ల ఎత్తునుండి పారాచూట్ ద్వారా కిందకు దిగి భద్రంగా ల్యాండ్ అయ్యాడు.

ఈ ఘనత ప్రపంచాన్ని ఉగ్రూతలూగించింది. సోవియట్ యూనియన్ గొప్ప విజయం సాధించిందని ప్రపంచ మంతటా గుర్తింపు లభించింది.



వోస్టోక్ 1 ప్రయాణం తరువాత, గగారిన్ ఒక అంతర్జాతీయ ప్రముఖుడిగా మారిపోయాడు. సోవియట్ యూనియన్ అతనికి "హీరో ఆఫ్ ద సోవియట్ యూనియన్" అనే అత్యున్నత పురస్కారం అందించింది. ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలను సందర్శించి, శాంతి మరియు అంతరిక్ష పరిశోధన కోసం తన మద్దతును తెలిపాడు. సోవియట్ అంతరిక్ష యాత్రికుల శిక్షణా కార్యక్రమంలో ఉపాధ్యాయుడిగా చేరాడు. 1967లో "సోయుజ్ 1" అనే కొత్త అంతరిక్ష నౌకను పరీక్షించేందుకు ఎంపికయ్యాడు, కానీ దానికి బదులుగా అతని మిత్రుడు వ్లాదిమీర్ కొమరోవ్‌ను పంపారు. కొమరోవ్ ఆ ప్రయాణంలో మరణించడంతో, గగారిన్ తదుపరి అంతరిక్ష యాత్రకు ఎంపిక కావడానికి అవకాశం తగ్గిపోయింది.

1968, మార్చి 27న, గగారిన్ తన శిక్షణా పైలట్ వ్లాదిమీర్ సెరోగిన్‌తో కలిసి మిగ్-15 యుద్ధ విమానం నడుపుతున్న సమయంలో ప్రమాదానికి గురయ్యాడు. కిర్జాచ్ నగర సమీపంలో విమానం కూలిపోవడంతో, ఇద్దరూ మరణించారు.

ఆ ప్రమాదానికి గల కారణాలు ఇప్పటికీ పూర్తిగా అర్థం కాలేదు. కొందరు ఇది వాతావరణ సమస్య కారణంగా జరిగిందని భావిస్తారు. మరికొందరు ఇతర యుద్ధ విమానం వద్దకు వచ్చినప్పుడు ఏర్పడిన గందరగోళం వల్లనే ప్రమాదం జరిగిందని భావిస్తున్నారు. కొన్ని వాదనలు అసలు ప్రమాదం ఒక కుట్ర అని కూడా చెబుతున్నాయి.

అయితే, గగారిన్ మృతితో అంతరిక్ష పరిశోధనలో ఒక గొప్ప ధైర్యవంతుడిని కోల్పోయింది. రష్యాలో అనేక అంతరిక్ష కేంద్రాలు, రహదారులు, శిల్పాలు గగారిన్ పేరుతో నామకరణం చేయబడ్డాయి. ఏప్రిల్ 12ని "అంతర్జాతీయ మానవ అంతరిక్ష ప్రయాణ దినోత్సవం"గా పాటిస్తారు. గగారిన్ విగ్రహాలు ప్రపంచ వ్యాప్తంగా నిలబెట్టబడ్డాయి. 1980లో "స్టార్ సిటీ" అనే అంతరిక్ష శిక్షణా స్థలానికి అతని పేరు పెట్టారు బైకొనూర్ కాస్మోడ్రోమ్‌లోని అతను ప్రయాణించిన లాంచ్ ప్యాడ్‌కు ఈ పేరు పెట్టారు.

యూరీ గగారిన్ కేవలం ఒక వ్యోమగామి మాత్రమే కాదు; ఆయన మానవ సాహసానికి, శాస్త్రీయ పురోగతికి, మానవత్వానికి ఒక ప్రతీక. ఆయన చేసిన తొలి అంతరిక్ష యాత్ర మానవాళికి నూతన మార్గాలను చూపింది.

ఆయన పేరు ఎప్పటికీ మానవ చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోతుంది. గగారిన్ స్ఫూర్తితో, భవిష్యత్తులో మరిన్ని అంతరిక్ష యాత్రలు, పరిశోధనలు జరగనున్నాయి.

**రామ కిష్టయ్య సంగన భట్ల,**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాల మిస్ట్...**
**9440595494**

# 700 మందికి మెటా లేఆఫ్‌లు.. వారికి రూ.8,600 కోట్లు..!

నినాదం మార్కెట్

కృత్రిమ మేధ రాకతో టెక్ రంగంలోని ఉద్యోగులకు లేఆఫ్‌లు కొనసాగుతున్నాయి. తాజాగా ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటా 700 మందిని ఉద్యోగాల్లో నుంచి తొలగించింది అయితే, ఈ లేఆఫ్‌లకు కొన్ని గంటల ముందే టాప్ ఎగ్జిక్యూటివ్‌లకు కంపెనీ కొత్త స్టాక్ ఆప్షన్లు ప్రకటించడం చర్చనీయాంశమైంది.



రియాల్టీ ల్యాబ్స్, సేల్స్, రిక్రూటింగ్, ఫేస్‌బుక్ విభాగాల నుంచి 700 మందికి పైగా ఉద్యోగులకు మెటా (వీమ్ఖ) ఉద్వాసన పలికింది. ఈ మేరకు కంపెనీ విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ న్యూయార్క్ టైమ్స్ కథనం వెల్లడించింది. రియాల్టీ ల్యాబ్స్ డివిజన్‌లో కంపెనీ లేఆఫ్‌లు ప్రకటించడం ఈ ఏడాదిలో ఇది రెండోసారి కావడం గమనార్హం. ఈ ఏడాది జనవరిలో ఈ విభాగం నుంచి 1000 మందిని మెటా తొలగించింది.

ఏఐ లో పెట్టుబడులు పెంచుతోన్న నేపథ్యంలో ఉద్యోగుల సంఖ్యలో కోత పెట్టాలని మెటా భావిస్తోంది. ఇందులోభాగంగా ఈ ఏడాది దాదాపు 16 వేల మందికి లేఆఫ్‌లు ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు ఇటీవల వార్తలు వచ్చాయి. ఇందులోభాగంగానే తాజాగా తొలగింపులు చేపట్టినట్లు సమాచారం. అయితే, లేఆఫ్‌లు ఎదుర్కొన్నవారిలో కొందరికి కంపెనీలోనే ఇతర విభాగాల్లో ఆఫర్ చేసినట్లు తెలుస్తోంది.

**వారికి రూ.8,600కోట్లు..**
ఓవైపు, సిబ్బంది సంఖ్యను తగ్గించుకుంటోన్న మెటా.. టాప్ ఎగ్జిక్యూటివ్‌లకు కొత్త ప్రోత్సాహకాలు కల్పిస్తోంది. లేఆఫ్‌ల ప్రకటనకు ఒకరోజు ముందే తమ కీలక ఎగ్జిక్యూటివ్‌లకు కొత్త స్టాక్ ఆప్షన్ ప్రోగ్రామ్‌ను ప్రకటించింది. ఈ స్కీమ్‌తో కొంతమంది సీనియర్ ఉద్యోగులకు వచ్చే ఐదేళ్లలో వేతన పరిహారం దాదాపు 921 మిలియన్ డాలర్ల (భారత కరెన్సీలో దాదాపు రూ.8,600 కోట్లు) మేర పెరగనుంది. ఏఐ శకంలో అత్యున్నత నైపుణ్యాలు కలిగిన ఉద్యోగులు సంస్థను వీడకుండా ఉండేందుకు ఈ ప్రోత్సాహకాలు ప్రకటించినట్లు మెటా వర్గాలు వెల్లడించాయి.

**మెటా, యూట్యూబ్‌కు జరిమానా**
ఇదిలాఉండగా, సోషల్ మీడియా అడిక్షన్ కేసులో మెటా, యూట్యూబ్‌కు ఎదురుదెబ్బ తగిలింది. ఈ ప్లాట్‌ఫామ్‌ల డిజైన్ కారణంగా ఓ యువతి సామాజిక మాధ్యమాలకు బానిసైందని, దానివల్ల ఆమె మానసిక ఆరోగ్యం దెబ్బతిందన్న ఆరోపణలపై నమోదైన కేసులో కాలిఫోర్నియా కేసు తాజాగా తీర్పునిచ్చింది. ఈ కేసులో మెటా, యూట్యూబ్ నిర్లక్ష్యంగా వ్యవహరించాయని కోర్టు నిర్ధరించింది. ఇందుకుగానూ 6 మిలియన్ డాలర్లు జరిమానా విధించింది. ఇందులో 70శాతం మెటా, 30 శాతం యూట్యూబ్ చెల్లించాలని ఆదేశించింది.

## ఇరాన్ నుంచి చమురు కొనుగోళ్లు.. ఖండించిన రిలయన్స్




దిల్లీ: ఇరాన్ చమురుపై ఆంక్షలు తొలగిన ఆ దేశం నుంచి రిలయన్స్ ఇండస్ట్రీస్ చమురు కొనుగోలు చేసిందన్న వార్తలను ఆ సంస్థ ఖండించింది. సుమారు 5 మిలియన్ బ్యారెళ్ల చమురును కొనుగోలు చేసినట్లు మీడియాలో వచ్చిన కథనాలపై ఆ సంస్థ స్పందించింది. "ఇరాన్ ముడి చమురును కొనుగోలు చేసినట్లు మీడియాలో వచ్చిన కథనాలను ఖండిస్తున్నాం. అవి పూర్తి నిరాధారమైనవి. తప్పుదోవ పట్టించే విధంగా ఉన్నాయి. సంబంధిత మీడియా సంస్థలు ప్రచురణకు ముందు వాస్తవాలను సరిచూసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం" అంటూ రిలయన్స్ ఇండస్ట్రీస్ గురువారం ఓ ప్రకటన విడుదల చేసింది. పశ్చిమాసియా సంక్షోభం ఫలితంగా అంతర్జాతీయంగా ముడిచమురు బ్యారెల్ ధర 100 డాలర్లు దాటిన నేపథ్యంలో ఇరాన్ చమురు కొనుగోలు చేసుకోవచ్చని అమెరికా ప్రకటించింది. ఆంక్షలు ఎత్తివేసిన నేపథ్యంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ 5 మిలియన్ బ్యారెళ్ల ఇరాన్ చమురును నేషనల్ ఇరానియన్ ఆయిల్ కో (ఎన్ఐఓసీ) నుంచి కొనుగోలు చేసినట్లు వార్తలు వచ్చాయి. ధర కూడా బ్యారెల్ బ్రెంట్ ముడిచమురుపై 7 డాలర్లు అదనంగా చెల్లించిందంటూ సదరు కథనాలు పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలో ఆ వార్తలు అవాస్తవమంటూ రిలయన్స్ ఖండించింది.

పెట్రో షాక్..

## పెట్రోల్, డీజిల్ ధరలుల పెంచిన నయారా ఎనర్జీ

**దిల్లీ: ప్రైవేటురంగ చమురు సంస్థ నయారా ఎనర్జీ వినియోగదా రులకు షాకిచ్చింది. పెట్రోల్, డీజిల్ ధరలను పెంచేసింది. లీటరు పెట్రోల్‌పై రూ.5, డీజిల్‌పై రూ.3 చొప్పున పెంచింది. పెరిగిన ధరలు ఇప్పటికే అమల్లోకి వచ్చాయి. ఆయా రాష్ట్రాలు విధించే వ్యాట్ ఆధారంగా ఈ పెంపు వర్తిస్తుంది.**



కొన్ని రాష్ట్రాల్లో ఈ పెంపు గరిష్ఠంగా రూ.5.30 వరకు ఉంటుంది. దేశవ్యాప్తంగా లక్షకు పైగా పెట్రోల్ పంపులు ఉండగా.. రష్యా చమురు సంస్థ అయిన రాస్‌నెఫ్ట్‌కు చెందిన నయారా ఎనర్జీ 6,967 పెట్రోల్ పంపులను ఆపరేట్ చేస్తోంది. అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు పెరిగిన నేపథ్యంలో పెట్రోల్, డీజిల్ ధరలను సవరించినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.

మరో ప్రముఖ ప్రైవేటురంగ చమురు సంస్థ రిలయన్స్-బీపీ మాత్రం పెట్రోల్, డీజిల్ ధరల్లో ఎలాంటి మార్పూ చేయలేదు. దేశవ్యాప్తంగా 2,185 ఔట్‌లెట్లను జియో-బీపీ నిర్వహిస్తోంది. సుమారు 90 శాతం మార్కెట్ వాటా కలిగిన ప్రభుత్వరంగ చమురు కంపెనీలైన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (×ూజ), బీపీసీఎల్ (ధ్రూజూ), హెచ్‌పీసీఎల్ (నూజూ) మాత్రం సాధారణ పెట్రోల్, డీజల్ ధరల్లో ఎలాంటి మార్పూ చేయలేదు. ప్రీమియం పెట్రోల్ ధరను మాత్రం రూ.2.30 మేరకు ఇటీవల సవరించాయి. ఇండస్ట్రియల్ డీజిల్‌ను లీటరుకు రూ.22 చొప్పున పెంచాయి.

# బంగారం క్వాలిటీ ఎన్ని రకాలు?

## కొనే ముందు ఇవి తప్పక తెలుసుకోండి!

మన దేశంలో బంగారం కొనుగోలు ఒక సంప్రదాయం మాత్రమే కాకుండా పెట్టుబడిగా కూడా భావిస్తారు. అయితే బంగారం నాణ్యతపై సరైన అవగాహన లేకపోతే వినియోగదారులు నష్టపోయే అవకాశాలు ఉన్నాయి.

నిపుణుల ప్రకారం బంగారం ప్రధానంగా క్యారెట్ ఆధారంగా విభజించబడుతుంది. అధిక నాణ్యత గల బంగారం 24 కేరట్లు (24K)గా పరిగణించబడుతుంది. ఇందులో 99.9 శాతం స్వచ్ఛమైన బంగారం ఉంటుంది. అయితే ఇది చాలా మృదువుగా ఉండటం వల్ల నగల తయారీలో ఎక్కువగా ఉపయోగించరు. అందువల్ల 22ఖ (91.6 శాతం స్వచ్ఛత) బంగారం నగల తయారీలో విస్తృతంగా ఉపయోగిస్తారు. 18K (75 శాతం స్వచ్ఛత), 14ఖ వంటి బంగారం రకాలు ప్రధానంగా డైమండ్ జ్యువెలరీ, డిజైనర్ ఆభరణాల్లో ఉపయోగిస్తారు. కేరట్ సంఖ్య తగ్గే



కొద్దీ బంగారంలో ఇతర లోహాల మిశ్రమం పెరుగుతుంది.

బంగారం కొనుగోలు చేసే ముందు హాల్‌మార్క్ తప్పని సరిగా పరిశీలించాలని నిపుణులు సూచిస్తున్నారు. భారతదేశంలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (BIS) హాల్‌మార్క్ నాణ్యతకు గుర్తుగా పరిగణించబడుతుంది. దీనిలో దీ×ూ లోగో, కేరట్ వివరాలు, జ్యువెలర్ గుర్తింపు నంబర్ వంటి వివరాలు ఉంటాయి. ఇక బంగారం ధరలను కొనుగోలు చేసే రోజున మార్కెట్ రేట్లతో సరిపోల్చుకోవడం కూడా అవసరం. మేకింగ్ చార్జీలు దుకాణం వారీగా మారుతాయి కాబట్టి ముందుగా అవి తెలుసుకోవడం మంచిది. బిల్లుతో కొనుగోలు చేయడం ద్వారా భవిష్యత్తులో ఎక్స్ఛేంజ్ లేదా రీసేల్ సమయంలో ఇబ్బందులు తలెత్తకుండా ఉంటుంది.

మరొక ముఖ్య అంశం.. రత్నాలు లేదా డైమండ్లు ఉన్న నగలు కొనుగోలు చేసే సమయంలో బంగారం బరువు, రత్నాల బరువును వేర్వేరుగా లెక్కించాలి. లేకపోతే అధిక ధర చెల్లించే ప్రమాదం ఉంటుంది. మొత్తంగా బంగారం కొనుగోలులో నాణ్యత, ధృవీకరణ, ధర వంటి అంశాలను జాగ్రత్తగా పరిశీలిస్తేనే వినియోగదారులు సురక్షితంగా, లాభదాయకంగా పెట్టుబడి పెట్టగలరు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో పనిచేయని పాత వాహనాలను తొలగింపు



**కుత్బుల్లాపూర్, మార్చి 26 (నినాదం) :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో 21వ రోజు గాజులరామారం సర్కిల్-57 పరిధిలోని ఉషా ముల్లపూడి ఆసుపత్రి రోడ్, మెట్కానిగూడ, ఆదర్శనగర్ ప్రాంతాలలో విడిచిపెట్టబడిన వాహనాలను తొలగించే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రోడ్ల పక్కన, ప్రజా ప్రదేశాల్లో నిర్లక్ష్యంగా వదిలివేయబడిన పాత, వినియోగంలో లేని వాహనాలను గుర్తించి తొలగించారు. ఈ చర్యల ద్వారా రహదారులపై ట్రాఫిక్‌కు అడ్డంకులు తొలగించడంతో పాటు పరిసరాల పరిశుభ్రతను మెరుగుపరచడం లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టారు. ప్రజలు తమ వాహనాలను ప్రజా ప్రదేశాల్లో విడిచిపెట్టకుండా సహకరించాలని, పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు భాగస్వామ్యం కావాలని గాజులరామారం సర్కిల్ ఉప కమిషనర్, ఇతర అధికారులు ప్రజలను కోరారు.

## మృతుల కుటుంబీకులను పరామర్శించిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్



**దుబ్బాక మార్చి 26 (నినాదం) :** రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఇటీవల మృతుల కుటుంబీకులను పరామర్శించారు. తిమ్మాపూర్ గ్రామానికి చెందిన దుబ్బాక మాజీ జెడ్పిటిసి కడతల రవీందర్ రెడ్డి తమ్ముని కుమారుడు భాను ప్రసాద్ రెడ్డి మరణించగా, ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు. భాను ప్రసాద్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రామేశ్వరం పల్లి గ్రామానికి చెందిన బండారు సుశీలమ్మ మరణించగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఇరువురి పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ గుర్రాల శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి సుకూరి లక్ష్మి లింగం, మోతే గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్, మల్లుపల్లి బాలరాజు, రామేశ్వరం పల్లి దశరథ్ కుమార్, ఉపసర్పంచ్ రఫీ, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు కిరువైపులా ఫుట్‌పాత్

## ఆక్రమణల కూల్చివేత : డిసీ సమ్మయ్య



**రాజేంద్రనగర్, మార్చి26 (నినాదం):** అత్తాపూర్ సర్కిల్ పరిధిలో పాదచారుల కష్టాలకు చెక్ పెడుతూ అధికారులు భారీ కూల్చివేతలు చేపట్టారు. మైలార్‌దేవ్‌పల్లి నుండి ఆరంఘర్ వెళ్లే ప్రధాన రహదారిపై రోడ్డుకు ఇరువైపులా ఫుట్‌పాత్‌లను ఆక్రమించి నిర్మించిన అక్రమ కట్టడాలను జీహెచ్‌ఎంసీ, హైడ్రా అధికారులు శనివారం ఉదయం తొలగించారు. అత్తాపూర్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య ఆధ్వర్యంలో మైలార్‌దేవ్ పల్లి, ఆరంఘర్ ప్రధాన రహదారి, రోడ్డుకు ఇరువైపులా వ్యాపారులు, స్థానికులు ఏర్పాటు చేసుకున్న తాత్కాలిక షెడ్లు, మెట్లు ఇతర నిర్మాణాలను బుల్డోజర్ల సహాయంతో కూల్చివేశారు. చాలా కాలంగా ఈ మార్గంలో ఫుట్‌పాత్‌లు ఆక్రమణకు గురవ్వడంతో పాదచారులు ప్రాణాలకు తెగించి ప్రధాన రహదారిపై నడవాల్సి వస్తోందని అధికారులకు ఫిర్యాదులు అందాయి. దీనివల్ల ట్రాఫిక్ ఇబ్బందులు కలగడమే కాకుండా ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే హైడ్రా అధికారులతో సమన్వయం చేసుకున్న జీహెచ్‌ఎంసీ బృందం, పోలీస్ బందోబస్తు మధ్య ఆక్రమణలను తొలగించింది. ఈ సందర్భంగా డిసి సమ్మయ్య మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం ఉద్దేశించిన ఫుట్‌పాత్‌లను ఆక్రమిస్తే సహించేది లేదని భవిష్యత్తులో మళ్లీ ఆక్రమణలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటాం ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారులు, హైడ్రా సిబ్బంది పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా ఆరోగ్య సేవలపై కలెక్టర్ దృష్టి

### ప్రత్యేక వైద్య శిబిరాల తనిఖీ



**సంగారెడ్డి బ్యూరో, మార్చి26 (నినాదం) :** ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా జిల్లాలో నిర్వహిస్తున్న ప్రత్యేక వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పిలుపునిచ్చారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లాలోని పీహెచ్‌సీలు, యూపీహెచ్‌సీల లో స్పెషలిస్ట్ వైద్యులతో నిర్వహిస్తున్న వైద్య స్క్రీనింగ్ శిబిరాలను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించి వివిధ విభాగాల పనితీరును పరిశీలించారు. ఆసుపత్రిలో డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ నమోదు ప్రక్రియ, డేటా ఎంట్రీ, రోగుల వివరాల సేకరణ విధానాన్ని పరిశీలించిన కలెక్టర్, రోగులకు ఇబ్బందులు కలగకుండా ఓపీ రిజిస్ట్రేషన్ కౌంటర్లను పెంచాలని, ఇంటర్నెట్ వేగాన్ని మెరుగుపర్చాలని ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు సూచించారు. అనంతరం ఓపీ విభాగాలు, సర్జికల్, స్త్రీ, పురుషుల మెడికల్ ఓపీలు, ఫార్మసీ డిస్పెన్సింగ్ యూనిట్, ఫార్మసీ స్టోర్స్, రిజిస్ట్రేషన్ కౌంటర్లు, క్రిటికల్ కేర్ విభాగం తదితరాలను పరిశీలించి రికార్డుల నిర్వహణపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. తదుపరి స్థానిక రైతు బజార్ సమీపంలోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించిన కలెక్టర్, వందరోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా ఆర్‌బీఎస్‌కే నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు సాధారణ ఆరోగ్య పరీక్షలతో పాటు రక్తహీనత,కంటి, చెవి, దంత సమస్యలు, పోషకాహార లోపాలను గుర్తించి అవసరమైన చికిత్సకు రిఫర్ చేస్తున్నట్లు వైద్యులు కలెక్టర్ కు వివరించారు. అనంతరం మార్క్స్ నగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను సందర్శించి, స్పెషలిస్ట్ వైద్యులతో నిర్వహిస్తున్న ప్రత్యేక వైద్య శిబిరాన్ని పరిశీలించారు. రోగులకు అందుతున్న సేవలు, హెల్త్ రికార్డుల నిర్వహణ, మెడికల్ ఆఫీసర్ గది, ఔషధ నిల్వ గది, ప్రయోగశాల తదితర విభాగాలను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. జిల్లాలో ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందేలా వైద్యులు, సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ మురళీకృష్ణ, డీసీహెచ్‌ఎస్ కవిత, డాక్టర్ శశాంక్ తదితర వైద్యాధికారులు పాల్గొన్నారు.

## నేడు డైల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమం

### టిజిఎస్ ఆర్‌టిసి సంగారెడ్డి డిపో మేనేజర్ పి.ఉపేందర్



**సంగారెడ్డి బ్యూరో , మార్చి 26 ( నినాదం):** నేడు అనగా ఈనెల 27న ( శుక్రవారం ) టీ జి ఎస్ ఆర్ టి సి సంగారెడ్డి డిపో పరిధిలో డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు సంగారెడ్డి డిపో మేనేజర్ పి.ఉపేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు . ఇట్టి కార్యక్రమము ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ సమయంలో డిపో పరిధిలో, సంగారెడ్డి జిల్లా పరిధిలో ప్రయాణికులు 8500376267 ఫోన్ కు సంప్రదించి తమ సమస్యలు, అమూల్యమైన సూచనలు సలహాలు ఇవ్వాలని ఆయన కోరారు. ఇట్టి కార్యక్రమాన్ని సంగారెడ్డి డిపో పరిధిలో ఆర్టీసీ ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని వివరించారు.

## సర్వేనెంబర్.. 307లోని స్థలాన్ని పరిశీలించిన ఆర్‌ఎం సుచరిత

జీడిమెట్ల ఆర్‌టిసి డిపోను సందర్శించి అన్ని శాఖల పనితీరును పరిశీలించిన ఆర్ ఎం

అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి డిపోను అభివృద్ధి పథంలో నడిపించాలి

డిపో మేనేజర్ ఆంజనేయులుకు సూచనలు చేసిన రీజినల్ మేనేజర్ సుచరిత





**కుత్బుల్లాపూర్, మార్చి 26 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ సర్వే నెంబర్ 307 లో రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీ ఎస్‌ఆర్టీసి) కి 100 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించారు. ఆర్టీసీ సంస్థ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 100 ఎకరాల స్థలాన్ని సికింద్రాబాద్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సుచరిత కూకట్‌పల్లి డీవియం అపర్ణ కళ్యాణి, జీడిమెట్ల ఆర్టీసీ డిపో మేనేజర్ ఆంజనేయులు తో కలిసి గురువారం స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ సంస్థ కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం 100 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించడం అభినందనీయమని రీజినల్ మేనేజర్ సుచరిత తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్టీసీ సంస్థ అభ్యున్నతి కోసం కేటాయించిన 100 ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా ఆర్టీసీ సంస్థ ఆధీనంలో ఉండే విధంగా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. రాబోయే కాలంలో ఆర్టీసీ సంస్థ అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం ఈ భూమి ఎంతగానో దోహదపడుతుందని ఆర్‌ఎం వివరించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ సంస్థ కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 100 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించినందుకు ఆర్ ఎం సుచరిత ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సికింద్రాబాద్ రీజినల్ మేనేజర్ సుచరిత జీడిమెట్ల ఆర్టీసీ డిపోను సందర్శించి, డిపోలో పనిచేస్తున్న అన్ని శాఖల పనితీరును పరిశీలించి సంబంధిత రిజిస్టర్ లను తనిఖీ చేశారు. అనంతరం రీజినల్ మేనేజర్ మాట్లాడుతూ ఆర్టీసీ డిపోను అభివృద్ధి పథంలో నడిపించుటకు అధికారులు సిబ్బంది సమన్వయంతో పని చేస్తేనే సాధ్యమని అందుకు సమిష్టి కృషి చేయాలని సూచించారు. వేసవికాలం ప్రారంభమైనందున ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా క్రమం తప్పకుండా ఆర్టీసీ బస్ సర్వీసులు నడిపిస్తూ ప్రయాణికులకు ఇబ్బందులను తొలగించాలని అందుకు కావలసిన ముందస్తు చర్యలు చేపట్టేలా చూడాలని డిపో మేనేజర్ ఆంజనేయులుకు ఆర్ ఎం సూచనలు చేశారు. వేసవికాలంలో విధుల్లో ఉండే డ్రైవర్, కండక్టర్లు అనారోగ్యాల పాలు కాకుండా తగు సూచనలు సలహాలు ఇవ్వాలని, అందుకు కావాల్సిన సహకారాన్ని అందించాలని ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్స్ సుచరిత వివరించారు.

### చెట్ల మొక్కలను కాపాడుకుంటే ఆక్సిజన్ ఇస్తాయి



**చేగుంట మార్చి 26 (నినాదం) :** చేగుంట మండలం పరిధిలోని పొలంపల్లి గ్రామంలో ఎన్‌ఆర్జిఎస్ నర్సరీని , సర్పంచ్ కొండి రాజ్యలక్ష్మి స్వామి, పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి మొక్కను పెంపొందించు కోవాలని, ప్రతిరోజు నీటిని ప్రతి మొక్కకు జాగ్రత్తగా నీటిని పట్టి కాపాడు, కోవాలని, నర్సరీలు పనిచేసే సిబ్బందికి, సర్పంచ్ కొండి రాజ్యలక్ష్మి స్వామి, వివరించారు ఈ కార్యక్రమంలో పాలకవర్గం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ యార్డులో జరిగే దోపిడీని ప్రశ్నిద్దాం రండి



**వికారాబాద్, మార్చి 26(నినాదం):** జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న వ్యవసాయ మార్కెట్ యార్డులో జరిగే దోపిడిని ప్రశ్నిందాం రండి అంటూ భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో రైతులను ఆహ్వానిస్తూ కరపత్రాలు పంచుతున్నారు. ఈ నేపథ్యంలో సంఘ్ నాయకులు గురువారం మాట్లాడుతూ రైతులుఆరుగాలం శ్రమించి పండించిన పంటను దో చుకుంటున్న మార్కెట్ యార్డు సిబ్బందిని నిలదీయడానికి ఈ నెల 30 న ముహూర్తం పెట్టామని అందుకోసం రైతులను సన్నద్ధం చేస్తున్నట్లు చెప్పారు. కమిషన్ 1.75 శాతం తీయాల్సి ఉండగా ఏకంగా 4 శాతం తీసుకుంటున్న విధానంతో రైతులు నష్టపోతున్నారని అన్నారు. ముట్టి తీయకూడదని నిబంధనను తుంగలో తొక్కి ఇష్టరాజ్యాంగ తీస్తున్నారని ఆరోపించారు. తూకంలో నుండి బాజు ఒక కేజీ తీయాలని సంచి బరువు కాకుండా అదనంగా రెండు కిలోలు తీస్తున్నారని అన్నారు. రైతులకు తత్ పట్టి ఇవాల్సి ఉన్న ఇవ్వడం లేదని అన్నారు. దీంతో రైతుకు ప్రభుత్వానికి నష్టం జరుగుతుందని అన్నారు. కూరగాయల మార్కెట్ కమిషన్ నాలుగు శాతం తీయాల్సి ఉండగా ఏకంగా పది శాతం కమిషన్ తీసి రైతులను దగా చేస్తున్నారని అన్నారు. గంజి కూరగాయలమార్కెట్ లో రైతులకు ఏలాంటి సౌకర్యాలు లేవని కూర్చోవడానికి బెంచి కూడా లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అధికమొత్తం ధాన్యం తీసుకువచ్చిన రైతులకు వేల రూపాయల నష్టం వస్తుందని అన్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 30 మార్కెట్ పరిధిలోని గ్రామాల రైతులు ఈ నిలదీసే కార్యక్రమానికి స్వచ్ఛందంగా హాజరు కావాలని రైతులకు జరుగుతున్న దోపిడిని అరికట్టడం లో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బి ఎన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి, రాష్ట్ర కోశాధికారి మాణిక్ రెడ్డి, జోనల్ అధ్యక్షుడు మల్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ బీర్ల వెంకటయ్య, నవాబుపేట అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు పురుషోత్తం, బోజిరెడ్డి, పాండురంగారెడ్డి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

### ఓటరు సవరణ ప్రక్రియ అత్యావస్యకం

కాప్రా డిప్యూటీ తాసిల్దార్ ప్రవీణ్ కుమార్



**జవహర్ నగర్, మార్చి 26 (నినాదం):** ఓటరు సవరణ ప్రక్రియ అత్యావస్యకమని ప్రతి ఒక్కరు ఓటును సమూలంగా పరిశీలించి సవరణ చేయాలని బూత్ లెవెల్ అధికారులు సూపర్వైజర్లకు కాప్రా డిప్యూటీ తాసిల్దార్ ప్రవీణ్ కుమార్ సూచించారు. జవహర్ నగర్ లోని గ్రామ పరిపాలన అధికారి భవన్లో ప్రత్యేక ఓటరు సవరణ(ఎస్ ఐ ఆర్) ప్రక్రియలో భాగంగా డిప్యూటీ తాసిల్దార్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం అఖిలపక్ష నాయకులు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కొత్త ఓటర్లను నవీకరించడం అర్హతలను ధ్రువీకరించడం కోసం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పకడ్బందీగా కొనసాగించాలని అన్నారు. ప్రతి ఇంటికి అధికారులు వెళ్లి ఓటర్ల జాబితాను సమగ్రంగా ఉండేలా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సంజీవ, నరేందర్రావు, శ్రీకాంత్ యాదవ్, శంకర్, బూత్ లెవెల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యం

### కొలన్ హన్మంత్ రెడ్డి చొరవతో సీసీ రోడ్డు ప్రారంభం






**కుత్బుల్లాపూర్, మార్చి 26 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ విలేజ్, ఇంద్రన్న కాలనీలో సీసీ రోడ్డు పూర్తిగా పాడువటంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. కాలనీ వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా వెంటనే స్పందించిన కులం హనుమంత రెడ్డి అధికారులతో మాట్లాడి జి హెచ్ ఎం సి మున్సిపల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి కావలసిన నిధులను మంజూరు చేయించారు. గురువారం స్థానిక కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై సిసి రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా కొలను హనుమంత రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించడమే రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, కొలన్ రాజశేఖర్ రెడ్డి, కాలనీ నిర్మాత కుంచెల సైదప్ప, కుంచల రాము, సరళ, లక్ష్మన్న, పి ప్రభాకర్ రెడ్డి, బాలకృష్ణ, సభావత్ రామచందర్ నాయక్, క్యాంటీన్ నాగరాజు వెంకట్ రెడ్డి, గట్టయ్య, ఆనంద్, మోహన్ రెడ్డి, శ్రీకాంత్ పంతులు, సంపత్ పంతులు, వాసు, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, విష్ణు, రామకృష్ణ, మల్లేష్, రజినీకాంత్, నాని, ప్లంబర్ శీను, మోహన్, శ్రీను, మహేష్, కనకరాజు, వెంకటలక్ష్మి, సత్యవతి, రమణబాబు, రాయుడు, కుంచాల, పాల బిందెల శ్రీనివాస్, శేఖర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

### కూల్లి పోయిన మాంసనీ అమ్ముతున్న వై జ్యాంక్షన్ ఫ్యామిలీ డాబా




**చేగుంట: మార్చి 26 (నినాదం) :** చేగుంట మండలం మక్కరాజ్ పేట్ గ్రామంలో వై జ్యాంక్షన్ ఫ్యామిలీ డాబా లో గురువారం నాడు మహిళా సంఘాలు మరియు గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో సోదాలు చేయగా అక్కడ ఉన్న కుళ్ళిపోయిన మాంస నీ చూసి ప్రతి ఒక్కరూ ఆచార్య పోయారు దీనిపై వెంటనే ఆది కారులు చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అని మహిళలు వృద్దులు డిమాండ్ చేశారు





## జిల్లాలో ఇంధన కొరత లేదు.. వదంతులను నమ్మవద్దు

### అడిషనల్ కలెక్టర్ మాధురి



**సంగారెడ్డి బ్యూరో, మార్చి 26 (నినాదం) :** జిల్లాలో పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ వంటగ్యాస్‌కు ఎలాంటి కొరత లేదని అడిషనల్ కలెక్టర్ మాధురి స్పష్టం చేశారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందకుండా, వదంతులను నమ్మవద్దని ఆమె కోరారు. గురువారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో పౌర సరఫరాల శాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ వంటగ్యాస్ నిల్వలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ,జిల్లాలో ఇంధన నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, పెట్రోల్ బంకులు మరియు గ్యాస్ ఏజెన్సీలకు సరఫరాలు యథావిధిగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఇటీవల పెట్రోల్ బంక్‌ల వద్ద కనిపిస్తున్న క్యూలను చూసి కొరత ఉందనే తప్పుడు ప్రచారం జరుగుతోందని, ప్రజలు అలాంటి వదంతులను నమ్మకూడదని సూచించారు. అవసరం లేకుండా ముందస్తుగా నిల్వ చేసుకోవడం వల్లే డిమాండ్ ఒక్కసారిగా పెరుగుతోందని పేర్కొన్నారు. జిల్లాలో సాధారణంగా రోజుకు సుమారు 10 వేల ఎల్‌పీజీ సిలిండర్ల బుకింగ్స్ ఉండగా, వదంతుల ప్రభావంతో అది 16 వేల వరకు పెరిగిందని తెలిపారు. అయినప్పటికీ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేదని, రెగ్యులర్ కోట యథావిధిగా అందుతోందని స్పష్టం చేశారు. పెట్రోల్, డీజిల్‌ను కంటైనర్లు, డబ్బాలలో తీసుకెళ్లడం చట్టవ్యతిరేకమే కాకుండా ప్రమాదకరమని హెచ్చరించారు. గ్యాస్ ఏజెన్సీలు, డీలర్ల కార్యకలాపాలను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తు న్నారని, కృత్రిమ కొరత సృష్టించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో డీఎం సివిల్ సప్లై అంబదాస్, ఏఎస్‌వో రాజేశ్వర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## చందాయిపేట అభివృద్ధికై పది లక్షలు, నిధులు, మంజూరు

సిసి రోడ్డు పనులు, శంకుస్థాపన

నియోజకవర్గం ఇన్చార్జ్, శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా, ప్రారంభం



**చేగుంట: మార్చి 26 (నినాదం) :** చేగుంట మండలం పరిధిలోని చందాయిపేట గ్రామం లో ఎన్ ఆర్ జీఎస్ నిధుల ద్వారా చేపడుతున్న 10లక్షలతో సీసీ రోడు పనులు గ్రామ సర్పంచ్ మహేశ్వరి సాయిబాబా వార్డు సభ్యులతో కలిసి ప్రారంభించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అనంతరం గ్రామ సమస్యలను వివరించారు. జిల్లా ఇంచార్జీ మంత్రి తో మాట్లాడి సమస్యలను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ మోజమిల్, స్టాలిన్ నర్సింలు, కాశ బోయిన శ్రీనివాస్, దొంతి రెడ్డి బాల్ రెడ్డి, వడియారం సర్పంచ్ సాయి కుమార్ గౌడ్, కసంపల్లి సర్పంచ్ భిక్య నాయక్, ఉపసర్పంచ్ పబ్బ నగేష్, సాయిబాబా, బస రాజు,చిన్న శివునూరు ఉపసర్పంచ్ బొల్ల ప్రశాంత్, కాంగ్రెస్ నాయకులు సంద్రుగు శ్రీకాంత్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్, మాజీ సర్పంచ్ రాంపూర్ కాశబోయిన భాస్కర్, మాజీ సర్పంచ్ జగన్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ నాయకులు, గ్రామ వార్డు సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

## అభివృద్ధిలో పరిశ్రమల భాగస్వామ్యం మరింత పెరగాలి

పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

బొల్లారంలో..ఐటిసి పరిశ్రమ ఆధ్వర్యంలో పాఠశాలలకు కంప్యూటర్లు .. బల్దియాకు ఆటోల పంపిణీ





**పటాన్చెరు/ బొల్లారం /మార్చి 26/ (నినాదం) :** పరిశ్రమలు తమ సామాజిక బాధ్యత నిధుల ద్వారా గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి మరింత సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గురువారం అమీన్పూర్ సర్కిల్ బొల్లారం డివిజన్ పరిధిలో ఐటీసీ పరిశ్రమ సౌజన్యంతో 32 లక్షల రూపాయలతో కొనుగోలు చేసిన కంప్యూటర్లు, చెత్త సేకరణ ఆటోలు, త్రీ చక్ర సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే జి.ఎం.ఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బొల్లారం పరిధిలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, తెలంగాణ మోడల్ స్కూల్ పాఠశాలలకు 15 కంప్యూటర్లు, రెండు ప్రింటర్లు, బొల్లారం మున్సిపల్ విభాగానికి 8 చెత్త సేకరణ ఆటోలు, దివ్యాంగుల కోసం 3 త్రి చక్ర సైకిళ్లను లను ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐటీసీ కంపెనీ తన సామాజిక బాధ్యతలో భాగంగా పాఠశాలల అభివృద్ధికి, బొల్లారం డివిజన్ పరిధిలో పారిశుధ్యం పెంపొందించేందుకు సహకారం అందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లోనూ మరిన్ని అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని కోరారు. పటాన్చెరు నియోజకవర్గంలో ప్రభుత్వం అందించే నిధులతో పాటు స్థానికంగా ఏర్పాటుచేసిన పరిశ్రమల సహకారంతో సిఎస్ఆర్ నిధులను అభివృద్ధి పనులకు కేటాయిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం, పరిశ్రమలు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు కలిసి పనిచేస్తే అభివృద్ధి సుసాధ్యం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అత్యున్నత ప్రమాణాలతో విద్యను అందిస్తున్నామని.. ప్రతి విద్యార్థి లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, సిఐ రవీందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, బిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు, సీనియర్ నాయకులు హనుమంత్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ఐటీసీ సంస్థ జనరల్ మేనేజర్ శ్రీనివాస్, ప్లాంట్ హెడ్ సుబ్రహ్మణ్యం, మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళికబద్ధంగా చదివితే మంచి ఫలితాలు

## ఇటిక్యాల మండలంలో సుడిగాలి పర్యటన చేసిన జిల్లా కలెక్టర్

**ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలి.. ప్రభుత్వ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**





**గద్వాల బ్యూరో మార్చి 26 (నినాదం )**

పదవ తరగతి విద్యార్థులు ప్రణాళికా బద్దంగా చదివితే పబ్లిక్ పరీక్షలను విజయవంతంగా రాసి మంచి ఫలితాలు పొందవచ్చని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.గురువారం ఇటిక్యాల మండల కేంద్రంలో విస్తృతంగా పర్యటించి వివిధ కార్యాలయాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి పరీక్షకు సిద్ధమవుతున్న పదవ తరగతి విద్యార్థులనుద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. విద్యార్థులు చదివిన పాఠ్యాంశాలను పునఃశ్చరణ చేసుకోవాలని ప్రతి విద్యార్థి ఎక్కువ మార్కులు తెచ్చుకునేలా సాధన చేయాలని, వంద శాతం ఫలితాలు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అనంతరం గురుకుల విద్యాలయంలోని వంటగదిని కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని సూచించారు. వండిన ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. విద్యార్థుల వసతి గదులు అపరిశుభ్రంగా ఉండడంతో అక్కడి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడి ఒక గదిలో పాత ఫర్నిచర్ ఎందుకు ఉంచారని, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురుకుల భవనాలకు పెయింటింగ్ చేయించాలన్నారు. మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం చూపితే సహించేది లేదని, హెచ్చరించారు. అలాగే ఇటిక్యాల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ అక్కడి మీసేవ డాష్ బోర్డులో కుల, ఆదాయ, భూభారతి, తదితర దరఖాస్తులను పరిశీలించి నిర్దిష్ట సమయంలోగా వాటిని పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పొలం సర్వే కోసం దరఖాస్తు చేసుకున్న రైతులకు ఇబ్బంది కలగకుండా నిర్దేశిత సమయంలోగా పనులు పూర్తి చేయాలన్నారు. సమీపంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ అక్కడి పలు విభాగాల పనితీరును గమనించారు. 99 రోజుల కార్యక్రమంలో భాగంగా కార్యాలయాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇటిక్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను పరిశీలించారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, గర్భిణీ స్త్రీల సేవలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. హై రిస్క్ కేసులను గుర్తించి వెంటనే మెడికల్ ఆఫీసర్ పర్యవేక్షణలో ఉంచాలని సూచించారు. టిబి కేసుల గుర్తించి పరీక్షలు వేగవంతం చేయాలని ఆదేశించారు. మెడికల్ సిబ్బంది పనితీరును సమీక్షిస్తూ ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, మెడికల్ ఆఫీసర్లు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. చివరగా ఇటిక్యాలలో జరుగుతున్న పంటల సర్వే పనుల పురోగతిపై సంబంధిత వ్యవసాయ అధికారులతో కలెక్టర్ మాట్లాడారు.సర్వే విధానం, డేటా నమోదు, సంబంధిత యాప్ వినియోగంపై అధికారుల ఫోన్లో ప్రత్యక్షంగా పరిశీలించి సూచనలు జారీ చేశారు. కేంద్ర ప్రభుత్వ యాప్ ద్వారా ఈ సర్వే నిర్వహించబడుతున్నందున పంటల విస్తీర్ణం ఖచ్చితంగా నమోదు చేయడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. డేటా నమోదు పూర్తిగా ఖచ్చితంగా ఉండాలని, రైతుల వివరాలు, సర్వే నెంబర్లు, మొబైల్ నెంబర్లు అందుబాటులో ఉన్నందున సందేహాలు ఉంటే రైతులను సంప్రదించి సరైన సమాచారం నమోదు చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.




# ఎస్.ఐ.ఆర్ ప్రక్రియలో రాజకీయ పార్టీల సహకారం కీలకం: జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**సంగారెడ్డి బ్యూరో, మార్చి 26 (నినాదం)**

కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఏప్రిల్ మాసంలో ప్రారంభం కానున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య కోరారు. గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ ఎస్.ఐ.ఆర్ ప్రక్రియపై వివరించారు. ఓటరు జాబితా సవరణలో భాగంగా అర్హత ఉన్న ప్రతి పౌరుని పేరు తప్పకుండా నమోదు కావడం, ఎలాంటి పొరపాట్లు లేకుండా జాబితా సిద్ధం కావడం ఎంతో ముఖ్యమని ఆమె పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో బూత్ లెవెల్ ఆఫీసర్లతో పాటు రాజకీయ పార్టీల తరపున బూత్ లెవెల్ ఏజెంట్ల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. అందువల్ల అన్ని రాజకీయ పార్టీలు తమ బూత్ లెవెల్ ఏజెంట్లను ఈ నెల 30లోగా నియమించి, వారి జాబితాను నియోజకవర్గం వారీగా సమర్పించాలని సూచించారు. బీఎల్ఏల నియామకం పూర్తయిన అనంతరం బూత్ లెవెల్ ఆఫీసర్లు మరియు బీఎల్ఏలకు సంయుక్త సమావేశం నిర్వహించి, ఎస్.ఐ.ఆర్ నిబంధనలు, విధానాలపై అవగాహన కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను సాఫీగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు సమన్వయంతో పనిచేయాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ మాధురి, ఎన్నికల విభాగపు అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు

# యాంటీ డిసెక్రేషన్‌పైన పోలీస్ అధికాలకు, సిబ్బందికి శిక్షణ

## ఎస్పీ స్నేహ మెహ్రా ఐపిఎస్




**వికారాబాద్, మార్చి 26(నినాదం)**

జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు పెద్దపీట వేస్తూ, ఆకస్మికంగా తలెత్తే మతపరమైన సమస్యలను కమ్యూనల్ ఇస్సుఎస్ సమర్థవంతంగా ఎదుర్కోవడమే లక్ష్యంగా జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆధ్వర్యంలో పోలీసు అధికారులకు, సిబ్బందికి ఒకరోజు ప్రత్యేక యాంటీ డిసెక్రేషన్ డ్రిల్ శిక్షణ కార్యక్రమాన్ని వికారాబాద్ లో గురువారం నిర్వహించారు. ఈ శిక్షణలో బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ సిబ్బందితో పాటు జిల్లాలోని ఉన్నత పోలీసు అధికారులు, డీఎస్పీ లు,ఎస్.ఐ లు, సీఐ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమాజంలో అల్లర్లు సృష్టించే శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మతపరమైన ఎవరి మనోభావాలు దెబ్బతినకుండా ముందస్తు చర్యలు చేపట్టడం అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని స్పష్టం చేశారు. శిక్షణలో భాగంగా, క్షేత్రస్థాయిలో అల్లర్లు జరిగినప్పుడు పోలీసులు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు జాగ్రత్తలు, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అనుసరించాల్సిన వ్యూహాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ముఖ్యంగా అల్లర్లు తలెత్తినప్పుడు సమయంలో ఏమి చేయాలి ఏమి చేయకూడదు అనే అంశాలపై సిబ్బందికి స్పష్టమైన అవగాహన కల్పించారు. రెచ్చగొట్టే ప్రసంగాలు, సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులను అరికట్టడం, మరియు పరిస్థితిని అదుపులోకి తెచ్చే క్రమంలో సంయమనం పాటిస్తూనే కఠినంగా వ్యవహరించడం ఎలాగో వివరించారు. బ్లూ కోల్ట్స్ పెట్రో కార్స్ సిబ్బంది సంఘటనా స్థలానికి అతి తక్కువ సమయంలో చేరుకుని, పరిస్థితిని ఉన్నతాధికారులకు ఎప్పటికప్పుడు వివరించాలని ఎస్పీ ఆదేశించారు. అనంతరం జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన డెమో కార్యక్రమాన్ని ఎస్పీ స్వయంగా పర్యవేక్షించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, డి టి సీ డీఎస్పీ శ్రీనివాసులు, డి సీ ఆర్ సీ డీఎస్పీ జానయ్య, వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, పరిగి డీఎస్పీ శ్రీనివాస్, తాండూర్ డీఎస్పీ నర్సింగ్ యాదయ్య, ఏ ఆర్ డీఎస్పీ వీరేష్,సీఐ లు, ఎస్.ఐలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉస్తాద్‌లో పవన్ కళ్యాణ్ ఎంట్రీ అదుర్స్

### ప్రేక్షకుల స్పందనపై హరీష్ కామెంట్స్

పవన్ కళ్యాణ్ హీరోగా హరీశ్ శంకర్ దర్శకత్వంలో వచ్చిన తాజా చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'సినిమాలో పవన్ ఎంట్రీ సీన్‌పై సోషల్ మీడియాలో వచ్చిన ట్రోల్స్‌పై హరీశ్ శంకర్ స్పందించారు. ఆయన జీప్‌లో నుంచి రెండుసార్లు దిగడం ఒకే సీన్‌లో చూపించారని కొందరు విమర్శించారు. దీనిపై హరీశ్ స్పందిస్తూ తనకు రెండు ఎంట్రీలు నచ్చాయని అందుకే పెట్టినట్లు తెలిపారు. కొన్నికొన్ని సన్నివేశాల్లో స్వేచ్ఛ తీసుకుంటా. ఉస్తాద్ భగత్ సింగ్‌లో పవన్ ఫస్ట్ జీప్‌లో నుంచి దిగుతారు. ఆ సమయంలో ఒక బాడీ పడుతుంటే ఆయన దిగడం చూపించా. ఆ తర్వాత మళ్లీ జీప్ నుంచి జంప్ చేస్తూ కిందకు వస్తారు. ఇదేంటి రెండుసార్లు ఎలా దిగారని కొందరు అన్నారు. అలాంటివి పట్టించుకోను. నాకు రెండు షాట్లూ నచ్చాయి. నేను ఒక షాట్ తీశా. మాస్టర్ ఇంకోటి తీశారు. రెండూ బాగున్నాయి అనిపించింది. నచ్చాయి అంటే లాజికలేను పట్టించుకోను. 'ధురంధర్ 2' కలెక్షన్స్ చూసి నాకు కూడా ఆనందంగానే ఉంది. మీరు గమనిస్తే.. నేను ఉస్తాద్‌లో చూపించిన దేశభక్తిని ఆదిత్యధర్ పూర్తిస్థాయిలో 'ధురంధర్ 2'లో చూపించారు. నా భావాలతో నాకు నచ్చిన సినిమా.. నా చిత్రం కంటే బాగా హిట్ అవుతోంది అన్నప్పుడు ఒకరకమైన ఆనందం ఉంటుంది కదా.. నేను ఇప్పుడు అదే సంతోషంలో ఉన్నాను. మనమందరం సినిమా లవర్స్. ఏ సినిమా విజయం సాధించినా ఆనందమే. ఇన్నేళ్ల నా కెరీర్‌లో చాలా తక్కువ సినిమాలు చేశాను. నేను తొమ్మిది సినిమాలు చేస్తే.. దాదాపు 10 చిత్రాలు క్యాన్సిల్ చేశా. దానికి ఎన్నో కారణాలు ఉన్నాయి. స్క్రిప్ట్ కుదరకపోవడం, హీరో చివరి నిమిషంలో క్యాన్సిల్ చేయడం.. ఇలా ఎన్నో ప్రాజెక్టులు చేయలేకపోయా. ఎన్టీఆర్‌తో 'ఎంఎల్ఏ' చేద్దాం అనుకున్నా. కానీ, కుదర్లేదు. క్యాన్సిల్ అయిన ప్రాజెక్టులకు వర్క్ చేసి కూడా పట్టాలెక్కించలేకపోయా. ఇకనుంచి అలా జరగదు. చాలా కథలు రాసుకున్నా. వరుసగా తెరకెక్కిస్తాను.





NINADAM CINEMA

## అనిల్ రావిపూడి చిత్రం.. హీరోయిన్‌గా కృతిశెట్టి?

వచ్చే సంక్రాంతి లక్ష్యంగా ఓ మల్టీస్టారర్ సినిమా సిద్ధమవుతోంది. సంక్రాంతి సినిమాల దర్శకుడు అనిల్ రావిపూడి తెరకెక్కించనున్నారు. వెంకటేశ్, కల్యాణ్‌రామ్ కథానాయకులుగా నటించనున్నారు. ఇప్పటికే ఈ సినిమా అధికారికంగా ఖరారైంది. ప్రస్తుతం పూర్వ నిర్మాణ పనులతోపాటు, నటీనటుల ఎంపిక జరుగుతోంది. ఇందులో కథానాయికలుగా నటించేది ఎవరన్నదే ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఓ కథానాయిక పాత్ర కోసం చిత్రబృందం ఇటీవల కీర్తి సురేశ్‌ని సంప్రదించినట్టు తెలిసింది. తాజాగా మరో పాత్ర విషయంలో కృతిశెట్టి పేరు వినిపిస్తోంది. ఈ వేసవిలోనే పట్టాలెక్కనున్న ఈ సినిమాలో పూర్తిస్థాయి తారాగణంపై త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశాలున్నాయి. ఈ సంక్రాంతి సందర్భంగా విడుదలై ఘన విజయం సాధించిన 'మన శంకరవరప్రసాద్‌గారు' తర్వాత అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న చిత్రమిది.

## త్వరలో వివేక్ అగ్నిహోత్రి... ఆపరేషన్ సిందూర్




'ది కాశ్మీర్ ఫైల్స్', 'ది వ్యాక్సిన్ వార్' వంటి వివాదస్పాద చిత్రాలతో సంచలనం సృష్టించిన దర్శకుడు వివేక్ రంజన్ అగ్నిహోత్రి తన తదుపరి ప్రాజెక్టును ప్రకటించాడు. 'ఆపరేషన్ సిందూర్' అనే టైటిల్‌తో ఈ సినిమా రాబోతుండగా.. ఈ చిత్రం కోసం ఆయన ప్రముఖ నిర్మాత భూషణ్ కుమార్‌తో (టీ-సిరీస్) చేతులు కలిపినట్లు తెలుస్తుంది. ఈ చిత్రం రిటైర్డ్ లెఫ్టినెంట్ జనరల్ కేజేఎస్ 'టైనీ' ధిల్లాన్ రాసిన పుస్తకం ఆధారంగా తెరకెక్కుతోంది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత చోటు చేసుకున్న పరిణామాలు, భారత సాయుధ దళాలలోని వివిధ విభాగాలు సమన్వయంతో సాగించిన లోతైన పరిశోధనల ఆధారంగా ఈ కథను రూపొందించారు. కేవలం శబ్దం చేయడం కోసం కాకుండా, వాస్తవాలను క్లారిటీతో, సినిమా మాయాజాలంతో ప్రపంచానికి చాటి చెప్పడమే తమ లక్ష్యమని వివేక అగ్నిహోత్రి సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. పల్లవి జోషి, వివేక అగ్నిహోత్రి తమ 'ఐ యామ్ బుద్ధ' ప్రొడక్షన్స్‌పై టీ-సిరీస్‌తో కలిసి ఈ సినిమాను నిర్మిస్తున్నారు


## రామ్ చరణ్ కంటికి స్వల్ప సర్జరీ

### డాక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపిన చిరు



'పెద్ది' సినిమా షూటింగ్‌లో యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరిస్తుండగా రామ్ చరణ్ కంటికి గాయం కావడంతో, మెగా కుటుంబంతో పాటు అభిమానుల్లోనూ కొంత ఆందోళన నెలకొంది. అయితే, నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో ఈ సర్జరీ విజయవంతమైంది. ఈ నేపథ్యంలో మెగాస్టార్ చిరంజీవి సోషల్ మీడియా వేదికగా డాక్టర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆపరేషన్ సమయంలో తమకు కలిగిన ఆందోళనను డాక్టర్ తన మాటలతో, పనితనంతో పోగొట్టారని ఆయన వివరించారు. డాక్టర్ సుధాకర్ ప్రసాద్ గారు, చరణ్ కంటికి మీరు ఎంతో నైపుణ్యంతో, సకాలంలో సర్జరీ చేసినందుకు ధన్యవాదాలు. తొలుత మాకు కొంత ఆందోళన కలిగినప్పటికీ.. మీరు చెప్పిన మాటలు మా భయాన్ని పోగొట్టి ధైర్యాన్ని ఇచ్చాయి. సకాలంలో స్పందించి చికిత్స అందించినందుకు కృతజ్ఞతలు అని చిరంజీవి పేర్కొన్నారు. తండ్రిగా తన కొడుకు ఆరోగ్యం పట్ల ఉన్న శ్రద్ధను, వైద్యుడిపై ఉన్న గౌరవాన్ని ఈ పోస్ట్ ద్వారా చిరంజీవి చాటుకున్నారు. సర్జరీ విజయవంతం కావడంతో రామ్ చరణ్ ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నారు. డాక్టర్ల సూచనల మేరకు కొద్దిరోజుల విరామం తర్వాత ఆయన తిరిగి 'పెద్ది' షూటింగ్‌లో పాల్గొననున్నారు. అయితే, మెగాస్టార్ స్వయంగా అప్‌డేట్ ఇవ్వడంతో అభిమానులు ఊపిరి పీల్చుకుని, రామ్ చరణ్ త్వరగా కోలుకోవాలని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ఈ విషయంలో ఇప్పటికే పెద్ది టీమ్ కూడా స్పందించింది. చరణ్ తిరిగి షూటింగ్‌లో కూడా పాల్గొనబోతున్నట్టుగా తెలిపింది. గాయం చిన్నదే కావడంతో సినిమా పనులకు పెద్దగా ఆటంకం కలగదని రామ్ చరణ్‌తో పాటు చిత్ర యూనిట్ భావిస్తోంది. ఏప్రిల్ 30న పెద్ది రిలీజ్ కానుండగా.. వీలైనంత త్వరగా ఫినిష్ చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు.

# వాల్మీకి రామాయణ పోస్టర్ విడుదల



భారతీయ ఇతిహాసం రామాయణాన్ని వెండితెరపై మరోసారి ఆవిష్కరించేందుకు సిద్ధమవుతుంది జాతీయ అవార్డు గ్రహీత, దర్శకురాలు భావనా తల్వార్. ఆమె దర్శకత్వంలో రాబోతున్న తాజా చిత్రం 'వాల్మీకి రామాయణం'. శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక పోస్టర్‌ను మేకర్స్ గురువారం విడుదల చేశారు. భక్తి మరియు భారతీయ సంస్కృతి ఉట్టిపడేలా ఉన్న ఈ పోస్టర్ ప్రస్తుతం సినీ ప్రియులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈ ఫస్ట్ లుక పోస్టర్‌లో శ్రీరాముడి పాదాలను చూపించడం విశేషం. 'పర్వతాలు ఉన్నంత కాలం, నదులు ప్రవహించినంత కాలం రామాయణం జీవించే ఉంటుంది' అనే శక్తివంతమైన క్యాప్షన్‌తో ఈ పోస్టర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చారు. చాలా ఏండ్ల తర్వాత భావనా తల్వార్ మెగాఫోన్ పట్టి ఈ సినిమా తెరకెక్కిస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాకు సాబు సిరిల్ ప్రొడక్షన్ డిజైన్ చేస్తుండగా.. బినోద్ ప్రధాన్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు. రసూల్ పూకుట్టి సౌండ్ డిజైన్ అందిస్తున్నాడు. ఆనంద్ నీలకంఠన్ మరియు చంద్రప్రకాష్ ద్వివేది కథను అందిస్తున్నారు. మరోవైపు ఈ భారీ పౌరాణిక చిత్రం గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787